కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 289 పేజీలు : 10+4 వెల : 8.00

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

# కర్ణాటక కష్టాలు

పొరుగు రాష్ట్ర కరెంటు గాథలు

## కర్ణాటకలో కాంగ్రెస్‌కి రైతుల షాక్.. విద్యుత్ కోతలపై మొసలితో నిరసన

అక్టోబర్ 21, 2023. తెలుగు న్యూస్ 18

## రైతులకు, ప్రజలకు సినిమా కష్టాలు, కరెంట్ కోతలపై డీకే వేదాంతం, కరువును ఆపలేరు !

అక్టోబర్ 12, 2023. వన్ ఇండియా తెలు



## కర్ణాటక రైతుల కరెంట్ కష్టాలు.. కాంగ్రెస్ ను నమ్మొద్దు !

నవంబర్ 02, 2023. న్యూస్ లైన్

కర్ణాటకలో కరెంట్ కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలో వస్తే 7 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రోజుకు 4 గంటల నుంచి 5 గంటలు మాత్రమే ఇస్తోందని కర్ణాటక రైతులు ఆందోళన బాటపట్టారు.

## ఉచిత హామీ అమలు .. పదే పదే పవర్ కట్.. పోలీస్ స్టేషన్‌లో ఫోన్ టార్చ్‌తో పనులు

నవంబర్ 07, 2023. టీవీ 9

పోలీస్ స్టేషన్ లో కూడా పవర్ కట్ తో డ్యూటీ చేస్తున్న పోలీసు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులు కూడా సెల్ ఫోన్ లోని లైట్ వేసి ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన కర్ణాటకలోని విజయపూర్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది.

## విద్యుత్ కోతలపై రైతన్నల నిరసన

అక్టోబర్ 21, 2023. 10 టీవీ న్యూస్

కర్ణాటక లో కరెంట్ కోతలు తీవ్రం అయ్యాయి. విద్యుత్ కోతలను నిరసిస్తూ కర్ణాటక లోని రాయిచూర్ లో రైతులు ధర్నాకు దిగారు. కరెంట్ కోతలతో పొలాలు ఎండిపోతున్నాయని రోడ్ ఎక్కారు. ఎండిపోయిన పైరును ... ఆఫీస్ ... యత్నించడం ఉద్రిక్తతకి దారితీసింది.



## కరెంట్ ఇవ్వలేదని మొసలిని తీసుకొచ్చి కరెంట్ ఆఫీసులో వదిలిన రైతులు

అక్టోబర్ 21, 2023. 10 టీవీ

విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతులు వితనూత్నంగా తమ నిరసనలను వ్యక్తంచేశారు. రైతులు ట్రాక్టర్ పై ఓ మొసలిని తీసుకొచ్చి ... సబ్ స్టేషన్ లో వదిలారు. కర్ణాటకలో కరెంట్ కోతలు తీవ్రమయ్యాయి. దీంతో రైతులంతా అల్లాడిపోతున్నారు. పంటలు ఎండిపో... ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. కరెంట్ కోతలను నిరసిస్తూ రైతులు ధర్నా నిర్వహించారు.

# ఆలోచించి ఓటు వేద్దాం. వెలుగులలో జీవిద్దాం.

## కర్ణాటకలో చీకట్లు... కరెంట్ లేక అవస్థలు పడుతున్న జనాలు

నవంబర్ 04, 2023. ఆర్ టీవీ న్యూస్ నెట్ వర్క్

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఉచితంగా 5గంటలు కరెంట్ ఇస్తామని కర్నాటకలో కాంగ్రెస్ ప్రచారం చేసింది. దీంతో పాటూ 5 గ్యారంటీలు అంటూ ఊదరగొట్టింది. మరి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అవన్నీ నెరవేరుస్తోందా అంటే...మాకేమీ కనిపించడం లేదని ఏక కంఠంతో చెబుతున్నారు కర్ణాటక ప్రజలు. కరెంట్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.

## బెంగళూరులో ఈ మూడు రోజులు కరంటు కట్

సెప్టెంబర్ 19, 2023. హిందూస్తాన్ టైమ్స్ తెలుగు




## కాంగ్రెస్ సర్కార్ పై రైతన్నల కన్నెర్ర

అక్టోబర్ 21, 2023. తెలుగు ఇజం

కర్ణాటక – ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో కొలువు తీరింది కాంగ్రెస్ పార్టీ. వీటిని అమలు చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఉచితంగా కరెంట్ ఇస్తామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. తీరా చూస్తే కరెంట్ కోతలు విధిస్తుండడంతో సాధారణ వినియోగదారులతో పాటు రైతులు సైతం రోడ్డెక్కారు. ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగిస్తున్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి



శనివారం బికనీర్‌లో ఐడి కార్డులను చూపిస్తున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది

# నువ్వా.. నేనా!

≫ మీదే ఉన్నాయి. భారత్ విజయం కోసం 130 కోట్ల మంది ప్రజలు, పలు ప్రపంచ దేశాలు టెన్షగా ఎదురు చూస్తున్నాయి. వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకునేందుకు  ఇరు జట్లు ఢీ అంటే ఢీ అనేలా తలపడనున్నాయి. ఏమాత్రం ఏమరు పాటు లేకుండా ముచ్చటగా మూడోసారి ప్రపంచ కప్‌ను గెలిచేందుకు రోహిత్ సేన వ్యూహాలకు పదును పెడుతోంది. రోహిత్ జట్టు వరల్డ్ కప్‌ను సాధించాలని యావత్ భారత్ మొత్తం ఆకాంక్షిస్తూ ఆ క్షణాల కోసం నిరీక్షిస్తోంది. ఇప్పటికే 1983, 2011 ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకున్న భారత్ ఇప్పుడు మూడోసారి విశ్వకప్ విజేతగా నిలపాలని కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు పట్టుదలతో ఉంది. ఇందుకు తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియాపై కసి తీర్చుకుని విశ్వకప్ విజేతగా నిలవాలనే పట్టుదలతో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గతంలో వివిధ సందర్భాల్లో ఆసిస్ చేతిలో ఓటమిని చవి చూసిన భారత్ జట్టు ఈ సారి దాన్ని దెబ్బకు దెబ్బ తీయాలని కంకణం కట్టుకుంది. ఈ వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఓటమి అనేది లేకుండా వరుసగా 10 విజయాలతో ఫైనల్‌లోకి భారత్ జట్టు దూసుకొచ్చి అత్యుత్తమ జట్టుగా ఉంది. రాబిన్ డౌండ్‌లో తొమ్మిది గేములలో తొమ్మిది విజయాలతో లీగ్‌ను అగ్రస్థానంలో ముగించింది. ఇక సెమీ ఫైనల్‌లో ముంబాయిలోని వాంఖడే స్టేడియంలో రోహిత్ శర్మ జట్టు న్యూజిలాండ్‌ను 70 పరుగుల భారీ స్కోరింగ్‌తో ఓడించింది. ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం నుండి బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణిస్తున్న భారత్ మరోసారి సత్తా చాటాలనే పట్టుదలతో ఉంది. భారత బ్యాటింగ్‌లో చాలా బలం, ధృఢమైన నమ్మకం కనిపిస్తోంది. రోహిత్ శర్మ ఈ టోర్నీలో ఇప్పటికే 550 పరుగులు చేసి దూకుడుపై ఉండగా, 90 సగటుతో విరాట్ కోహ్లీ 711 పరుగులు చేసి ప్రపంచ కప్‌లోనే అతయధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. శ్రేయస్ అయ్యర్ సెమీ ఫైనల్లో సెంచరీ చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. రాహుల్ కూడా విధ్వంసకర బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడు. గిల్, జడేజాలు సైతం ఫామ్‌లో ఉన్నారు. ఇక కేఎల్ రాహుల్ ప్రశాంతత, రవీంద్ర జడేజా ఆల్ రౌండ్ నైపుణ్యం భారత్ టీమ్‌కు అదనపు బలంగా మారాయి. భారత్ బౌలింగ్‌లో అమ్రోహాఎక్స్‌ప్రెస్‌గా అభిమానులు ముద్దుగా పిలుచుకుంటున్న స్పీడ్ స్టార్ మహ్మద్ షమీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ 23 వికెట్లతో షమీ ప్రత్యర్థుల పతనాన్ని శాసించాడు. జస్‌ప్రీత్ బూమ్రా, మహ్మద్ సిరాజ్ కూడా అంచనాల మేరకు రాణిస్తే ఆస్ట్రేలియాపై భారత్ జట్టు గెలుపు తథ్యమని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదే సమయంలో నల్లమట్టి పిచ్‌పై ఈ మ్యాచ్ జరగనున్నందున అశ్విన్‌ను మూడో స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. మరోవైపు రెండు ఓటములతో ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా మూడో మ్యాచ్ నుండి పుంజుకుంది. ఈ నేపథ్యంలో  ఇక ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఆసిస్ ఆరోసారి కూడా కప్పు దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. ఈ మెగా టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌లో ఘోర పరాజయం నుండి కోలుకుని తర్వాత వరుస విజయాలతో ఫైనల్ చేరిన ఆస్ట్రేలియా తుది పోరులో కూడా అదే జోరు కొనసాగించాలనే పద్దుదలతో ఉంది. ఈ జట్టులో విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఈ ప్రపంచ కప్‌లో 10 మ్యాచ్‌ల్లో 528 పరుగులు చేసి జోరుమీదున్నాడు. వార్నర్‌ను ఎంత త్వరగా పెవిలియన్ చేరిస్తే భారత్‌కు పని అంత సులువు కానుంది. దక్షిణాఫ్రికాతో సెమీ ఫైనల్లో ఓపెనర్ ట్రవిస్ హెడ్ బ్యాట్‌తోనే కాకుండా బంతితోనూ మెరిసి గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఇక ఆఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ విధ్వంసం సృష్టించాడు. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, పాట్ కమిన్స్, అడమ్ జంపా, కామరూన్ గ్రీన్ వంటి బౌలర్లతో ఈ జట్టు బటిష్టంగా ఉంది. అయితే ప్రస్తుతం భారత్ జట్టు ఉన్న భీకర ఫామ్‌కు ఆస్ట్రేలియా ఎంత వరకూ పోటీ ఇస్తుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది.

# సకల జనుల సౌభాగ్య ప్రణాళిక

## బిజెపి మేనిఫెస్టో విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## ధరణి స్థానంలో మీ భూమి

## పెట్రోల్, డీజిల్ వ్యాట్ తగ్గింపు

## అర్హులకు కొత్త రేషన్ కార్డులు

## రైతులకు ఉచితంగా దేశీ ఆవులు

## వరికి రూ.3100 మద్దతు ధర

### వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర

**హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి మేనిఫెస్టోను కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ– మన మోడి గ్యారెంటీ బిజెపి భరోసా పేరుతో మేనిఫెస్టోను విడుదల చేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి డా.లక్ష్మణ్, రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జావడేకర్, మహేశ్వర్‌రెడ్డి, తరుణ్‌చుగ్, జాఫర్ ఇస్లాం పాల్గొన్నారు.

తెలంగాణను ప్రగతి పథంలో నడిపేందుకు పది అంశాలతో కూడిన కార్యాచరణను రూపొందించామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే పథకాలు చక్కగా అమలవుతున్నాయన్నారు. గతంలో వాజ్‌పేయ్ చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసినా ఎలాంటి వివిదాలు లేవని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్‌లో సరిగా వ్యవహార్ణించలేదన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు కేంద్రం రూ.2.15లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. తెలంగాణాకు పసుపు బోర్డు, గిరిజన వర్సిటీని ప్రధాని మోడి ఇప్పటికే ప్రకటించారన్నారు.

తెలుగు రాష్ట్రాలకు మూడు వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. కరోనా సమయంలో దేశమంతా ఉచితంగా రేషన్ ఇచ్చామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణ ప్రజలకు ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. కాళేశ్వరం రూపంలో నిధులన్ని కెసిఆర్‌కు చేరాయన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజాశ్రేయస్సు, ప్రగతికి నమూనాగా తీర్చిదిద్దేందుకు బిజెపి కట్టుబడి ఉందన్నారు. సుపరిపాలన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి, వెనుకబడిన తరగతుల సాధికారత, ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం కృషి చేసేప ప్రభుత్వాన్ని అందజేయడమే మా లక్ష్యం అన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలని, అదేవిధంగా తెలంగాణ ప్రపంచానికి ఆదర్శంగా ఉండాలని భావిస్తున్నామన్నారు. చేసేది చెప్పడం, చెప్పిందే చేయడం ఇది భారతీయ జనతా పార్టీ నైజం అన్నారు. సబ్ కా సాత్, సబ్‌కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ లక్ష్యంతో ఈ మేనిఫెస్టోను విడుదల చేస్తున్నామన్నారు.

ప్రజలందరికి సుపరిపాలన, సమర్థవంతమైన పాలనపై దృష్టిసారిస్తామని, అందులో భాగంగానే అవినీతిని ఉక్కుపాదంతో అణిచివేయడంతో పాటుగా ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా . సబ్ కా సాత్, సబ్‌కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదంతో సుపరిపాలన అందిస్తామన్నారు. ద్రవ్యోల్బణం తగ్గించడంతో పాటు సామాన్య మానవులకు ఊరట కలిగిచేందుకు ఇతర బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గిస్తామన్నారు. ధరణి వ్యవస్థ స్థానంలో పారదర్శకమైన మీ భూమి వ్యవస్థను తీసుకుని వస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ గల్ఫ్ నివాసితుల కోసం ప్రత్యేక నోడల్ వ్యవస్థ, ఉద్యోగస్తులకు, పెన్షనర్ల ప్రతినెల 1వ తేదినే వేతనాలు ఇచ్చేలా చూస్తామన్నారు.

వెనుకబడిన వర్గాల సాధికారత అందరికి చట్టం సమానంగా వర్తింపు చేస్తామన్నారు. అందరికి సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తామని, బిసి వర్గానికి చెందిన వ్యక్తిని తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. కూడు గూడు, ఆహార నివాసర భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. నిజామాబాద్‌ను టర్మరిక్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆడబిడ్డ భరోసా పేరుతో నవజాత బాలికపై ఫిక్సిడ్ డిపాజిట్, బాలికకు 21 సంవత్సరాలకు వచ్చిన తరువాత రూ.2లక్షల చెల్లింపు చేస్తామన్నారు.

రైతే రాజు అన్నదాతకు అందలం ఎక్కిస్తామన్నారు. కేంద్ర రూ.18వేల రూపాయల ఎరువుల సబ్సిడీ ఇస్తుందన్నారు. దీంతో పాటు రూ.2500 ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని పంటభీమా ఉచితంగా అందిస్తామన్నారు. వరికి రూ.3100 మద్దతు ధర, ఆసక్తిగల రైతులకు దేశీ ఆవులను ఉచితంగా అందిస్తామన్నారు.

నారీశక్తి మహిళల నేతృత్వంలో అభివృద్ధి చేస్తామన్నారు. డిగ్రీకాలేజీలు, ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరు విద్యార్థినులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందిస్తామన్నారు. ఉజ్వల లబ్ధిదారులకు యేడాదికి నాలుగు సిలిండర్‌లను అందిస్తామన్నారు. మహిళలకు 10లక్షల ఉద్యోగాలు, 1శాతం వడ్డీకే రుణాలు అందిస్తామన్నారు. యువశక్తి ఉపాధిలో భాగంగా ప్రతి ఆరునెలలకు ఒకసారి రిక్రూట్‌మెంట్‌ను పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈడబ్ల్యుఎస్ కోటాలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను ఆరు నెలల్లో భార్తీచేస్తామన్నారు. విద్యాశ్రీలో నాణ్యతమైన విద్య అందిస్తామన్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల విధానంపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. వైద్యశ్రీ పథకంలో భాగంగా అర్హత కలిగిన కుటుంబాలకు ప్రైవేటు ఆసుపత్రులలో రూ.10లక్షల ఉచిత ఆరోగ్య కవరేజిని కల్పిస్తామన్నారు. జిల్లా స్థాయిలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. కార్పోరేట్  ఆసుపత్రుపైల పారదర్శక వ్యవస్థను తీసుకుని వస్తామన్నారు.

దీంతో పాటు సంపూర్ణ వికాసంలో భాగంగా పరిశ్రమలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్–విజయవాడ పారిశ్రామిక కారిడార్ ప్రారంభానికి చొరవ తీసుకోనున్నట్లు, నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేపడతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష ఉంటుందన్నారు. కృష్ణానది జిల్లాల్లో తెలంగాణ వాట హక్కును పొందేందుకు చర్యలు, సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను రీయంబర్స్‌మెంట్‌లను కలిస్తామన్నారు. వారసత్వం, సంస్కృతి విషయంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. భైరాన్‌పల్లి, పరకాల ఊచకోతను స్మరించుకుంటూ ఆగస్టు 27న రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినంగా నిర్వహిస్తామన్నారు. సమ్మకసారలమ్మ మేడారం జాతర జాతీయ స్థాయిలో నిర్వహణ చేపడతామన్నారు. వయోవృద్ధులకు అయోధ్య, కాశీయాత్ర చేపడతామన్నారు. ఉమ్మడి పౌరస్మృతి కోసం కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.

**వారం – వర్జ్యం**

తేది : 19-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.23, సప్తమి తె.5.21,
శ్రవణం రా.10.48,
వ.రా.2.34–4.05,
దు.సా.4.01–4.46, విశాఖ కార్తె
శుభసమయం ఉ.6.00–6.40
రాహుకాలం సా.4.30–6.00 వరకు

**వార్తాఫలం**

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక వర్గాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం :** ఆర్థిక పరమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** గృహంలేక వాహనం మరమ్మత్తులను జరుపుతారు. నడవడిక వలన లబ్ధిని పొందుతారు.

**సింహం :** కుటుంబంలోని పెద్దల, వృద్ధుల విషయమై అధికశ్రద్ధను కనబరుస్తారు.

**కన్య :** అప్రయత్నంగా ఓకార్యంలో సఫలత లభిస్తుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు.

**తుల :** స్వల్పమైన విషయాలకు కూడా ఎక్కువగా ఆందోళనపడతారు. విహారయాత్రలు చేస్తారు.

**వృశ్చికం :** గృహోపకర వస్తువులను కొనుగోలు చేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు.

**ధనుస్సు :** బంధుమిత్రుల సమాగమనం సంతోషం కలిగిస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

**మకరం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి.

**కుంభం :** మధ్యవర్తి వ్యవహారాలు, రాయబారాలు, చర్చాగోష్టులను సాగిస్తారు. రాజకీయాలు ఆకర్షిస్తాయి.

**మీనం :** ఋణాల మీద వడ్డీని తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఏడున్నర కోట్లు

≫ పోలీసులకు ముందస్తుగా వున్న సమాచారం ప్రకారం అవుటర్ రింగు రోడ్డు మీదుగా వెళుతున్న ఆరు కార్లలో కోట్లాది రూపాయల నగదు తరలి వెళుతోంది. దీంతో పో లీసులు శంషాబాద్ వైపుతో పాటు గచ్చిబౌలి వైపులోనూ వరుసగా కార్లపై నిఘా వుంచారు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఆరు కార్లు వేగంగా రాగా వీటిని పోలీసులు గమనించి ఓఆర్‌ఆర్‌పైనే నిలిపేందుకు యత్నించగా అవి ఆగకుండా నేరుగా తెలంగాణ పోలీసు అకాడమి జంక్షన్ (టిఎస్‌పిఏ) జంక్షన్ వద్ద వేగంగా దిగి మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ వైపు వెళ్లాయి. దీంతో పోలీసులు కూడా వేగంగా ఆ కార్లను వెంటాడి అజీజ్‌నగర్ వద్ద బలవంతంగా ఆపి తనిఖీలు చేబట్టగా వాటిలో ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదు పట్టుబడింది. ఈ వాహనాలలో డ్రైవర్లతో పాటు సహాయకులు వున్నారు. ఈ నగదు ఎవరిదనే విషయం వారు చెప్ప లేక పోయారు. ఇదే సమయంలో నగదు ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారనే దానిపైనా సమాధానం ఇవ్వలేక పోయారు. నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు కూడా చూపలేక పోయారు. దీంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఆరు వాహనాలతో పాటు వాటిలో వున్న నగదును జప్తు చేశారు. దీనిపై మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. కార్లలో వున్న వారిని పోలీసులు విచారిస్తున్నారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించా రు. అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన తరువాత శివార్లలో ఒకేసారి ఆరున్నర కోట్ల రూపాయల నగదు పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా వార్తలు వస్తుండడంతో ఆ దిశగా పోలీసులు విచారించసాగారు.

## ప్రియాంక నేడు రాక

≫ ప్రయాణాలు, వంటవార్పులతో వినూత్న తరహాలో ప్రచారం చేయనున్నారు. నాందేడ్ నుంచి ఉదయం పదిన్నరకు ఖానా పూర్‌కు చేరుకొనిఖానాపూర్‌లో గంటన్నరసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళలతో కలిసి ఆర్టీసి బస్సులో ప్రియాంక ప్రయాణం చేస్తారు. మహిళలతో కలిసి గిరిజనుల ప్రత్యేక వంటకాలను వండి వారితో కలిసి ఆరగిస్తారు. గిరిజన తండాలలో మహిళలకు ఆరు గ్యారెంటీలను వివరిస్తారు. నాగోబా జాతరాను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12నుంచి ఒంటిగంటన్నరకు ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ప్రచారంచేస్తారు.

## రానున్న నడ్డా

≫ పాల్గొంటారు. సోమవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కార్ పాల్గొనున్నారు. కొల్లాపూర్, ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 135153
2nd Prize Rs.7000/- 77966
3rd Prize Rs.3500/-
05240 12414 19981 21923 54937
59199 61856 65491 67893 97034
4th Prize Rs.200/-
0268 0881 1137 1744 2708 3670 4290
5330 7067 8541
5th Prize Rs.100/-
0267 1667 2140 3603 4591 5916 6540
6694 8177 8397
6th Prize Rs.50/-
0002 1132 2141 4054 5724 7642 9220
0039 1139 2295 4089 5893 7842 9284
0057 1223 2439 4127 5969 7907 9298
0134 1226 2701 4131 6149 8006 9311
0221 1260 2935 4389 6322 8164 9317
0240 1367 3041 4482 6444 8274 9491
0354 1401 3047 4826 6604 8366 9533
0388 1515 3146 4952 6842 8384 9687
0583 1516 3158 5186 6934 8568 9766
0679 1534 3165 5304 7153 8573 9841
0817 1651 3205 5452 7187 8758
0820 1719 3360 5514 7415 8909
0822 1762 3430 5573 7461 9009
0907 2072 3639 5582 7507 9152
0934 2138 3786 5593 7590 9180

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 573879
2nd Prize Rs.7000/- 74707
3rd Prize Rs.3500/-
19909 31439 32439 35104 53574
56196 58814 74892 97436 97950
4th Prize Rs.200/-
1865 1923 2235 2790 3382 6123 6160
6297 8617 9031
5th Prize Rs.100/-
0135 1215 1408 3578 4560 4585 5929
6717 7142 8154
6th Prize Rs.50/-
0286 1293 2915 4281 5551 7266 8426
0324 1714 3131 4450 5641 7415 8462
0379 1820 3414 4547 5838 7440 8626
0591 2029 3435 4676 5848 7464 8779
0684 2078 3453 4717 5874 7490 8885
0700 2087 3471 4950 5947 7524 9034
0704 2165 3599 4975 6130 7542 9094
0803 2263 3759 5012 6370 7609 9622
0866 2392 3792 5055 6375 7839 9693
0905 2431 3812 5057 6583 7934 9928
0970 2507 4105 5122 6719 7977
1023 2539 4159 5139 6751 7999
1099 2618 4210 5270 6776 8010
1115 2735 4234 5486 7171 8169
1213 2909 4259 5527 7192 8218

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 186316
2nd Prize Rs.7000/- 50580
3rd Prize Rs.3500/-
01291 05984 07530 08061 11611
36597 58096 65855 74316 77849
4th Prize Rs.200/-
0101 1625 3646 3731 3910 5170 5996
7300 7939 8641
5th Prize Rs.100/-
0835 1041 2471 2540 2732 3156 5078
6776 9683 9941
6th Prize Rs.50/-
0179 1439 2706 4335 5669 7652 9133
0328 1481 2868 4572 5709 7710 9157
0336 1490 3067 4605 6428 7722 9164
0384 1508 3110 4697 6750 7860 9232
0444 1610 3195 4751 6786 7935 9370
0450 1652 3312 4764 6791 8216 9754
0529 1756 3457 4772 6908 8350 9805
0570 2237 3630 4848 6918 8567 9920
0622 2393 3695 4997 6919 8595 9974
0959 2423 3760 5105 7164 8605 9998
1063 2438 3829 5128 7209 8663
1204 2505 3840 5139 7252 8823
1216 2547 3889 5457 7461 8848
1235 2666 4108 5584 7642 8917
1349 2684 4111 5648 7647 9124

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 176238
2nd Prize Rs.7000/- 32612
3rd Prize Rs.3500/-
00089 04798 04852 40896 61162
66368 67120 76222 81655 82145
4th Prize Rs.200/-
0260 0320 1431 1723 1933 2086 2839
3726 7034 7743
5th Prize Rs.100/-
1200 1564 2832 3566 3900 4672 4961
5841 7833 9656
6th Prize Rs.50/-
0010 0718 1596 3347 5036 6824 8751
0094 0799 1600 3475 5101 7033 8910
0126 1015 1643 3503 5120 7069 9133
0143 1020 1751 3824 5157 7077 9214
0227 1044 1861 3968 5167 7145 9215
0243 1067 1888 4071 5273 7422 9271
0244 1155 1958 4211 5673 7622 9392
0250 1179 1971 4303 5682 7649 9613
0292 1300 2375 4315 5923 7817 9837
0301 1359 2662 4328 5985 8388 9904
0336 1377 2697 4416 6196 8389
0468 1387 2698 4501 6235 8405
0522 1443 2705 4855 6611 8439
0573 1529 2745 4858 6627 8533
0654 1546 3018 4863 6721 8564

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 599595
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
08211 12540 25022 44083 53021
55288 62574 67315 74039 99573
4th Prize Rs.200/-
1438 2790 3544 4870 5203 5631 6880
7670 7746 9769
5th Prize Rs.100/-
1601 2467 2995 3139 4119 4702 7677
7714 8256 8479
6th Prize Rs.50/-
0029 1373 2991 5219 6028 7526 8282
0043 1684 3104 5333 6205 7544 8351
0093 1841 3257 5354 6300 7581 8637
0117 1985 3383 5380 6363 7582 8654
0254 2085 3432 5388 6451 7652 8745
0295 2087 4011 5592 6466 7733 9292
0298 2473 4249 5706 6556 7750 9360
0380 2474 4356 5729 6602 7784 9575
0393 2511 4524 5801 6716 7827 9578
0509 2694 4569 5804 6980 7871 9989
0559 2752 4692 5821 7027 8000
0585 2773 4718 5869 7095 8164
1166 2804 4880 5878 7132 8180
1211 2811 4967 5931 7472 8199
1299 2820 5062 5988 7480 8242

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 214456
2nd Prize Rs.7000/- 91254
3rd Prize Rs.3500/-
04269 11625 21568 22803 25129
30212 31637 33414 44776 69199
4th Prize Rs.200/-
1096 1595 3888 4444 6362 6903 7151
8744 8954 9608
5th Prize Rs.100/-
0095 0707 0860 1072 1892 3265 4064
4574 4920 9411
6th Prize Rs.50/-
0053 1487 3165 4988 6388 7815 9617
0055 1547 3256 5163 6513 8077 9673
0088 1555 3280 5173 6614 8093 9711
0117 1661 3307 5340 6617 8171 9761
0313 1662 3527 5352 6653 8434 9799
0417 2078 3557 5368 6811 8446 9852
0559 2097 3604 5421 6825 8470 9862
0582 2186 3653 5443 6970 8641 9886
0728 2205 4131 5634 6992 8736 9926
0729 2512 4192 5706 7155 8926 9963
0778 2620 4393 5735 7191 9041
0799 2672 4419 6018 7248 9256
1203 2723 4745 6021 7503 9407
1222 2905 4932 6174 7627 9559
1307 3118 4951 6329 7637 9585

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 255811
2nd Prize Rs.7000/- 64098
3rd Prize Rs.3500/-
02522 19320 28022 34732 46188
73842 83105 90966 93574 98940
4th Prize Rs.200/-
1377 2104 2223 3994 4952 6571 7257
7903 9313 9845
5th Prize Rs.100/-
0266 1348 3664 4435 4577 6744 7143
8332 9087 9204
6th Prize Rs.50/-
0236 1807 2453 4365 5223 7016 8888
0445 1843 2498 4387 5246 7196 8906
0527 1913 2583 4507 5291 7392 9110
0615 1976 2618 4570 5488 7870 9285
0618 2008 2771 4635 5508 7889 9396
0944 2059 3068 4670 5644 7953 9472
1059 2110 3160 4694 5694 7973 9486
1110 2176 3221 4848 5744 8089 9532
1139 2301 3423 4871 5851 8238 9598
1238 2303 3468 4877 5905 8280 9720
1242 2305 3514 4948 5922 8330
1260 2341 3543 5095 6279 8353
1308 2359 3582 5123 6288 8422
1441 2363 3829 5139 6517 8781
1683 2400 4309 5194 6997 8879

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 514678
2nd Prize Rs.7000/- 69972
3rd Prize Rs.3500/-
13629 25216 25958 26680 34194
37760 60912 67668 84416 84517
4th Prize Rs.200/-
1398 2031 3575 6066 6449 8022 8614
9039 9624 9910
5th Prize Rs.100/-
1029 2215 3106 3615 3795 5831 6269
7683 9503 9847
6th Prize Rs.50/-
0016 1190 2715 4563 5925 6895 8183
0060 1206 2812 4613 5977 6994 8294
0114 1415 2858 4908 5993 7023 8715
0122 1420 2898 4929 6021 7052 8916
0189 1516 3353 4930 6203 7097 9356
0507 1623 3393 5002 6327 7146 9375
0571 1665 3434 5021 6330 7274 9399
0606 1765 3583 5083 6377 7279 9426
0744 1772 3609 5092 6466 7312 9656
0812 1919 3749 5149 6479 7556 9984
0830 2122 3993 5492 6589 7762
0896 2160 4038 5571 6638 7896
0961 2316 4088 5667 6648 8034
1113 2411 4162 5705 6671 8116
1178 2413 4410 5812 6718 8148

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 158427
2nd Prize Rs.7000/- 36498
3rd Prize Rs.3500/-
11558 33354 36199 55737 63398
66875 77254 79124 84339 94264
4th Prize Rs.200/-
0397 1153 2133 3724 4205 5213 5867
7323 7927 8405
5th Prize Rs.100/-
2102 3059 3308 3338 4720 5359 6852
6970 9320 9918
6th Prize Rs.50/-
0140 1046 2659 4073 5686 7481 9110
0143 1069 2775 4442 5758 7654 9138
0180 1243 2823 4455 5776 7670 9154
0210 1388 2848 4474 6302 7672 9209
0513 1434 2985 4525 6383 7709 9306
0589 1629 3058 4666 6483 7781 9325
0598 1698 3224 4762 6502 7858 9608
0693 1776 3312 4900 6708 7868 9653
0814 1786 3352 5100 6915 7911 9856
0845 1868 3404 5195 7048 8122 9947
0851 2001 3504 5255 7064 8321
0939 2032 3534 5350 7076 8334
0953 2213 3557 5459 7226 8632
1013 2382 3613 5578 7384 8717
1042 2385 3645 5645 7414 8894

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 335892
2nd Prize Rs.7000/- 43167
3rd Prize Rs.3500/-
01220 05127 06640 09329 23257
39921 62445 65608 68562 73396
4th Prize Rs.200/-
0588 0909 1939 2618 4206 5737 7071
7639 8903 9358
5th Prize Rs.100/-
0558 1445 1738 2326 2775 3268 6643
6834 8773 9566
6th Prize Rs.50/-
0148 0954 2765 3436 4926 7408 9029
0191 0982 2835 3611 4943 7457 9048
0254 1025 2849 3710 5122 7681 9174
0259 1056 2872 3748 5271 7870 9188
0342 1114 2940 3789 5695 8025 9300
0393 1217 3032 3958 5725 8036 9454
0446 1269 3042 4269 5800 8157 9489
0447 1389 3057 4392 6167 8421 9584
0459 1550 3105 4469 6257 8422 9725
0503 2274 3143 4481 6274 8486 9747
0531 2344 3185 4491 6445 8603
0700 2524 3198 4600 6454 8751
0768 2575 3239 4809 6526 8789
0878 2652 3292 4858 7288 8872
0902 2729 3358 4916 7405 8920

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 672430
2nd Prize Rs.7000/- 94620
3rd Prize Rs.3500/-
11567 14769 23378 34738 38758
66478 69425 74939 96502 97974
4th Prize Rs.200/-
0325 3140 3653 4247 4810 5117 5238
7794 8881 9594
5th Prize Rs.100/-
1231 2664 3264 4629 5641 7660 8582
8925 9040 9457
6th Prize Rs.50/-
0016 1131 2914 4795 5566 7455 8661
0020 1182 2923 4874 5570 7461 8777
0171 1281 3013 4901 5676 7663 8924
0301 1312 3265 4902 5734 7685 8997
0474 1315 3528 4993 5826 7743 9277
0494 1342 3667 4997 5844 7835 9294
0496 1614 3876 5002 5905 7889 9371
0533 1775 3944 5010 6015 7911 9501
0575 1958 4126 5072 6056 7944 9532
0681 2012 4209 5199 6246 7950 9993
0882 2165 4252 5241 6329 7954
0892 2189 4421 5300 6639 8086
0982 2196 4489 5350 6889 8597
0984 2460 4514 5478 6912 8619
1099 2568 4765 5483 7086 8635

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 469574
2nd Prize Rs.7000/- 71245
3rd Prize Rs.3500/-
13542 24894 31789 33245 42734
54839 56803 69710 84661 94638
4th Prize Rs.200/-
1124 1527 1664 4160 6465 6734 7698
8058 8141 9396
5th Prize Rs.100/-
0048 0796 1388 2624 2983 3048 3383
3604 3736 5187
6th Prize Rs.50/-
0173 1400 2589 4134 5668 6992 9017
0235 1541 3034 4268 5671 7285 9046
0242 1592 3167 4337 5705 7355 9289
0294 1623 3170 4374 5726 7376 9334
0718 1845 3221 4468 5823 7397 9546
0724 2035 3389 4621 5825 7441 9632
0765 2145 3472 4630 5864 7460 9698
0772 2189 3526 4782 6165 7577 9746
0949 2295 3660 5281 6294 8170 9828
0976 2296 3668 5285 6378 8264 9996
1149 2349 3814 5352 6627 8309
1180 2400 3945 5401 6736 8690
1217 2406 4028 5444 6819 8942
1238 2509 4036 5540 6886 8957
1315 2554 4091 5615 6914 8970



కామారెడ్డిలో బడిపిల్లలతో కలిసి అల్పాహారం తింటున్న మంత్రి కెటిఆర్

## పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నను కొనొద్దు

≫ చేసారన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టలేదని 25వేల కోట్లు ఇయ్యకుండ మోడి ఆపాడన్నారు. ఒకరు మూడుగంటలోడు మరొకరు మోటర్లకు మీటర్లు పెట్టెటోడు ఎవరు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కాంగ్రేస్ హాయంలో చెరువుల్లో నీళ్ళు కనబడకపోయేదని, ఈ ప్రాంతం అంత కరువు ప్రాంతంతో అల్లాడుతుండేదని సీఎం కేసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్ళకోసం ఎడ్లబండిమీద నాలుగు కిలోమీటర్ల దూరం నుండి తెచ్చుకునే వారన్నారు. ఒకరోజు బచ్చన్నపేట మండల కేంద్రం మీదుగా వెళ్ళు అక్కడున్న ప్రజల పరిస్థితిని చూసి ఏడ్చా అని సీఎం తెలిపారు. యువకులు ఊర్లో లేరనని అడిగితే 9ఏండ్లుగా ఈ ప్రాంతం అంతా కరువుతో ఉంది బతకపోయారని తెలిపారన్నారు. ఏడేండ్ల నుంచి చెరువు ఎండిపోయింది చుక్కనీరులేదు బతుకలేని పరిస్థితి ఉందని చేప్తే ఏడ్చినా...ఇదేం గోస తెలంగాణకు కృష్ణా, గోదావరి జీవనదుల మధ్య ఉండి ఇంత అన్యాయానికి గురైతే ఏ జాతి అయినా ఊరుకుంటదా..అని బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్చిన, తెలంగాణ వచ్చిన తర్వాత పదేండ్ల నుంచి బచ్చన్నపేట చెరువు నిండే అంటుందని కెసిఆర్ తెలిపారు. సమావేశంలో జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ తాటికొండ రాజయ్య, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మత రిజర్వేషన్లు రద్దు చేస్తాం

≫ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సారా, మద్యం కుంభకోణంలో కూరుకపోయిందని విమర్శించారు.  కెసిఆర్ ఓవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.  మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అమీత్‌షా సభలో పేర్కొన్నారు. కెసిఆర్ సర్కార్ కారు గ్యారేజీకి పోవడం ఖాయమన్నారు. కెసిఆర్ నల్లగొండ ప్రజలను మోసం చేశారని, కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటిలకు రూ.400కోట్లు కెటాయిస్తే దోచుకుందని చెప్పారు.  దళితబంధు స్కీంలో లక్ష నుండి మూడు లక్షల వరకు తెలంగాణ ఎమ్మెల్యేలు 30శాతం దోచుకున్నారని విమర్శించారు.  ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ అనేక వాగ్దానాలు చేసి అమలు పర్చడంలో విఫలం చెందారని అన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి అయిందా అని ప్రశ్నించారు. శివన్నగూడెం, బి.వెల్లెంల ప్రాజెక్టులు పూర్తి చేయడంలో మాట నిలబెటుకోలేక పోయిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం, మిషన్ భగీరథ వేల కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు. ఓబిసిలకు ఎంబిబిఎస్ సీట్లలో 27శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఎంతో మంది బిసి బిడ్డలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఈ సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహార్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు డా.వర్షిత్‌రెడ్డి, నకిరేకల్, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ పట్వారీ ముప్పులోకి?

≫ కోసం రైతులు సబ్‌స్టేషన్ల వద్ద గంటల కొద్దీ కూర్చునేవారు. మద్దతు ధర లభించేది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లోకి రావాలంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు భయపడేవారు. ఇలాంటి ఎన్నో దుర్భర పరిస్థితులను ప్రజలు ఒకసారి గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఎన్నో కష్టాలు, సమస్యలున్న తెలంగాణను మనకు అప్పజెప్పారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో రంగాల్లో దూసుకుపోతుందని తెలిపారు. ఇదంతా సాధ్యం అయిందంటే... మన నాయకుడు కెసిఆర్‌యే కారణం అని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం చేయాలనే ఆలోచన కాంగ్రెస్ నేతలకు ఎప్పుడైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. రైతు బిడ్డ,రైతుల కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టే ఇవాళ తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వేలపుట్ల ధాన్యం పండుతోందని తెలిపారు. కరెంట్ కావాలో... కాంగ్రెస్ కావాలో... ప్రజలే ఆలోచించుకోవాలి' అని కెటిఆర్ అన్నారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 289 పేజీలు : 10+4 వెల : 8.00



గాజాలో ఆగని దాడులు.. 12 వేలు దాటిన మృతులు 5లో

నాంపల్లి అగ్ని ప్రమాదంలో భవన యజమానికి రిమాండ్ 7లో


# నువ్వా.. నేనా!

## నేడే వరల్డ్ కప్ మహా సంగ్రామం

### ఉత్కంఠ భరితంగా మ్యాచ్

### భారత్, ఆస్ట్రేలియా మధ్య హోరాహోరీ

### ఆసీస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు రోహిత్ సేన సిద్ధం





**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఎప్పుడా ఎప్పుడా అని క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్నవరల్డ్ కప్ మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రతిష్టాత్మకంగా హోరా హోరుగా పోరు జరుగనుండడంతో ఈ పోరులో విశ్వకప్ విజేత ఎవరనేది తీవ్ర ఉత్కంఠగా మారింది. ఈ తుది పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు రెండు జట్టు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాయి. దీంతో యావత్ భారత్‌తో పాటు, ప్రపంచ దేశాల కళ్లన్నీ అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతున్న 2023 వరల్డ్ కప్ టైటిల్ పోరు ≫2



సూర్యాపేట సభలో ప్రసంగిస్తున్న అమిత్‌షా, సభకు హాజరైన జనం

# మత రిజర్వేషన్లు రద్దు చేస్తాం

### ఒవైసితో కలిసి మత రాజకీయాలు చేస్తున్న కెసిఆర్

### మద్యం కుంభకోణంలో కూరుకుపోయిన బిఆర్ఎస్ సర్కార్

### బిసి కమిషన్‌కు జాతీయ హోదా కల్పించాం

### నల్లగొండ 'సకల జనుల విజయ సంకల్ప సభ'లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త సూర్యాపేట:** ఓబిసిలకు సముచిత స్థానం కల్పించి బిసి కమీషన్‌కు జాతీయ హోదా కల్పించామని కేంద్ర హోంశాఖ మం త్రి అమీత్‌షా అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మేకల అభినవ్ స్టేడియంలో బిజెపి సకలజనుల విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుటుంబ పార్టీలు అన్నారు. కెసిఆర్ కొడుకును ముఖ్యమంత్రిని, సోనియా గాంధీ కొడుకును ప్రధానమంత్రి చేయాలని చూస్తున్నారన్నారు. ఇవి కుటుంబ పార్టీలు కావా అని సభలో ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజర్వేషన్‌లు అమలు చేస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ ≫2

## సకల జనుల సౌభాగ్య ప్రణాళిక

### బిజెపి మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్‌షా

- ధరణి స్థానంలో మీ భూమి
- పెట్రోల్, డీజిల్ వ్యాట్ తగ్గింపు
- అర్హులకు కొత్త రేషన్ కార్డులు
- రైతులకు ఉచితంగా దేశీ ఆవులు
- వరికి రూ.3100 మద్దతు ధర
- వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర

2లో




శనివారం హైదరాబాద్‌లో మేనిఫెస్టో విడుదల చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో కిషన్‌రెడ్డి, జావ్డేకర్

# పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నను కొనొద్దు





### కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులు ఆగమైపోతారు

### అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటు వేయండి

### చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

శనివారం చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన జనం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి / చేర్యాల, నవంబర్ 18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజలకోసం, పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో ప్రజలే గుర్తించాలని ఒకప్పుడు తెలంగాణ ఎట్లుండే ఇప్పుడెట్లుందని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా,జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనకాల ఏర్పాటు చేసిన సమావేశంలో జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని మాట్లాడుతూ అన్నంపెట్టె రైతులకు పురుగుల మందు పట్టుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా 2వేల ఫించన్ ఇవ్వలేదని నిరూపిస్తే నేలకు ముక్కురాస్తానని సీఎం కేసిఆర్ సవాల్ విసిరాడు. పంజాబ్ రాష్ట్రాన్ని తలదన్నే విధంగా 3కోట్ల టన్నుల వడ్లు పండిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అందించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎండకాలం వస్తే యుద్ధమే తాగు,సాగుకు నీళ్ళులేక ప్రజలు గోసపడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రైతులు ఎన్నిబోర్లు వేసిన నీళ్ళు రాకపోవడంతో అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, మరికొందరు వలసలు పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు, ధరణీని తీసేసి బంగాళాకాతంలో కలుపుతారంటా, ధరణీని తీసేసి రైతులను గోసపొడుదామని చూస్తుండ్రూ, కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులు ఆగమైపోతారన్నారు. ఎన్నికలు వచ్చాయంటే అబద్దాలు, అబండాలు, కత్తులతో పొడుసుడు జరుగుతున్నాయన్నారు. అభ్యర్థిగుణగణాలు చూడాలి ఆ వ్యక్తి వెనుక ఉన్న పార్టీ చరిత్ర చూడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీకళ్ళముందు ఉంది. కాంగ్రెస్ చరిత్ర కూడా మీ ముందే ఉందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని విడదీయడానికి అనేక కుట్రలు ≫2

## పోల్ పోరు

# ప్రియాంక నేడు రాక

### రాష్ట్రంలో సుడిగాలి ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత ప్రియాంకగాంధీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలోని గిరిజన నియోజకవర్గాలల్లో శనివారం సుడిగాలి పర్యటన చేయనున్నారు. గిరిజనులకు రిజర్వుచేయబడిన నియోజకవర్గాలలో మహిళలతో కలిసి బస్సు ≫2

# రానున్న నడ్డా

### నారాయణపేట, చేవెళ్లలో విజయ సంకల్ప సభలు

**హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదివారం రాష్ట్రానికి రానున్నారు. సకల జనుల విజయ సంకల్ప సభ బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. నారాయణపేట, చేవెళ్ల, సకల జనుల విజయ సంకల్ప సభలలో నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగే రోడ్ షోలో కూడా ≫2



శనివారం మొయినాబాద్‌లో పోలీసులు పట్టుకున్న నగదు

# ఆరు కార్లు.. ఏడున్నర కోట్లు

### సినీఫక్కీలో వెంటాడి పట్టుకున్న పోలీసులు

### మొయినాబాద్‌లో ఘటన

### ఖమ్మం జిల్లా నేతకు చెందినట్లు సమాచారం

### బిఆర్ఎస్‌పై మరింత పకడ్బందీగా నిఘా

**హైదరాబాద్, (మొయినాబాద్) నవంబర్ 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 11 రోజుల గడువు వున్న వేళ నగర శివార్లలోని మొయినాబాద్ మం డలం అజీజ్‌నగర్ వద్ద శనివారం మధ్యాహ్నం ఆరు కార్లలో తరలిస్తున్న ఏడు కోట్ల 40 లక్షల రూపాయల నగదును గస్తీ పోలీసులు పట్టుకున్నారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముఖ్య నాయకుడికి చెందినవిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా పోలీసుల విచారణ సాగుతోంది. నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో ఆరు కార్లలో తరలిస్తున్న ఏడున్నర కోట్లరూపాయలను పోలీసులు సినీపక్కీలో వెంటాడి పట్టుకున్నారు. ≫2

# మళ్లీ పట్వారీ ముప్పులోకి?



శనివారం కామారెడ్డి రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

### ధరణి లేకుంటే దళారుల రాజ్యమే

### దుర్భర పరిస్థితిలోకి జారకండి..

### కామారెడ్డి రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్18:** అన్నదాతలను ముప్పు తిప్పలు పెట్టేందుకే కాంగ్రెస్ పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామంటోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు ఆరోపించారు. కామారెడ్డిలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్వారీ వ్యవస్థ కావాలా? ధరణి కావాలా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. పట్వారీ వ్యవస్థ కావాలా? ధరణి కావాలా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. బిఆర్ఎస్‌నే... రైతన్నకు భరోసా అని తెలిపారు. ధరణి ఎత్తేస్తే దళారుల రాజ్యం వస్తుందన్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్నవాళ్లందరికీ సన్న బియ్యం ఇస్తాం. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు రూ.3వేలు ఇస్తాం అని పేర్కొన్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తాం అని పేర్కొన్నారు. ధరణిలో ఉన్న చిన్న చిన్న లోపాలు సరిచేస్తాం' అని కెటిఆర్ తెలిపారు. ఒకప్పుడు బోరు లేదు, మోటార్లు లేవు... నీరు లేదు... ఆడబిడ్డలు మంచినీటి కోసం బిందెలు పట్టుకొని కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి అని గుర్తు చేశారు. కరెంట్ ≫2

## 26న కూకట్‌పల్లిలో పవన్ ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్18:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారంనాడు కూకట్‌పల్లిలో జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. కూకట్‌పల్లి నుంచి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌కు మద్దతుగా 26న కూకట్‌పల్లిలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తారని కూకట్‌పల్లిలో బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని తెలిపారు.

## పోలీసులు నా ఇంటిపై అర్ధరాత్రి దాడి చేశారు: మధుయాష్కి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్18:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తోందని,కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే స్థానాల్లో పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి తన ఇల్లు,కార్యాలయంపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పోలీసుల తీరు ఉందని, పిర్యాదు చేసి 3 రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మధుయాష్కి తెలిపారు. అసలు తనిఖీ జరగలేదని ఏసీపీ మీడియాతో చెప్పారని, ఎలాంటి ఆదేశాలు లేకుండా పోలీసులు వచ్చారని ఆర్వో చెప్పారని మధుయాష్కి వివరించారు.

'గత ఏడాది మిరప, పత్తి పంటలు బాగా పండాయి. మాకు పని కూడా దొరికింది. అయితే ఈ సారి వర్షాలు లేక పంటలు వేయ లేదు. మాకు పనుల్లేవు. బేల్దారి పని కోసం హైదరాబాద్ వచ్చాం. సంక్రాంతి వరకూ ఈ సారికి అంతే. నేను,నా భార్యకూడా వచ్చేశాం. పిల్లలు మాత్రం మా పెద్దోళ్లతో ఉన్నారు. పొట్ట గడుపుకోవడానికి వలస తప్పడం లేదు. కృష్ణా జిల్లా ఏకొండూరు మండలం మాధవరంగ్రామా నికి చెందిన అర్జునుడు. 8,6 తరగతులు చదు వుఉన్న వారిపిల్లలు ఊళ్లో ఉండగా, తల్లిదండ్రు లు మాత్రం పనుల కోసం హైదరాబాద్ వలస వెళ్లారు. ఈవిధంగా ఆ గ్రామం నుండి సుమారు 20కుటుంబాల వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేసుకుంటున్నారు. "వర్షాభావ పరిస్థితులతో మా ప్రాంతంలో కరవు విలయ తాండవం చే స్తోంది. చుక్కనీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీలువారి, మొక్క లు జీవంకోల్పోయి ఎండిపోయాయి. ఉరవకొండ మండలం పేక్షానిపల్లి వివిధ పంట సాగుకు పెట్టిందిపేరు. సుమారు 2వేల ఎకరాల్లో మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతో పాటు, అనేక పంటలు వేశాం. విత్తు నాటింది మొదలు మాకు వరుణుడు చుక్కలు చూపించాడు. ఖర్చు తడిసి మోపెడై ఆర్థికభారం పెరిగినాపంటలకు తడులు అందలేదు. చేసేదేమీ లేక చాలామంది రైతులు ఎండిన పంటలను తొలగించారని రైతు వెంక టేశ్వరావు కన్నీటి పర్యాంతమయ్యారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల్లో కరవు పరిస్థి తుల తీవ్రను చూపుతున్నాయి. ఉపాధి దొరక్క పోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువు రు దూరప్రాంతాలకు వలసవెళుతున్నారు. తగి నన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. రైతులు అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి రబీసాగకు కూడా తప్పడంలేదు. ఇక తెలంగాణ విషయానికివస్తే అంతతీవ్రంగా లేకున్నా, వర్షా భావ పరిస్థితులు మాత్రంసాగుపై చూపుతోంది. పరిస్థితి ఒక్కవానాకాలనికే కాకుండా ప్రధానం గా యాసంగి సీజనులోకూడా సాగునీటిసమస్య తీవ్ర రూపందాల్చే పరిస్థితులు తప్పడం లేదు.

# ఆంధ్రప్రదేశ్‌లో సాగీసాగని సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతలకు వర్షాలు సహకరించడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సారి సాగు సంక్షోభం తలెత్తే ప్రమాదం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సీజనులో కరవు పరిస్థితులు నెలకొనగా,రబీలోనూ ఇదే పరిస్థితులు తప్పడం లేదు. అలాగే తెలంగాణలో రిజర్వాయర్ల లో నీటి నిల్వలు లేక వానాకాలం (ఖరీఫ్)సాగు ఒకింత దెబ్బ తినగా, ప్రస్తుత యాసంగి (రబీ)సాగుకు కూడా నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. ఖరీఫ్ సీజనులో ఆశించిన వర్షాలు కురి యకపోవడంతో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని రిజర్వా యర్లలో నీటిమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. వర్షాభావ పరిస్థితులతో ఆంధ్రప్రదేశ్‌లో పలుజిల్లాల్లో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. నైరుతితో పాటు, ఈశాన్య రుతుపవనాలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో దేశవ్యాప్తంగాతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లో అధికారిక లెక్క ప్రకారం 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. కేవలం 9జిల్లాల్లో మాత్రమే సగటు వర్షపాతానికి చేరువలో కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 742.22 మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా, ఈ సారి కేవలం 501.57 మిల్లీ మీటర్ల వర్షపాతంతో 32.42శాతం లోటు వర్షపాతం నమో దైంది. 2018 తర్వాత గడచిన ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఇదే తొలిసారి. అంతకు ముందు వరుసగా 2015 నుండి 2018 వరకూ యేటా కరవు సమస్య ఉండేది. ఈసారి లోటు వర్షపాతం మూడో వంతు ఉండటంతో సమస్య తీవ్రం గా కనిపిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబరు 31 రాత్రి 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు ప్రకటిం చింది. 80 మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓ మోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంత పురంలో 28, సత్యసాయిలో 7,అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తిం చింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్య సాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25 లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటి సరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా



ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణం గా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలస వెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షా భావంతో లక్షలాది ఎకరాల్లో సాగు తగ్గింది. ఇక ప్రస్తుత రబీ విషయానికి వస్తే రాష్ట్రంలో 23 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యానికి ఇప్పటి వరకూ 12 శాతం మేర 2,68,177 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 3,22,947 ఎకరాల్లో సాగైంది. కరవు నేపథ్యంలో ఈ రబీలో వేరుశెనగ, వరి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుందని అంచనా. ఇక తెలం గాణలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం వానాకాలం, యాసంగి సాగుపై తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో నాగార్జున సాగర్ పరిధిలో పంటల సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్ప డ్డాయి. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు వానాకాలం పంటకు నీటిని అందించలేకపోయారు. ఈ యాసంగిలో కూడా పంటలకు సాగు నీటిని ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. సాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరులో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని భావించినా సాగర్‌లోకి చుక్క నీరు చేరలేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2లక్షల ఎకరాల్లో ఏ పంటలూ సాగు కాలేదు. ఈ యాసంగి సీజనులో కూడా సాగర్ కింద ఆయకట్టుకు సాగుకు నీటిని ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. సాగర్‌తోపాటు, మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు దెబ్బతిన డంతో రిజర్వాయర్‌లోని నీరంతటినీ వదలివేశారు. అసలే వర్షాభావ పరిస్థితుల్లో రిజర్వాయర్‌లోకి నీటిమట్టం ఆశాజ నకంగా లేకపోగా, ఉన్ననీటిని కూడా వృధాగా వదిలివేయ డంతో దీనికింద ఆయకట్టుకు యాసంగిలో సాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే వేస్తేనే మంచిదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయనేది శాస్త్రవేత్తల సూచన. ఎకరంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చు. ఈ సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.2.80 లక్షల ఆదా యం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షల వరకూ మిగులుతుంది. అదే వరి సాగు చేస్తే ఎకరానికి నికరఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది. అంతేకాకుండా వరిసాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, రూ.25వేల వరకూ సాగు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర నీరు అవసరం ఉం డగా, ఎకరానికి రూ.30 వేలు ఖర్చువుతుంది. నికర ఆదాయం రూ.14 వేలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు కావాల్సి ఉండగా, సాగు వ్యయం రూ.69 వేలు అవుతుండగా, ఖర్చులు పోను నికర ఆదాయం రూ.2,16,000 ఉంటుంది. బెండ సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, రూ.50 వేలు ఖర్చవుతుండగా, రూ. 1,03,000 నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా వర్షాభావ పరిస్థితుల్లో పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చునేది వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ●

# నల్ల తెరలు..

ఢిల్లీ

**ఎ.వి.వి ప్రసాద్**

నగరాలపై నల్లతెరలు పర చుకొంటున్నాయి. కొన్ని చోట్ల అవి పట్టణాలకూ వ్యాపిస్తున్నాయి. నల్లటి పొగలు నలు దిశలా నర్తిస్తున్నాయి. అవి మా మూలు పొగలుకాదు. వాయుకాలు ష్యం తీవ్రస్థాయికిచేరుతున్న పొగలు. స్వచ్ఛమైన గాలి అనేమాట పుస్తకాల లో చదువుకొనడానికి మాత్రమే పరి మితమైనదనిపిస్తోంది. గతవారం ఢిల్లీ తోపాటు ముంబాయి, కోల్‌కతా కూడా వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయ్యాయి. దీపావళి తర్వాతైనా వాయుకాలుష్యం తగ్గవచ్చని భావించిన ఢిల్లీవాసుల ఆశలు ఆవిరయ్యాయి. గతవారం ఆరం భం నుంచే ఢిల్లీలో వాయు నాణ్యత సూచి (ఎక్యుఐ) 392 నుంచి 450 దాకా చేరిందంటే అక్కడి ప్రజలు ఎంత దుర్భరమైన జీవనం గడపవలసి వస్తున్నదో అర్థమవుతుంది. స్వచ్ఛమైన గాలికూడా కరవైతే మను షులు గాని, ఇతర ప్రాణులుగాని ఎలా బతకగలవన్న దే ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్న. ఢిల్లీలో ఏ ప్రాం తంలో చూసినా నల్లతెరలే. ఫలానా చోట మంచిగాలి దొరుకుతుందనే ఆశే లేదు. కృత్రిమంగా ఏ ఆక్సిజన్ ట్యూబులో పట్టుకొని తిరగడం వేరు, మంచి గాలి సహజంగా దొరికే చోట జీవించడం వేరు. కానీ ఢిల్లీ లో అటువంటి వాతావరణమే కనిపించడం లేదంటే దేశరాజధాని పరిస్థితి ఎంత శోచనీయంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడి గాలిపీల్చితే రోజుకు పది సిగరెట్లు కాల్చడంతో సమానమని వైద్యులు అంటున్నారంటే పరిస్థితి ఎంతగా చేయిదాటిపోతున్నదో అర్థమవుతుం ది. దీర్ఘకాలం ఆ గాలిని పీల్చితే ఊపిరితిత్తుల వ్యాధు లు తప్పవని కూడా డాక్టర్లు అంటున్నారు. ఓస్విస్ కంపెనీ ఐక్యుఎయిర్ అంచనా ప్రకారం గతవారం అత్యంత కాలుష్యపూరిత నగరాలుగా ఢిల్లీ,ముంబయి, ఢాకా, లాహోర్ నిలిచాయి. తర్వాత స్థానాల్లోకోల్‌కతా, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగ ళూరు, హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లో పరిస్థితిని అదుపులోకి తేవచ్చు. కానీ ఢిల్లీ, ముంబయి నగరాలే ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నా యి. ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని భరించలేక శ్రీమతి సోనియాగాంధీ గతవారం గోవా వెళ్లారంటే ఎంత హృదయవిదారకరమైన పరిస్థితిలో ప్రజలు అల్లాడుతు న్నారో స్పష్టమవుతుంది. వాయు నాణ్యత సూచి500–550 మధ్య ఉంటే ప్రజారోగ్యం అత్యంత ప్రమాదం లో పడిందనిచెప్పవచ్చు. అప్పటికే వివిధ వ్యాధులున్న వారికి ఇది మరింత సమస్యాత్మకం అవుతుంది. ము ఖ్యంగా ఆస్మా వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధప డుతున్న వారికి ఈ వాయుకాలుష్యం ప్రాణాంతకమ



వాహన కాలుష్యం

వుతుందని కూడా డాక్టర్లు చెబుతున్నారు. మనదేశం లోని మొదటి పదిప్రధాన నగరాలలో ఎక్యుఐ 100 నుంచి 450 దాకా ఉన్న దంటే ఆ ప్రాంతాలు ఇక వాసయోగ్యం కావనే భావించవలసివస్తుంది. హర్యానా, రాజస్థాన్, యుపి, పంజాబ్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతల కారణంగా ఢిల్లీ నగరం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయిందనే విషయం కనుగొన డంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆయాప్రభుత్వా లకు తక్షణ ఆదేశాలను జారీచేసింది. పంట వ్యర్థాల దహనాన్ని ఆపేందుకు కఠినచర్యలు తీసువాలనీ, అవ సరమైతే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాలనీ సుప్రీం కోర్టు సూచించింది. దీపావళి రోజున ఢిల్లీలో బాణా సంచా కాల్చవద్దని కూడా హెచ్చరించింది. అయితే ఢిల్లీ ప్రభుత్వం ఈ నివారణ చర్యలలో సరైన విధంగా వ్యవహరించలేదనే విమర్శలు వస్తున్నాయి. రాజధాని లో వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఎటువంటి చర్యలను తీసుకొంటున్నారో చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వా న్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దానిపై ఢిల్లీ ప్రభుత్వం గతవారం ఒక నివేదిక సమర్పించింది గాని, సుప్రీం కోర్టు దానిపై పెదవి విరిచింది. ఇంతేనా?అని ప్రశ్నిం చింది. ఆ వెంటనే ఢిల్లీ ప్రభుత్వం వాహనాలకు సరి, బేసి విధానం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఆ విధానం గతంలో ఒకసారి ప్రవేశపెట్టినప్పుడు తీవ్ర విమర్శలపాలైంది. దానివల్ల వాతావరణ కాలుష్యం తగ్గకపోగా, మరింత గజిబిజి పరిస్థితులేర్పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అటువంటి గంద రగోళ పరిస్థితే ఢిల్లీలో నెలకొంది. కాలుష్య తీవ్రత వల్ల చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టుండడంతో విద్యాసంస్థలకు ఓవారం రోజులు సెల వులు కూడా ప్రకటించారు. కానీ పరిస్థితి ముదరడంతో ఆ సెలవుల్నిపొడిగించాలని అనుకుంటున్నారు. కాలుష్య నియంత్రణకు కృత్రిమవానలు కురిపించాలని కొందరు నిపుణులు సూచించడంతో ఢిల్లీప్రభుత్వం ఆ ప్రయత్న మూ చేస్తోంది. కానీ ఈ ప్రక్రియకు ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇవన్నీ తాత్కాలిక చర్యలే. నియంత్రణ చర్యలు తీసుకొంటున్నారని చెప్పడానికి మినహా వాటి వల్ల ఎక్కువ ప్రయోజనం లేదని నిపుణులు కూడా పేర్కొంటున్నారు. వాయు కాలుష్య సమస్యకు 'అత్యవ సర పరిష్కారం' కనుగొనడానికి ఎన్ని మార్గాలున్నా యో అన్నిటిని పరిశీలించాలని సుప్రీంకోర్టు చేసిన సూచన ఎన్ని రాష్ట్రప్రభుత్వాలకు వినిపించిందోమరి! కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ కూడా తక్షణమే స్పందిస్తూ వాయుకాలుష్యాన్ని అరికట్టడానికి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని సూచించింది. దానిని మరింత ముందుకు తీసుకువెళ్తూ నగర, పట్టణస్థాయి ప్రణాళికలు కూడా రూపొందించు కోవడం అవసరం. 'సూక్ష్మ'స్థాయిలో కృషి జరిగినప్పు డే రాష్ట్రస్థాయిలో పరిస్థితి మెరుగుపడుతుంది. అలాగే వాయుకాలుష్య సంబంధ ఆరోగ్యసమస్యలకు చికిత్స అందించే ఆస్పత్రులను కూడా విస్తరించాలి. అటువంటి ఆస్పత్రులు ఎంత ఎక్కువగా ఏర్పాటైతే అంత చక్కని వైద్య సదుపాయాలు ప్రజలకులభిస్తాయి. వాయుకాలు ష్యాన్ని ఎదుర్కొనడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొనకపోతే చాలా దగ్గరలోనే తీవ్ర పరిస్థితులేర్పడి మరణాలు కూడా పెరుగుతాయి. ●

# లాభమా! నష్టమా?

బ్రిటన్

**గన్ని మోహన్**

అగ్రరాజ్యమే అయినా, అంతగా వార్తలలోకి రాని బ్రిటన్ ప్రధాని గతవారం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పేరుతో కొందరు మంత్రులను తొలగిం చడం, మరికొందరిని చేర్చుకోవడం ద్వారా సంచలనం సృష్టించారు. ఇటీ వలే యేడాది పాలన పూర్తి చేసుకొన్న రిషీసునాక్ ఆకస్మికంగా తీసుకొన్న ఈ చర్య ఆయన కన్జర్వేటివ్‌పార్టీకి లాభమా, లేక దేశానికి ప్రయోజన మా? అనే అంశంపై విశ్లేషకులు రకరకాలుగా వ్యాఖ్యా నిస్తున్నారు. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే, సునాక్ ఏదో 'అభద్రతా వాతావరణం'లో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఆ అభద్రత ఆయనకు పార్టీలోని సీనియర్ల వలన వస్తున్నదా, లేక విదేశాంగ విధానం లోపభూయిష్టంగా ఉండడం వల్ల వస్తున్నదా అన్నది పరిశీలించవలసి ఉంది. ఆయన తొలగించిన కీలక మంత్రి సుయెలా బ్రేవర్మన్ ఇటీవల 'తిరుగుబాటుదారు'గా పార్టీలో చర్చనీయాంశమవుతున్నారు. కొద్ది రోజులుగా ఆమె చేస్తున్న వివాదాస్పద ప్రకటనలు పార్టీని మరోమారు రెండు వర్గాలుగా చీల్చే ప్రమాదాన్ని కూడా సూచించా యి. ఈ దశలోనే ప్రధాని సునాక్ ఆమెను తొలగించి నట్లుగా చెబుతున్నారు. యుకెలో తొలిహిందూ ప్రధాని గా పేరుతెచ్చుకున్న సునాక్‌కు మొదటి నుంచి పెద్ద వ్యతిరేక వర్గమే ఉంది. కానీ బ్రెగ్జిట్ రిఫరెండం తరు వాత దేశంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి వల్ల ఏ ఒక్కప్రధాని పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోతు న్నారు. బ్రెగ్జిట్ ఫలితంగా ప్రధాని పదవి నుండి వైదొలగిన డేవిడ్ కామెరాన్ తాజా పునర్వ్యవస్థీకరణ లో విదేశాంగ మంత్రిగా నియమితులు కావడమూ విశేషమే. హౌజింగ్ మంత్రి రేచల్ మెక్లీన్‌ను కూడా సునాక్ పదవి నుంచి తప్పించారు. మరో ఆరుగురు జూనియర్ మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే ఈ మార్పులలో బ్రేవర్మనేను తొలగిం చడం, కామెరాన్‌ను తీసుకోవడమే ఎక్కువ సంచలనం సృష్టించింది. సునాక్ మాదిరే, భారతీయ మూలాలు న్న మరో నేత బ్రేవర్మన్. ఆమెకు ఇటువంటి ఉద్వా సన ఇది రెండోసారి. గాజా–ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనా తీరుపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇటీవల చాలా సంచలనం సృష్టించాయి. కన్జర్వేటివ్ పార్టీ విధానాలకు విరుద్ధంగా ఆమె వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపించాయి. లండన్‌లో జరిగిన పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారంటూ ఒక విమర్శా వ్యా సాన్ని 'దిటైమ్స్' పత్రికలో బ్రేవర్మన్ ప్రచురించడంతో అది మరింతగా సంచలనం సృష్టించింది. ఇంటా బయటా మళ్లీ విమర్శలువెల్లువెత్తాయి. హోంమంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు బాహాటంగా చేయడం మంచిది కాదంటూ విపక్షా లతోపాటు అధికార కన్జర్వే టివ్ సీనియర్ నాయకులు కూడా మండిపడ్డారు. అప్ప టి నుంచి సునాక్‌పై ఒత్తిడి పెరిగింది. ఆమె రాజీనామా చేయాలనే డిమాండ్ అధి కార పార్టీ నేతల నుండి సైతం వచ్చింది. గతవారం సునాక్ ఆమెకు ఫోన్ చేసి



రిషీ సునాక్

రాజీనామా చేయవలసిందిగా కోరారనీ,అందుకు ఇచ్చిన 48గంటల గడువు పూర్తికాగానే ఆయన ఆమెను తొల గించారనీ చెబుతున్నారు. సునాక్‌కు ముందు లిజ్‌ట్రస్ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా బ్రేవర్మన్ (43)మంత్రిగా ఉన్నారు. అప్పుడు కూడా ఇటువంటి వివాదాలలోనే చిక్కుకొని ఉద్వాసనకు గురయ్యారు. ట్రస్‌కు, బ్రేవర్మన్ కు పడేదికాదనీ, అందుకే ప్రధానిని ఆమె తీవ్రంగా వ్యతిరేకించేవారనీ అప్పట్లో అనుకొనేవారు. ఆ తర్వాత లిజ్‌ట్రస్ కూడా ప్రధాని పదవికి రాజీనామాచేయడం, ఆస్థానంలో సునాక్ ప్రధాని పదవి చేపట్టడం, మళ్లీ బ్రేవర్మన్‌నే హోంమంత్రిగా నియమించడం జరిగాయి. మొదట్లో బ్రేవర్మన్ సునాక్‌కు చాలా సన్నిహితంగా ఉన్నట్లు కనిపించినా, ఎందుకో కొద్ది కాలానికే విభేదా లు మొదలైనట్లుగా చెబుతున్నారు. బ్రేవర్మన్‌ను తొల గించడానికి సునాక్ చాలా ఆలోచించారనీ, భవిష్యత్తు లో ఆమెనుంచి ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధపడే తొలగించారనీ అంటున్నారు. ఉద్వాసనకు గురై న తర్వాత ఆమె చేస్తున్న విమర్శలను చూస్తే భవిష్య త్తులో సునాక్‌కు మరిన్ని సమస్యలు ఎదురు కావచ్చనే అనిపిస్తుంది. మరో విచిత్రమైనఅంశం –బ్రెగ్జిట్ రిఫరెం డంలో ఓటమి తర్వాత 2016జూన్‌లో ప్రధానిపదవికి రాజీనామా చేసిన డేవిడ్ కామెరాన్ ఏడేళ్ల 'నిశ్శబ్దం' తరువాత సునాక్ కేబినెట్‌లోవిదేశాంగ మంత్రిగా చేర డం, అప్పట్లో కామెరాన్ కేబినెట్‌లో సునాక్ మంత్రిగా ఉండగా,ఇప్పుడు సునాక్ కేబినెట్‌లో కామెరాన్‌మంత్రి అయ్యారు. అప్పట్లో వారిద్దరి మధ్య చాలావిభేధాలు వెలుగులోకి వచ్చాయి. ఒక మాజీ ప్రధానిని ఇలా మంత్రివర్గంలోకి తీసుకోవడం కూడా బ్రిటన్‌లోచాలా అరుదనేచెప్పాలి. నిజానికి ప్రస్తు తం ఆయన ఎంపీ కూడా కాదు. అయినా ఆయనను ఎగువసభ అయిన 'హౌస్‌ఆఫ్ లార్డ్స్'లోకి తీసుకొన్నారు. ఇలా ఎగువసభ నుంచి విదేశాంగ మంత్రిని నియమించడం కూడా 40 యేళ్ల తరువాత ఇదే మొదటిసారి. 'గతంలో రిషితో నేను విభేదించిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడాయ న సమర్థవంతంగా ప్రధాని పదవిలో ఉన్నాడు'అంటూ ఇటీవలే కామెరాన్ చేసిన ఒక ప్రకటన తర్వాత కొద్ది రోజులకే విదేశాంగ మంత్రి సీటులో కూర్చున్నారు. ఇక సునాక్, కామెరాన్ కలిసి పనిచేస్తారా, లేక పార్టీ లో గట్టిపట్టున్న కామెరాన్ తరిగిచక్రం తిప్పుతారా అన్నది చూడవలసి ఉంది. కేబినెట్‌లో సునాక్ చేసిన తాజా మార్పుల వల్ల ఆయనకు లాభమా, నష్టమా? అనే చర్చ ఇప్పుడు ఎక్కువగా జరుగుతోంది. మరో యేడాదిలో సాధారణ ఎన్నికలు జరగనుండడంతో సునాక్ తనస్థానాన్ని పదిలం చేసుకొనడానికే ఈ మార్పులు చేపట్టారని మెజారిటీ విశ్లేషకులు భావిస్తు న్నారు. విపక్ష లేబర్ పార్టీకి ప్రజాదరణ పాయింట్లు పెరిగిన నేపథ్యంలో కన్జర్వేటివ్‌లను ఎన్నికలవైపు తీసుకువెళ్తున్న సునాక్ ఎంతవరకు సఫలీకృతులవుతా రో చూడాలి. పార్టీలో గట్టిపట్టు ఉన్న బ్రేవర్మమన్ ఏం చేయబోతున్నారన్నదికూడాఆసక్తికరమైన విషయమే. ●

# నిట్టనిలువుగా చీలుతున్న ఆర్థిక ప్రపంచం

**బి. లలితానంద ప్రసాద్**

పోరు నష్టం పొందులాభం, కలిసి ఉంటే కలదు సుఖం, ఐక్యమత్యమే మహాబలం, ఏకకాలంలో కుటుంబానికి,వసుధైక కుటుంబానికి ఇవి వర్తిస్తాయి. ప్రపంచీకరణ పేరుతో ఏక ధ్రువ ప్రపంచం కలిసినట్లే కలిసిమరల విడిపోతున్న విపరిణామాలు మానవాళిని విపత్తుల దిశగా పయ నింపచేస్తుంది. రకరకాల రూపు, స్వభావాల సంకుచితత్వంతో విశ్వమానవుడు ఖండ ఖండాలుగా విడిపోతున్నాడు. ఒకే మనిషి రాజకీయ దృష్టిలో కేవలం ఓటరు. వర్తకం దృష్టిలో వినియమ దారి. ఉన్మాదులకు శలభం. దోపిడీదారులకు బలిపశువు. కపట కబంధహస్తాలలో కీలుబొమ్మ. పీడకుల చేతిలో తోలుబొమ్మ. వెరసి ప్రాణుల్లో ఉత్కృష్టడల్లా కొందరి నీచ ప్రవృత్తులతో నికృష్టుడుగా రూపాంతరం చెందటం ఎంతైనా విచారకరం. ఇవి అనేక రూపాల్లో అనునిత్యం మనకు సాక్షాత్కరిస్తున్నాయి. వీటన్నింటికి మించి మనిషిని మారకపు వస్తువుగా చేసిన ఆర్థికం నిట్టనిలువుగా చీలి ఏరీతిలో ప్రభావితం గావిస్తుందో గమనించి సరిదిద్దుకోవడం అత్యంత అవశ్యకం. విభజించి పాలించడం రాజకీయాలకే పరిమి తం గాక ఆర్థికానికి విస్తరించడం శోచనీయం. గత నాలుగు దశా బ్దాల స్వేచ్ఛవాణిజ్యంతో చైనా ఓ ముఖ్యమైలురాయిని దాటింది. అది అమెరికా, యూరోప్, జపాన్ల సమిష్టి కన్నా మిన్నగా, చైనా అమెరికా పశ్చిమ దేశాల భిన్న ధ్రువాలవైపు యానానికి ఇది స్పష్టమైన సూచిక. సహజంగానే ఇది బహురూపాల ప్రపంచవ్యా ప్తంగా వాణిజ్య, సాంకేతిక, భద్రతపరమైన సంక్లిష్టత తావిచ్చే రీతిలో కొనసాగుతుండడం గమనార్హం. దశాబ్దాల తరబడి అమె రికా పశ్చిమ దేశాలు తమ నేతృత్వంలో చైనా ఓ భాగస్వామిగా, అతిపెద్ద వినిమయదారుగా తమ ఏకైక ఆర్థిక నాయకత్వంలో ఉండాలని ధనిక దేశాలు ఆశించాయి. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా వాణిజ్యం,పెట్టుబడులు పరస్పర విరుద్ధ దిశగా నూతన పద్ధతుల్లో ఇరువురు పోటీదారుల కేంద్రంగా నిర్మితమవుతున్నా యి. ఈ ద్వైపాక్షిక విడిన ప్రపంచంలో అమెరికా ఉన్నఉద్రిక్తతల వేడి పెంచుతూ పెట్టుబడులపై, చైనా వారి ఎగుమతులపై ఆంక్ష లు పెంచుకుంటపోతుంది. దీనికి ప్రతిగా లేక మరో మార్గం లేక చైనా కూడా తన ఆర్థిక విధానాలని, పశ్చిమానికి దూరంగా వర్ధ మాన ప్రపంచంపై కేంద్రీకరించడం ప్రారంభించింది. ఈ విభజన తో చైనా సరఫరా గొలుసులపైన ఆధారపడనందున దానిస్థానం లో యూరోప్ అమెరికాలు లబ్ధిపొందాయి. కానీ దీనివలన ప్రపం చం అనేకసవాళ్లను ఎదుర్కోక తప్పని పరిస్థితి ఎదురైంది. వాటి లో వృద్ధి రేటు ప్రపంచవ్యాప్తంగా మందగించడంతోపాటు దీని వలన పొందిన ప్రయోజనాల కన్నానష్టాలే ఎక్కువగా ఉంటాయ ని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. చైనా ఫ్యాక్టరీలలో రసాయనాలు, యంత్ర పరికరాలు లాంటివి పశ్చిమ దేశాలకు బదులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి ప్రారంభించాయి. ఆగ్నేయాసియాతో చైనా వాణిజ్యం 2019లో అమెరికాను అధి గమించింది. చైనా ఇప్పుడు రష్యాతో ఇంతకుముందుటి జర్మనీ కన్నా ఎక్కువ వాణిజ్యం చేస్తుంది. కొద్ది కాలంలోనే ఇదే పరిస్థితి బ్రెజిల్ విషయంలోనూ జరగనుంది. ప్రస్తుతం చైనా అధికపెట్టుబ డులు వనరులు సమృద్ధిగా గలఇండోనేషియా, మధ్యప్రాచ్యంలకు అమెరికాకి బదులు మరళిస్తుంది. పశ్చిమదేశాల్లో పెద్ద కంపెనీలు అయిన ఆపిల్, స్టెల్లాంటీస్, హెచ్‌పి లాంటివి చైనా నుండి తర లించడానికి సంసిద్ధంఅయినాయి. అలాగే ఆర్థికసంస్థలు సెక్కువ యా క్యాపిటల్ లాంటివి వారి కార్యకలాపాలను తగ్గించడం లేక చైనాకు సంబంధించి పరిమితులు విధిస్తున్నాయి. చైనాలోని అమెరికా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికా చైనా బిజినెస్ కౌన్సిల్ సర్వేలో పాల్గొన్న మూడింట ఒకవంతు ప్రకారం వారు చైనాలో గతంలో ఎన్నడూ లేనంతగా గత సంవత్సరం 22 శాతం పెట్టుబడులు తగ్గించడం లేక విరామం ఇచ్చారు. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఆర్థికవిభజన ఈసంవత్సరం ప్రపంచ ఆర్థిక రికవరీపై ప్రభావం చూపుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అక్టోబరులో తెలియపరిచింది. ఈ రెండు దేశాలేగాక వారి నేతృత్వంలోని గ్రూపుల కారణంగా ప్రపంచ జిడిపి ఏడు శాతం నష్టపోతుంది. దీనివిలువ ట్రిలియన్ల డాలర్లుగా ఆ సంస్థ రీసెర్చ్ విభాగం సూచించింది. ఈ విభజన వలన ఆయా సంస్థలకు గల అందుబాటులోని సాంకేతిక సహకారం, మార్కెట్లు, పెట్టుబడులు కారణంగా లభించిన లాభాలన్నీ ఈ వృద్ధిమాంద్యంలో కూరుకు పోతాయి. లేక గణనీయంగా తగ్గుతాయి. ఇప్పటికీ పెద్ద కంపెనీలకు ఖర్చులు అధికమయ్యాయి. అందునా జర్మనీ లాంటి యూరోపి



యన్ దేశాలకు మరింతగా. అవి ఇటీవలి దశాబ్దాల్లో చైనాలో ఆటో మొబైల్, పెద్ద యంత్రాలు తయారీ పెంచాయి. జర్మనీ, జపాన్ వారి వోక్స్‌వ్యాగన్, టొయెట, చైనా ఆటోమార్కెట్లో 30 శాతం కలిగి ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం అయితే 50 శాతం. ఇది చైనా వారి బ్రాండ్స్ పెరిగినందున. చైనా ఆటోమొబైల్ అసో సియేషన్ ప్రకారం. చైనా వారిప్రకారం వారి ఆర్థికవృద్ధి ప్రభావం ఆశించినంత అధికంగా లేకపోవడానికి దాని కేంద్రీకృత విధాన ప్రభావం, దీర్ఘకాల స్తబ్దత, బర్త్‌రేట్ తగ్గటం, అధిక రుణభారంగా అంచనా లేస్తున్నారు. చైనా విజయాల వెనుక పశ్చిమ దేశాలు అధిక వినియోగదారులతోపాటు వారి సాంకేతికత అందుబాటులో ఉండటం కారణంగా నిపుణులు భావిస్తుంటారు. 2018లోఅమెరికా మొత్తం దిగుమతుల్లో చైనావి 22శాతం ఉండేవి. ఇంతకు ముందు 12 నెలల్లో గత ఆగస్టుకి 14 శాతానికి తగ్గాయి. డాలర్ రూపంలో ద్వైపాక్షిక వాణిజ్యం పెరిగినప్పటికీ ఇవిసెన్స్‌బ్యూరో ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడులు, ఫ్యాక్టరీలు, ఆఫీసులలోని కొన్ని చైనా నుండి మరలి మెక్సికోకి, ఇండియాకి వెళ్తున్నాయి. ఇవి గత సంవత్సరం చైనాకి వెళ్లిన వాటికాన్న నాలుగు రెట్లు ఎక్కువ. ఫిన్లాండ్‌కు చెందిన 'కేంప్వర్' విద్యుత్ ఫాస్ట్ ఛార్జర్స్ తయారీకి అమెరికాలో ఐదుసంవత్సరాల్లో 40 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్రణాళికలు వేస్తుంది. ఆ సంస్థ ప్రకారం అమెరికా వారికి యూరోప్ లాంటిదే. వారు చైనా విద్యుత్ వాహనాలు మార్కెట్లో ప్రవేశించదలచలేదు. అక్కడ రాజకీయ వాతావరణం మారిపోయింది. చైనాలో తాము కేంద్రీకరించి దలచలేదు అని స్పష్టం చేశారు. అలాగే జర్మనీ కేంద్ర ఫోర్లిఫ్ట్ ట్రక్‌తయారీ కంపెనీ తన వ్యూహాత్మక ఎజెండాలో 2020లో ప్రకటించిన దానిలో తన విస్తరణలో అధిక ప్రాధాన్యత చైనాకిఇచ్చింది. తాజాగా దానిస్థానం లో అమెరికా వచ్చింది. ఇదే సమయంలో చైనా పెద్దమొత్తంలో ఇండోనేషియాలో నిఖిల్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెడుతుంది. వారి విద్యుత్ వాహనాల నిమిత్తం. అక్కడి సాంకేతిక సంస్థలైన టెన్సెంట్, ఆలీబాబాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన అమెరికాలకు విస్తరించాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో మొత్తం చైనా వాణిజ్యం వాటా 36 శాతం. అదే అమెరికా వాణిజ్యం యూరోప్, జపాన్లలో 33శాతం. ఇది చైనీస్ కస్టమ్స్ డేటా ప్రకారం వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషణ. ఇటీవల లాగానే గత వేసవిలో కూడా ఈ అడ్వాన్స్ మార్కెట్లలో చైనా వాటా గరిష్టంగా ఉంది. దీనికి కారణం చైనాలో ఫ్యాక్టరీలు వియత్నాం, ఇండియా, మెక్సికో లాంటి చోట్లకు తరలివెళ్తున్నా యి. అమెరికా వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు, వారి సుంకాల బరువు తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించుకుంటున్నాయి. కానీ చైనా నైపుణ్య సామర్థ్యం, చౌక ధరలు, వారి స్మార్ట్‌ఫోన్లు, కార్లు, యంత్రాలు లాంటివి వర్ధమాన దేశాల వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. వారి పశ్చిమ పోటీ దారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నాయి. ఈనిట్టనిలువుచీలిక గండి విస్తృతి పెరిగే ముందు దశాబ్దాల ఐక్యతఉంది. చైనా విశాల ప్రపంచానికి ద్వారాలు తెరిచిన 1980 అనంతరం 2001లో ప్రపంచ వాణిజ్యసంస్థల్లో ప్రవేశంతో ప్రపంచీకరణ కొత్తపుంతలు తొక్కింది. ఇక చైనాలోకి ప్రపంచ పెట్టుబడులు వెల్లువలా వచ్చి పడ్డాయి. అదే సందర్భంలో పశ్చిమ వినియోగదారులకి అతిచౌ కగా సమస్తము చేతుల్లోకి వచ్చాయి. ఇది ఇలావుంటే ఎప్పుడైతే పశ్చిమ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఈ ప్రభావం చూపడం ప్రారంభం అయిందో అవి ప్రశ్నించడం ప్రారంభించా యి. మరోపక్క సంపన్న దేశాల కంపెనీలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకి వారి మార్కెట్ అవకాశాలు వినియోగించుకో వడానికి ఇవ్వక తప్పడం లేదని ఆరోపించడం ప్రారంభించాయి. ఈ చీలిక కారణంగా ఏర్పడిన భిన్నకూటముల కారణంగా ఆయా వస్తు,సేవలు వినియోగదారులకు గతంలోలాగా సరైన నాణ్యత గల, సరైనధరలకు, సరైన సమయంలో, కావలసిన అవసరాలకు తగినంతగా లభించవు. వీటిలోఅనేకం ప్రాణావసర, నిత్యావసర, అత్యవసరాలుంటాయి. వీటికొరత అలభ్యతల ప్రభావం, పర్యవ సానాలు, ఫలితాలు ఎన్నెన్నో విధాల విపరీత పరిణామాలకు దారితీస్తాయి. నిష్కారణంగా వారి ప్రమేయం ఏమాత్రం లేకున్నా అమాయక ప్రజలు అన్ని చోట్ల అలవిగాని అవస్థల పాలవుతారు. ఇంతకాలం సునాయాసంగా లభించేవి ఇకముందు కష్టంగా మారుతాయి. అత్యంత ఖరీదు అవుతాయి. అందుబాటులో ఉండవు. వీటిపై ఆధారపడ్డ అనేక కార్యకలాపాలు అనిశ్చితిని ఎదుర్కొంటాయి. అనంతరం అత్యవసర ఉత్పత్తి పంపిణీలు నిలిచిపోతాయి. తన అత్యవసరాలు తీర్చుకోవడంలో మనిషి విఫలమవుతాడు. సర్వత్రా మనిషి తనకు తెలియని కారణాలతో సంక్షోభానికి గురై క్షణక్షణం ఉక్కిరిబిక్కిరి అవుతాయి. దైనందిన జీవితం దుర్భరం అవుతుంది. ●

# గాజాలో 12వేలు దాటిన మృతులు

## పలు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్

## దక్షిణ ప్రాంతంలోనూ దాడులు ఉధృతం



**గాజా, నవంబరు 18:** హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా భీకర దాడులకు పాల్ప డుతున్న ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్).. ప్రస్తుతం దక్షిణ గాజా ప్రాంతంపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే కీలకమైన ఖాన్ యూనిస్, రఫా, అల్-షిఫా ఆస్పత్రి ప్రాంతాల్లో పలుచోట్ల బాంబుల వర్షం కురిపిస్తోంది. శనివారం జరిపిన దాడుల్లో దాదాపు 32 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో దాడులను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రా యెల్ సైన్యం.. ఆ ప్రాంతంలోని పాలస్తీనీయులు వెంటనే పశ్చిమ ప్రాంతం వైపు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఖాన్ యూనిస్ పట్టణంలో నివసిస్తున్న దాదాపు 4 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 'సాధా రణ ప్రజలకు ముప్పు పొంచిఉన్న తరుణంలో వాళ్లను ముందే హెచ్చరించాం. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో సామాన్యులు బలవ్వ కూడదు. క్రాస్‌ఫైర్‌లో వాళ్ల ప్రాణాలు కోల్పో కూడదు.' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడు మార్క్ రెజెవ్ మీడియకు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత శుక్రవారం వరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇందులో 5వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను ఐక్యరాజ్య సమితి విశ్వసించినప్ప టికీ.. సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు తలెత్తుతున్న కారణంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదుకావడం లేదని అభిప్రాయపడింది. మరో వైపు శుక్రవారం రాత్రి కాన్ యూనిస్ పట్టణంలోని రెండు అపార్ట్‌మెంట్‌లపై జరిగిన దాడుల్లో 26 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా.. 23 మంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. రాత్రిపూట దాడులకు పాల్పడుతుం డటం వల్ల భారీ సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో చికిత్స పొందుతున్న 22 మంది రోగులు మృత్యువాత పడినట్లు ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అబు సల్మియా తెలిపారు. మిగిలిన రోగులూ త్వరలోనే చనిపోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అల్-షిఫా మరణాలకు అమెరికా అధ్యక్షుడు జోబైడెనే బాధ్యుడని హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆహార సంక్షోభం దిశగా గాజా ప్రయాణిస్తోందని ఐక్యరాజ్య సమితి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రా యెల్ యుద్ధ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రఫా సరిహద్దు గుండా గాజాలోకి రోజుకు రెండు డీజిల్ ట్యాంకర్ల ప్రవేశానికి అంగీకరించింది.

**గాజా కిండర్‌గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు!**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయింది. గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పో యారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజాస్ట్రిప్‌లో మానవతా సాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటిం చాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి.

ఇటీవల ఐడిఎఫ్ గాజాలో అల్ షిఫా ఆస్పత్రిని ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆస్పత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమ ర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆస్పత్రి, పాఠశా లల్లో హమాస్ కార్యకలా పాలు కొనసాగి స్తుందంటూ ఆస్పత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది.

ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్‌గార్టెన్ లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణా యుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం విడి యోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. విడియోలో ఇరుకైన గదిమూలలలో మోటార్ షెల్స్ కనిపిం చాయి. మరోపాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందు గుండుసామగ్రి కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించు కుంటోందని, పాఠ శాలలు.. ఆస్పత్రుల్లో దాచిపెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.

# పాక్‌నూ కాటేస్తున్న వాయుకాలుష్యం

**ఇస్లామాబాద్, నవంబరు 18:** భారత్ మాత్రమే కాదు, పాకిస్తాన్‌లోనూ గాలి అత్యంత విషపూరి తంగా మారింది. పాక్‌లోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పొగమంచు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నగరంలోని లక్షలాది మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. పలువురి జీవనోపాధి దెబ్బతింటోంది. స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం లాహోర్‌లో గాలి నాణ్యత ప్రపంచంలోనే అధ్వాన్నంగా ఉంది. ఇక్కడి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయిని సూచిస్తూ 470 వద్ద ఉంది. పాక్ మీడియా డాన్ పేర్కొన్న వివరాల ప్రకారం వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పంటలను కాల్చడం కారణంగానే కాలుష్యం కమ్ముకుంది. పొగమంచు కారణంగా లాహోర్ నగరంలో దృశ్యమానత తగ్గింది.




# ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 18:**ధూమపానం కారణంగా కేన్సర్ బారినపడి భారత్ సహా ఏడు దేశాల్లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ వివరాలు ప్రముఖ వైద్య పత్రిక 'ద లాన్సెట్స్ ఇ క్లినికల్ మెడిసిన్ జర్నల్‌'లో ప్రచురితమయ్యాయి. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, కింగ్స్ కాలేజ్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకు న్నారు. ప్రపంచవ్యాప్తంగా యేటా సంభవిస్తున్న కేన్సర్ మరణాల్లో సగానికి పైగా..భారత్, చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఈ కథనం తెలి పింది. ధూమపానం, మద్యపానం, ఊబకాయం తోపాటు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌ఫెక్షన్ల వంటి ముప్పు అంశాల వల్ల యేటా 20 లక్షల మందికిపైగా బలవు తున్నట్లు వివరించింది. ఇవి నివారించదగ్గ కారణాలేనని పేర్కొంది. వీటితో చోటుచేసుకుం టున్న అకాల మరణాల వల్ల యేటా 3 కోట్ల యేళ్ల జీవన కాలానికి గండిపడుతున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కేవలం ధూమపానం వల్లే 2.08 కోట్ల సంవత్సరాల జీవన కాలాన్ని ప్రజలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు ఇవీ..**

ప్రపంచ వ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకు ఒకరు చొప్పున చనిపోతున్నారు. ఇందులో 90 శాతం మరణాలు అల్ప, మధ్యాదాయ దేశాల్లోనే సంభవిస్తున్నాయి. సమగ్ర స్క్రీనింగ్, హెచ్‌పివి, టీకా కార్యక్రమాలతో వీటిని బాగా తగ్గించొచ్చు. భారత్‌లో పురుషుల్లో తల, మెడ కేన్సర్‌తో ఎక్కువ మంది చనిపోతున్నారు. మహిళల్లో పునరుత్పత్తి వ్యవస్థల్లో సంభవించే కేన్సర్లతో అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మిగతా దేశాలు, ధూమపానం కారణంగా సంభవిస్తున్న కేన్సర్లతో ఎక్కువ జీవన కాలాన్ని నష్టపోతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో పోలిస్తే భారత్, దక్షిణాఫ్రికాల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరుగుతోంది.

# క్రికెట్ సహా అన్నింటినీ కాషాయీకరిస్తున్న బిజెపి

## పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, నవంబర్ 18:** కేంద్రంలోని బిజెపి సర్కార్ భారత క్రికెట్ జట్టుతోపాటు దేశంలోని పలు సంస్థలను కాషాయీకరిస్తున్నదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు ఆరెంజ్ కలర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. అదేవిధంగా మెట్రో స్టేషన్లను కూడా భారతీయ జనతాపార్టీ జెండా రంగులోకి మారు స్తున్నారని ఆరోపించారు. దేశం మొత్తాన్ని ఆరెంజ్ రంగులోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచకప్‌లో మన జట్టు బాగా ఆడుతున్నదని, తప్పకుండా కప్పు గెలుస్తుం దని ఆశాభావం వ్యక్తంచేశారు. మొత్తం జట్టులోని సభ్యులు ఉత్తమ మైన ప్రదర్శన కనబరుస్తున్నారని, వారిని చూస్తే గర్వంగా ఉందన్నారు. అయితే వారు ప్రస్తుతం కాషాయ రంగులో ఉన్న జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమ్మతం కాద న్నారు. అప్పుడెప్పుడో మాయావతి తన విగ్రహా లను పెట్టుకోవడాన్ని తాను చూశానని, మళ్లీ చూడలేదన్నారు. ఇలాంటివి ఎప్పుడూ ఉపయోగ పడవని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, అది వస్తుంది పోతుందని విమర్శించారు. దేశం ప్రజలదని, జనతాపార్టీ కాదని బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II,**
**Ist FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD**

**O. A No. 121 OF 2023**

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:Canara Bank,Balanagar Branch. ...APPLICANT

And

1.M/S Srivay Infra Projects Pvt.Ltd,
2. Sri. Mandava Venkata Raghunath,
3. Smt. Vemparala Lohitha,
4. Smt. Mandava Lakshmi Nayakamma,
5. Sri. R Srikanth Reddy. ...DEFENDANTS

TO,
Sri Mandava Venkata Raghunath,R/o. H.No.8-3-231 / W / 42,Lakshmi Homes, Road No.2, Jubilee Hills,Hyderabad - 500045. ...DEFENDANT NO.2

Smt. Vemparala Lohitha,R/o. H. No.14, Ground Floor,5th Cross, Balaji Layout,Banglore.
And also at
Smt. Vemparala Lohitha,R/o. H. No.8-3 -231 / W / 42, 401,Lakshmi Homes, Road No.2, Jubilee Hills,Hyderabad- 500045. .....DEFENDANT NO.3

Sri. R Srikanth Reddy,S/o. Sri R. P. Reddy,R/o. Flat No. 301 Block No.I, Sai Dream Castle, Nizampet Road,Sri Holystic Hospital,KPHB, Kukatpally, Hyderabad, Telangana - 500085. ......DEFENDANTNO.5

**SUMMONS BY PAPER PUBLICATION**

WHEREAS, OA/121/2023 was listed before Hon'ble presiding Officer/Registrar on 09/11/2023.WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.13,68,81,282.19/- ( application along with copies of documents etc. annexed ).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A, of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A ofthe original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any ofthe assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 26/12/2023 at 10:30 A.M failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribunal on this the 15th day of November 2023.

REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II,HYDERABAD

# ఛత్తీస్‌గఢ్‌లో బాంబు పేలి జవాను మృతి

**రాయపూర్,నవంబరు 18 :** మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్‌లో శాసన సభ ఎన్నికలు ముగిశాయి. మధ్య ప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలుండగా ఒక దశలో,ఛత్తీస్‌గఢ్‌లో చివరిదశలో భాగంగా 70 అసెంబ్లీస్థానాలో శుక్రవారం పోలింగ్ నిర్వహిం చారు. రెండు రాష్ట్రల్లో అక్కడక్కడా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అమర్చిన బాంబు పేలి ఐటిబిపి హెడ్ కానిస్టేబుల్ మరణించాడు. సాయంత్రం 5గంటకు మధ్య ప్రదేవ్‌లో 76శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 70.59శాతం పోలింగ్ నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రటించింది. మారుమూల ప్రాంతాలనుంచి సమా చారందలేని పోలింగ్ శాతం మరింత పెరిగేఅవకాశం ఉందని తెలియ జేసింది. మధ్యప్రదేశ్‌లో 230స్థానాల్లో సాయంత్రం 6గం.కు పోలింగ్ ముగిసింది. సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, మాజీ సీఎం కమల్‌నాథ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో సహా 2,533 మంది అభ్య ర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రాలో హింసా కాండ చోటు చేసుకుంది. మేగావ్ నియోజక వర్గపరధిలోని మనహాడ్ పోలింగ్‌కేంద్రం బయట పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు.

దిమాని స్థానంలో కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలమధ్య జరిగిన గొడవల్లో ఇద్దరు గాయపడ్డారు. ఇండోర్‌లోనూ ఉద్రిక్తత చోటు చేసుకుంద.ఇ ఇరుపార్టీల కార్యకర్తలు ఘర్షణతోపోలీసులు చెదరగొట్టారు. బిజెపి నేతల వాహనాలు గుర్తు తెలియని వారు ధ్వంసం చేశారు. జబల్పూరులో ఘర్షణలు జరిగాయి. ఛత్తీస్ గఢ్‌లో పోలీసు బలగాలు పోలింగ్ సామాగ్రి తో తిరిగి వెళ్తుంటే ప్రైజర్ బాంబు పేలి ఒక జవాను మృతి చెందారు, మరోజవానకు తీవ్రగాయా లయ్యాయి.

ఛత్తీస్ గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈఘటన చోటు చేసుకుంది. అటవీ మార్గంద్వార వస్తుండగా పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని నక్సలైట్లు ఏర్పాటుచేసిన ప్రెజర్‌బాంబు ఐటిబిపి చెందిన హెడ్‌కానిస్టేబుల్ పొరబాటున తొక్కడంతో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మరణించాడు. వెనకనున్న జవానుకు గాయాలయ్యాయి.





షాఇనాయత్‌గంజ్ పరిధిలో జరిగిన అగ్నిప్రమాదంలో మంటలను ఆర్పడంలో పోలీసులకు సహకరించిన పౌరుడిని అభినందిస్తున్న కొత్వాల్ సందీప్ శాండిల్యా

# షాఇనాయత్‌గంజ్‌లో అగ్నిప్రమాదం

## ధైర్యంగా మంటలను ఆర్పిన పౌరుడికి కొత్వాల్ అభినందన

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** నగరంలోని షాఇనాయత్‌గంజ్ పరిధిలో గల చాక్నివాడిలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట 20 నిమిషాల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలంలో రాక ముందే మంటలను ఆర్పేందుకు ధైర్యంగా తన వంతు ప్రయత్నం చేసిన స్థానిక పౌరుడు నర్సింగ్‌రావును కొత్వాల్ సందీప్ శాండిల్యా శనివారం తన కార్యాలయంలో అభినం దించారు. ఈ ఘటన జరిగిన సమయంలో జనసంచారం తక్కువగా వుండగా మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. ఈ సమయంలో సమీపంలో నివసించే నర్సింగ్‌రావు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని ఇంట్లో నుంచి నీటిని తీ సుకువచ్చి చల్లాడు. దీంతో పాటు మట్టిని చల్లాడు. ఇంతలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చి నీళ్లను చిమ్మి నష్టం భారీగా జరగకుండా చూశారు. అయితే ఈ ఘటనలో నర్సింగ్‌రావు చూపిన ధైర్యాన్ని పోలీసులు గుర్తించి దీనిపై కొత్వాల్ సందీప్ శాండిల్యాకు వివరించ డంతో ఆయన సదరు వ్యక్తిని తన కార్యాలయానికి పిలిపించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత, గోల్కొండ ఎసిపి సయ్యద్ ఫయాజ్, షాఇనాయత్ గంజ్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డు జారీ చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో ఒక్కటంటే ఒక్కటి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్ ప్రీతమ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ దళితబంధు, బిసిబంధు ఏ సంక్షేమ పథకం కోసమైనా రేషన్ కార్డు కావాల్సిందే కానీ వాటినే జారీచేయడం లేదని ఆయన ఆరోపించారు.

**టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతమ్**

కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు కొత్తగా ప్రతి సంవత్సరం ఇచ్చేదని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి బిచ్చగాళ్ళల చూస్తున్నారని గతంలో 14 నిత్యావసరాలు అందించేవారమని చెప్పారు. 19 లక్షల రేషన్‌కార్డులు తొలగించిన ఘనత కెసిఆర్ పాలనలో ఉందని అన్నారు. హైకోర్టుమొట్టికాయ వేయడంలో వాటిని పునరుద్ధరణ చేశారని ఆయన అన్నారు. దళితులను ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి తొమ్మిదిన్నర ఏళ్ళుగా చేయలేదు. కాంగ్రెస్ 70నుంచి 75సీట్లు గెలిచి అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చెబుతున్న అభివృద్ధి కాంగ్రెస్ చేసి చూపుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల కోసం పోరాడితే కెసిఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు

- ఓటుతో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పండి: ఎంపి బండి సంజయ్‌కుమార్



శనివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి భూకబ్జాలు తప్ప ఎం తెలుసు? కరీంనగర్ నియోజకవర్గంపైన అవగాహనే లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థితోపాటు బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఏ ఒక్కరోజైనా కరీంనగర్ ప్రజల కోసం పోరాటాలు చేశారా? ఏన్నడైనా జైలుకు పోయారా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల్లో భాగంగా శనివారం కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో ప్రచారం నిర్వహించారు. తాను నిరంతరం ప్రజల కోసం పోరాడానని, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని సంజయ్ చెప్పారు. తాను ప్రజల కోసం కొట్లాడితే, తనకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులని వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా 10 ఏళ్లలో ఏం చేసిండో చెప్పిండా? ఏమీ లేదు అని విమర్శించారు. నాకు మతపిచ్చి అన్నాడు అని, ఒకసారేమో నా తల ఆరు ముక్కలు చేస్తనంటడనీ ఇవ్వన్ని ప్రజలు గమనించి బుద్ధి చెప్పాలన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వ నా తల నరుక్కుంటా తెలిపారు. పోనీ పంట నష్ట పరిహారం, కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వ అని కేసీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 10 ఏళ్లలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వని కేసీఆర్, తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులిచ్చుకున్నడనీ విమర్శించారు. ప్రజలు కేసీఆర్ పాలనపట్ల విసిగిపోయరాని, డిసెంబర్ 4 నుండి కేసీఆర్ మాజీ సీఎం కాబోతున్నడని తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థికి కరీంనగర్ నియోజకవర్గం గురించి ఏమీ తెల్వదనీ, ఆయనకు పేదలకు ఏం చేయాలో, కరీంనగర్‌ను అభివృద్ధి ఎట్లా చేయాలో తెల్వదన్నారు. గంగుల కమలాకర్, పురుమళ్ల శ్రీనివాస్ ఎన్నడైనా మీకోసం కొట్లాడి జైలుకు పోయారా? అని అడిగారు. మీకోసం కొట్లాడుతుంటే ప్రత్యర్థులు ఎవరు ఎప్పుడు ఎం చేస్తారో తెల్వని పరిస్థితి నాది అని పాతబస్తీలో సభ పెడితే నా భార్యాపిల్లలను చంపుతామని బెదిరించారనీ ఆరోపించారు. ప్రజల కోసం ఎంతకైనా తెగించాలని నా కుటుంబాన్ని పక్కనపెట్టి సభ పెట్టిన అని తెలిపారు. ఒక్కసారి ఆలోచించండి ఎంపీగా పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.8వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చానని తెలిపారు. కరీంనగర్ స్మార్ట్ సిటీకి నిధులు తెచ్చామని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

# మహిళా ఓటర్లు ఎక్కువున్నచోట వారికి టిక్కెట్లు ఏవి?

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీల ఎంపికలో మహిళలే కీలకంగా ఉన్నారు. రాష్ట్రంలోని మెజార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే ఈ ఎన్నికల్లో గెలుపోటముల నిర్ణేతలు కానున్నారు. వారు ఇచ్చే తీర్పుతోనే నేతల తలరాత మారనుంది. ఈ విధంగా వివిధ నియోజకవర్గాల్లో మెజార్టీ ఓటర్లు మహిళలే అయినా వాటిల్లో ఇప్పటి వరకూ ఒక్కరు కూడా ఎమ్మెల్యే కాలేకపోవడం చర్చనీయాంశం. మహిళలు అండగా నిలిస్తే వారు బలపరచిన అభ్యర్థులు ఏకంగా 62 శాతం నియోజకవర్గాల్లో గెలిచే అవకాశం ఉంది. అయితే ఈ స్థానాల్లో మహిళా అభ్యర్థులకు టిక్కెట్లు లభించడం లేదని సమాచారం. తెలంగాణలో మొత్తం 119 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలోని 74 నియోజకవర్గాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండి వాటిలో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. అంటే దాదాపు 62 శాతం నియోజకవర్గాల్లో మహిళలు ఏక్కువ శాతం ఏ పార్టీకి ఓటేస్తే వారికే విజయవకాశాలు ఎక్కువ. ఈ విధంగా మహిళా ఓటర్ల సంఖ్య ఇంతగా ప్రభావితం చేసేలా ఉన్నప్పటికీ, ఎన్నికల్లో వారి ప్రతినిధ్యం మాత్రం కనిపించడం లేదు. ఇటీవల తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన ఓటర్లు 3,17,32,727 మంది ఉన్నారు. వీరిలో 1,58,71,493 మంది ఓటర్లు పురుషులు కాగా, 1,58,43,339 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తంగా చూసుకుంటే పురుష, మహిళా ఓటర్ల సంఖ్య దాదాపు సమానం. కీలక నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, రేవంత్‌రెడ్డి తదితరులు పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్ధిపేట్, కొడంగల్ నియోజకవర్గాల్లో సైతం మహిళా ఓటర్లే కీలకం కావడం విశేషం. ఇక ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అందరి దృష్టి ఆకర్షిస్తున్న నియోజకవర్గం పాలేరు. ఇక్కడ పురుషుల కంటే 7,387 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. 1962ల ఎన్నికైన కత్తుల శాంతయ్య మొదలుకుని ఇప్పటి వరకూ మహిళా ఎమ్మెల్యే ఒక్కరు కూడా ఇక్కడ నుండి అసెంబ్లీలో అడుగు పెట్ట లేదు. ఇదే స్థానం నుండి వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎన్నికల బరిలోకి దిగుతున్న ట్లు ప్రకటించి రాజకీయంగా చర్చ రేపారు. అయితే ఏమైందో ఏమో చివరిలో ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. ఇక రాష్ట్రంలోని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాన్ని చూస్తే 1952 నుండి ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటరు జాబితా ప్రకారం మొత్తం 3,15,801 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,51,673 మంది కాగా మహిళలు 1,64,006 మంది ఉన్నారు. ఇక్కడ పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 12,333 మంది ఎక్కువ. ప్రస్తుతం ఖమ్మం నుండి పువ్వాడ అజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఇప్పటి వరకూ అక్కడ ఒక్క మహిళకు కూడా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం దక్క లేదు. అలాగే ఆదిలాబాద్ అసెంబ్లీ స్థానంలో 4,073 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇక్కడ 1,15,835 మంది పురుష ఓట్లు ఉండగా, 1,19,908 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 1952 నుండి దాజి శంకర్‌రావు మొదలుకుని ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న జోగు రామన్న వరకూ ఒక్కరు కూడా మహిళా ఎమ్మెల్యే ఎన్నికవ్వ లేదు. బోథ్ అసెంబ్లీ స్థానం 1962 నుండి ఉనికిలోకి వచ్చింది. ఇక్కడ 5,375 మంది మహిళా ఓటర్లు ఎక్కువ. అయితే ఈ ఆరు దశాబ్దాల్లో ఒక్కరు కూడా మహిళా ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేదు. సిరిసిల్లలో 5,048 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ నియోజకవర్గం ఏర్పడిన 1952 నుండి ఇంత వరకూ ఒక్కరు కూడా మహిళా ఎమ్మెల్యేగా ఎన్నికవ్వ లేదు. మంథని నియోజకవర్గంలో 2,630 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. కానీ ఇక్కడ నుండి కూడా ఎమ్మెల్యేగా మహిళ ఎన్నిక కాబడ లేదు. మానకొండూరు, ధర్మపురి నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ఉన్నాయి. ఇవి 2009లో ఏర్పడ్డాయి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో మహిళలకు ప్రాతిన్యం దక్కలేదు. ఇలా చూస్తే రాష్ట్రంలోని మెజార్టీ నియోజకవర్గాల్లో మహిళా ఓట్లు అధికంగా ఉన్నా మహిళలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది.

## ● 62 శాతం నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల ప్రభావం అత్యధికం

# డిసెంబర్ 7 నుంచి 10 వరకు ఎబివిపి జాతీయ మహాసభలు

## ఢిల్లీలోని డిడిఎ గ్రౌండ్‌లో నిర్వహణ

## రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ అఃల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జాతీయ మహాసభలు డిసెంబర్ 7 నుంచి 10 వరకు జరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చింతకాలయ ఝాన్సీ తెలిపారు. జాతీయ మహాసభలను ఢిల్లీలోని డీడీఏ గ్రాండ్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన 69వ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఝాన్సీ శనివారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రవణ్ బీరాజ్, నేషనల్ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ఛత్రపతి చౌహాన్, సిటీ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థులను ఒక దగ్గరికి చేర్చే థీమ్‌తో మహాసభలను 4 రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏబీవీపీ 75 సంవత్సరాల సందర్భంగా ఈ ఏడాది అమృత్ మహోత్సవాలను నిర్వహించుకుంటుందన్నారు. విద్యారంగ సమస్యలు, జాతీయ అంశాలపై తీర్మానాలను ప్రవేశపెట్టి సమగ్రంగా చర్చించి తీర్మానాలను ఆమోదించనున్నట్టు ఝాన్సీ తెలిపారు.

# తెలంగాణ ప్రజానీకానికి కెసిఆర్, కెటిఆర్ క్షమాపణ చెప్పాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనకు కేంద్రంలో ఒక పదవి ఇవ్వాలని.. తన తనయుడు కేటీఆర్‌ను సీఎంనను చేస్తాను ఆశీర్వదించమని కోరారని మోడీ చెప్పిన మాటలను నారాయణ గుర్తు చేస్తూ.. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడిన విషయాలను బయట పెట్టకూడదు కదా అనుకున్నామని అన్నారు. మోడీ మాట్లాడి వెళ్లిన తరువాత సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆ వ్యాఖ్యలను ఖండించారని చెప్పారు. మంత్రి కేటీఆర్ అయితే ఏకంగా తమకు స్పష్టమైన మెజారిటీ ఉందని.. తాము మోడీని అడగాల్సిన అవసరం ఏముందని బీరాలు పలికారని అన్నారు. కానీ ఇపుడు ఇండియా టుడే కథనం ప్రకారం సీఎం కేసీఆరే స్వయంగా ప్రధాని మోడీతో అన్న మాటలు వాస్తవమని ఒప్పుకున్నారని అన్నారు. మీరు మోడీ అడిగిన మాట వాస్తవం అయినప్పుడు ప్రజలను ఎందుకు బుకాయించాలని ప్రశ్నించారు. ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఎందుకు ఖండించారని ప్రశ్నించారు. కాబట్టి ఇప్పటికైనా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు.

# డిసెంబర్ 6 నుంచి 14 వరకు యుజిసి నెట్ పరీక్షలు

## వచ్చే నెల 1 నుంచి అడ్మిట్ కార్డులు జారీ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** దేశంలోని యూనివర్సిటీ లతోపాటు డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించడం కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తరపున నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(యూజీసీ-నెట్) పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) విడుదల చేసింది. యూజీసీ నెట్ పరీక్షలను డిసెంబర్ 6 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంంధించి 6, 7, 8, 11, 12, 13, 14 తేదిల్లో నిర్వహించాలని నిర్ణయించారు. రెండు పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో పరీక్షలను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డిసెంబర్ 1 తరువాత నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్, మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్షలకు 10 రోజుల ముందు పరీక్షా కేంద్రాల సెంటర్ల సమాచారాన్ని జారీ చేయనున్నట్టు ఎన్‌టీఏ తెలిపారు. తమ అధికారిక వెబ్‌సైట్లో వివరాలను పొందుపరుస్తామని.. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని వెల్లడించింది. ఈ ఏడాది జులైలో జరిగిన మొదటి ఎడిషన్‌లో 83 సబ్జెక్టులకు దేశవ్యాప్తంగా 181 పట్టణాల్లో యూజీసీ నెట్ పరీక్ష నిర్వహించారు. ఇపుడు డిసెంబర్‌లో నిర్వహించేది రెండో ఎడిషన్ పరీక్షలు.

# 'రైతుబంధు' ఆపాలని ఫిర్యాదు చేయలేదు

## ఓటమి భయంతో అబద్ధాలు మాట్లాడుతున్న సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్

## టిపిసిసి మాజీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రైతుబంధు ఆపివేయాలని తానెక్కడ ఫిర్యాదు చేయలేదని తెలంగాణ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఓడిపోతామనే భయంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్ హరీష్‌రావు అబద్దాలు ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు ఎక్కడ కూడా రైతుబంధు విషయం మాట్లాడలేదని ఆయన అన్నారు. రైతుబంధు విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అబద్దం అని ఆయన అన్నారు. రైతుబంధు, దళితబంధు, బిసబంధురుణమాఫీ నామినేషన్ ప్రక్రియకు ముందే విడుదల చేయాలని డిమాండ్ చేశామని ఆపాలని కాని పెంచాలని కాని అనలేదని ఆయన తెలిపారు. మా పార్టీ అధికారంలోకి వస్తే రెండులక్షల రూపాయలు ఒక్కసారి రైతులకు రుణమాఫీ చేస్తుందని ఆయన చెప్పారు. వ్యవసాయనికి ఉచితంగా కరెంటు ఇచ్చినది అవిభక్త ఆంధ్ర ప్రదేశ్‌లోనే అది కూడా వైఎస్ఆర్ హయాంలో అనిఆయన గుర్తుచేశారు. బిఆర్ఎస్ ఇపుడు 24గంటలు ఉచిత కరెంటు ఇవ్వడంలేదు. మేం అధికారంలోకి వస్తే ఉచితంగా 24గంటలు కరెంటు ఇస్తాం. మోడి కెసిఆర్ రైతులను మోసం చేశారు. పంటల బీమా అమలు లేని రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే అని ఆయన ఎద్దేవాచేశారు. వరి పంటకు 500బోనస్ ఇస్తాం. లక్షకోట్లు అప్పుతెచ్చి కాళేశ్వరం కడితే ఒక్క ఎకరాకు నీరు అందించండలేదు కాళేశ్వరం అవినీతి వల్ల కుంగింది. కెసిఆర్ ఫ్యామిలీ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే ఓట్లు అడగాలి. రైతు బంధుకు బదులు రైతుభరోసా ఇచ్చి ఎకరాకు 15వేలు ఇస్తామని ఆయన తెలిపారు. రాబోయేది ప్రజాప్రభుత్వం. కెసిఆర్ వలే మోసాలు వుండవు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తా అని చివరివరకు మోసం చేశారని అన్నారు.

# బిజెపి నేత విక్రంగౌడ్ నివాసానికి జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి బాబులాల్ మరాండి బిజెపి నేత విక్రంగౌడ్ నివాసానికి వెళ్లారు. శనివారం విక్రంగౌడ్ నివాసానికి వెళ్లిన ఆయన పలు అంశాలపై చర్చించారు. గోషామహల్ నియోజకవర్గంలో రాజసింగ్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. కష్టపడే వారికి బిజెపిలో గుర్తింపు లభిస్తుందన్నారు. మీలాంటి యువకులు పార్టీకి అవసరం అని విక్రంగౌడ్‌తో మాజీ ముఖ్యమంత్రి అన్నారు. అలక వీడాలని ఖచ్చితంగా పార్టీ విక్రంగౌడ్‌కు తగిన గుర్తింపు ఇస్తుందని తాను గోషామహల్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ముఖేష్‌గౌడ్ గురించి చాలా మంచి విషయాలు విన్నానని, అంతటి పేరు నీకు రావాలని సూచించారు. ఇక్కడ ఎగుంబోయేది బిజెపి జెండా అని, దానికి తాను వంద శాతం కృషి చేస్తానని విక్రంగౌడ్‌కు జార్ఖండ్ మాజీ సిఎం బాబులాల్‌కు హామీఇచ్చారు.

# రేవంత్ హెలికాప్టర్‌కు సాంకేతిక లోపం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో శనివారం సాంకేతిక లోపం తలెత్తింది. దీనితో ఆయన హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాల్సి వచ్చింది.

కామారెడ్డి జిల్లాలో మూడు నియోజకవర్గాలలో ఆయన ప్రసంగించాల్సి వుంది. మొదటి బహిరంగసభ షెడ్యూల్ ప్రకటనకు భిన్నంగా రాత్రి ఏడు గంటలకు ప్రారంభవమైంది. రాజంపేటలో 8గంటలకు సభ జరుగింది. చిన్నమల్లారెడి సభలో తొమ్మిది గంటలకు మాట్లాడారు.

# ఎన్నికలప్పుడే భైంసా గుర్తుకొస్తదా?

## బిజెపిని గెలిపిస్తే నాందేడ్-నిర్మల్-మంచిర్యాలకు రైలుమార్గం

## బహిరంగ సభలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు భైంసా గుర్తుకొస్తదా అని, దొంగ దీక్ష చేసి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాయ మాటలు చెప్పిన సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత తాగుడు, ఊగుడు, పండుడే అనే నైజాంతో ఉన్నాడని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. శనివారం మధ్యాహ్నం ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్‌కు మద్దతుగా భైంసాలో భారీ బహిరంగ సభ ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు ముధోల్ ప్రజలు జన నీరాజనాలు పలికారు. ఎన్నికలప్పుడే కేసీఆర్‌కు భైంసా గుర్తుకొచ్చిందా..? ఇన్ని రోజులు ఎం పీకినవ్ అంటూ కేసీఆర్‌పై విరుచుకుపడ్డారు. లేచిన నుంచి రాత్రి పడుకునే దాకా సీఎంకు ప్రధానిమోడీ, బీజేపీని తిట్టడం అలవాటైపోయిందన్నారు. సోయిలేని కేసీఆర్ ఎం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నాడని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీజేపీ ఏ మతానికి వ్యతిరేకం కాదని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. ఎన్నికలప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ లీడర్లు మజీదులకు వచ్చి అల్లాను మొక్కడం లేదని, రాముడు, మహాలక్ష్మి అమ్మవార్లను మొక్కుతున్నారన్నారు. ఓల్డ్ సిటీని న్యూ సిటీగా మారుస్తామని ప్రకటించామని, ఆ మత పెద్దలు, ముస్లింలు సంతోషిస్తున్నప్పటికీ, ఎంఐఎం వాళ్లే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లోకి తాను వెళ్తే, తాగుబోతు సీఎం కేసీఆర్ పేరు చెప్పాలంటేనే సిగ్గు అనిపిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో దొంగ దీక్ష చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రావద్దన్న మూర్ఖుడని ఎద్దేవ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పక్కనపెడితే ముందుగా ఆ పార్టీలో గెలిచిన వారు బీఆర్ఎస్‌లోకి వెళ్లకుండా గ్యారెంటీ ఇవ్వాలని కాంగ్రెస్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు. ఇక్కడ బీజేపీని గెలిపిస్తే నాందేడ్-నిర్మల్-మంచిర్యాల వరకు రైలుమార్గం కల్పిస్తానని, భైంసాను మహిషాగా మారుస్తామని హామీనిచ్చారు. ముధోల్‌ను దత్తత తీసుకుంటానని ప్రకటించారు. సంక్రాంతి పండుగ వస్తే భైంసాలో జరిగిన అల్లర్లు యాదికి వస్తాయన్నారు. కొన్ని దుష్టశక్తులు నా హిందువుల ఇండ్లను తగలబెట్టి సకినాలపై ఉచ్చాపోసి, బంగారం ఎత్తుకెళ్లాంన్నారు. బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముస్లిం సమాజానికి అప్పీల్ చేస్తున్నా.. ఓట్ల కోసమే మీ వద్దకు వస్తున్నారు.. పోటీలు పెట్టుకుని నమాజ్ పేరుతో మిమ్ముల్ని మోసం చేస్తున్నారు. ఒక్కసారి ఆలోచించండి మోదీ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎక్కడా కూడా అల్లర్లు జరుగలేదు, ఎక్కడ మతకలహాలు జరుగలేదు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మితే మోసపోతారు. హిందూ యువకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. మీరంతా ఓటు బ్యాంకుగా మారండి అని కోరారు. ఇక్కడి నేతలు గజమాలతో సన్మానించారు. సభా ప్రాంగణంలో భారత్ మాతాకీ జై, జై శ్రీరాం, జై భీం, జై సేవాలాల్ నినాదాలు మార్మోగింది. బండి సంజయ్ స్పీచ్ వినేందుకు జనాలు బారికేడ్లు తోసుకుని ముందుకు వచ్చారు.

# కాంగ్రెస్ హయాంలోనే దేశంలో అభివృద్ధి

- కర్ణాటక మంత్రులు ఈశ్వర్ ఖండ్రే, రహీంఖాన్

**జహీరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందన కర్ణాటక రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, పట్టణ అభివృద్ధి శాఖామాత్యులు రహీమ్ ఖాన్‌లు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ, యూపీఏ చైర్మన్ సోనియా గాంధీల హయాంలో కాంగ్రెస్ పార్టీ విద్య, ఉద్యోగ, పారిశ్రామిక, బ్యాంకింగ్ రంగాలలో పురోగతి సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే రైల్వేలు, బ్యాంకింగ్ వ్యవస్థలు మెరుగుపడ్డాయన్నారు. మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ హయాంలోనే ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించింది వాస్తవం కాదా అని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. తెలంగాణను ఇచ్చింది సోనియా గాంధీ కాదా అని బిఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అమలు చేస్తున్న ప్రతి పథకంలో అవినీతి రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రజాక్టులో అవితీని చోటు చేసుకోలేదా అని నిలదీశారు. కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు, లింగాయత్‌లను బిసిలలో చేర్చింది వాస్తవం కాదా అన్నారు. కర్ణాటకలో చేసిన హామి మేరకు 5 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేయడం తథ్యమన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చెరుకు రైతుల సమ్యలు గట్టెక్కేలా చేస్తానని, తనకు ఓ మారు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ వినతి చేశారు. సమావేశంలో కర్ణాటకలోని గుల్బర్గా ఎమ్మెల్యే అల్లం ప్రభు, జహీరాబాద్ మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎంపిపి గిరిధర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, డాక్టర్ గిర్లా శెట్కార్, ఎంజి రాములు యాదవ్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, రామలింగారెడ్డి, మక్సూద్, గుండారెడ్డి, హర్షద్, అశోక్, అప్పారావు, గౌని శివకుమార్, మొగుడంపల్లి ఆశప్ప, బెజుగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కర్ణాటక మంత్రి ఈశ్వర్‌ఖండ్రే



# హలాల్ ఉత్పత్తులపై ఉత్తరప్రదేశ్ సర్కార్ నిషేధం

**లక్నో, నవంబరు 18:** హలాల్ ట్యాగ్ కలిగిన ఉత్పత్తులను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ రోజు నిషేధించింది. ప్రజారోగ్యం దృష్ట్యా హలాల్ సర్టిఫైడ్ వస్తువుల ఉత్పత్తి, నిల్వ, పంపిణీ, అమ్మకాలను తక్షణమే నిషేధిస్తున్నట్లు యూపి ఫుడ్ కమిషనర్ కార్యాలయం ఈ రోజు ఉత్తర్వులను జారీ చేసింది. ఆహార ఉత్పత్తుల హలాల్ ధృవీకరణ అనేది ఒక సమాంతర వ్యవస్థ, ఇది ఆహార పదార్థాల నాణ్యతకు సంబంధించిన గందరగోళాన్ని సృష్టిస్తుందని, ఇది చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ఆమోదయోగ్యం కాదని ఆర్డర్ పేర్కొంది.

అంతకుముందు నకిలీ హలాల్ సర్టిఫికేషన్‌ల ద్వారా అమ్మకాలను పెంచుకోవడానికి ప్రజల మతపరమైన మనోభావాలను దెబ్బతీస్తున్నారని ప్రభుత్వం కొన్ని సంస్థలపై కేసులు నమోదు చేసింది. ఈ చర్యలు తీసుకున్న కొన్ని గంటల్లోనే హలాల్ ఉత్పత్తుల అమ్మకాలను నిషేధించింది. నకిలీ హలాల్ సర్టిఫికెట్లు అందించడం ద్వారా అమ్మకాలు పెంచుకోవడానికి, మతపరమైన మనోభావాలను ఉపయోగించుకున్నందుకు హలాల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై, జమియత్ ఉలామా, ఇ హింద్ హలాల్ ట్రస్ట్ ఢిల్లీ, హలాల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ముంబై, జమియత్ ఉలామా మహారాష్ట్ర తదితర సంస్థలపై యుపి పోలీసులు కేసుల్ని నమోదు చేశారు.

నిర్దిష్ట మతానికి చెందిన వినియోగదారుల్ని టార్గెట్ చేసుకుని అమ్మకాలు పెంచుకునేందుకు హలాల్ సర్టిఫికేషన్ వాడుతున్నట్లు యుపి గవర్నమెంట్ పేర్కొంది. ఈ కంపెనీలు ఆర్థిక ప్రయోజనాల కోసం వివిధ కంపెనీలకు నకిలీ హలాల్ సర్టిఫికెట్‌లను జారీ చేశాయని, సామాజిక విద్వేషాన్ని పెంచడమే కాకుండా ప్రజల నమ్మకాన్ని కూడా ఉల్లంఘిస్తున్నాయని ఆ ప్రకటన పేర్కొంది.

# ఆధికారికంగా విమోచన దినోత్సవం

- అయోధ్య రాముని ఉచిత దర్శనం కల్పిస్తాం
- ఎంజిఎంకు వెయ్యి కోట్ల నిధులిస్తాం
- వరంగల్ బిజెపి బహిరంగ సభలో కేంద్రమంత్రి అమిత్‌షా



శనివారం వరంగల్‌లోని విజయ సంకల్ప భారీ బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్‌షా తదితరులు

**ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:** శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా 4 గంటలకు వరంగల్‌కు చేరుకున్న కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా వరంగల్‌లోని విజయ సంకల్ప భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత్‌మాతకి జై అంటూ అమిత్‌షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. వరంగల్ కాకతీయుల రాజుల సామ్రాజ్యానికి కొలువైన వరంగల్ ప్రజలకు నమస్కరించి వరంగల్‌లో ప్రసిద్ధి మందిరాలు కలిగి వారసత్వ సంపద కలిగిన ఓరుగల్లు పోరుబిడ్డలకు నమస్కారాలు అన్నారు. మీ ఓటు భారతదేశం, తెలంగాణ భవిష్యత్‌పై ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతికి పరాకాష్టగా మార్చారు. మిషన్ భగీరథ, మియాపూర్ భూమిలో కుంబకోనం, కాళేశ్వరం ప్రాజెక్టు కుంబకోనం, మధ్యానికి ఎరులై రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పారిస్తుందన్నారు. మిషన్ కాకతీయలో 22వేల కోట్ల కుంబకోణం చేశారు. వారం రోజులు అయినా లెక్క తేలని కుంబకోణాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. సర్దార్ పటేల్ పోరాటంతోనే నిజాం నిరంకుశ పాలన నుండి భారతదేశం విముక్తి పొందింది. విమోచన దినోత్సవాన్ని గౌరవించడం లేదని విమర్శించారు. అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17నే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఓబీసీలలో కలుపుతామన్నారు. భద్రాచలం మండలంలో వస్త్రాలను సమర్పించడం విస్మరించి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి, కారు స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లో ఉందన్నారు. యువకులకు తీరని అన్యాయం చేసి టిఎస్‌పీఎస్ పేపర్ లీకేజి చేసిన బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. లీకేజీతో యువత ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని విస్మరించారు. బిజెపికి అవకాశం ఇస్తే ఈ ఐదేండ్లలో రెండున్నర లక్షల ఉద్యోగాలు, యువతకు ఇస్తామన్నారు. ప్రవళిక, రహమత్ ప్రభుత్వం వల్లనే ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే దోపిడి దొంగల సొమ్మును కక్కించి ప్రభుత్వ ఖజానాకు మళ్లించి ప్రజలకు అందజేస్తామన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు అనేక నిధులు సమకూర్చిన కేంద్రంపై నిందలు మోపడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరికాదన్నారు. రాహుల్‌బాబా అండ్ కంపెని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పదేండ్లలో రెండులక్షల కోట్లు ఇచ్చింది. బిజెపి తెలంగాణకు రెండున్నర లక్షల కోట్లు ఇచ్చిన ఘనత మనదే అన్నారు. ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటి, రోడ్లు, హైవే, మెట్రో, వందేభారత్ ట్రేను నరేంద్రమోడి సర్కారు ఇచ్చిందన్నారు. వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రిని బిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందన్నారు. ఎంజిఎంకు ఒక్కపైస కూడా ఖర్చుపెట్టలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెయ్యి కోట్లతో ఎంజిఎంను అభివృద్ధి చేస్తామన్నారు. అయోధ్యలో రామ మందిరం కావాలా వద్దా అని ప్రజలను అడిగారు. కాంగ్రెస్ పార్టీ రామమందిరం కట్టకుండా 70 ఏండ్లుగా అడ్డుకుందన్నారు. వచ్చే జనవరి 22న రాముని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నామని తెలిపారు. అయోధ్యరామ దర్శనానికి ఉచిత దర్శనం కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని దీమా వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని హామీద్‌షా వరంగల్ భారీ బహిరంగ సభలో ఆయన ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా విజయశాంతి

## 15 మంది కన్వీనర్లు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** విజయశాంతికి కీలకపదవి కాంగ్రెస్ అదిష్టానం కట్టబెట్టింది. ప్రచారకమిటీ చీఫ్ కోఆర్డినేటర్ గా ఏఐసిసి ఆమెను నియమించింది. తెలంగాణలో అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది.తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటి ప్లానింగ్ కమిటీలను నియమించింది. ప్రచారకమిటీ, ప్లానింగ్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా విజయశాంతిని నియించింది. శుక్రవారం లేడిఅమితాబ్ విజయశాంతి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. విజయశాంతి సార్థ్యంలో 15మంది సీనియర్ నేతలు కన్వీనర్‌లుగా పనిచేస్తారు. మల్లురవి, కోదండరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, సమరసింహారెడ్డి, పుష్పలీల, అనిల్,రాములు నాయక్, పిట్లనాగేశ్వరావు, ఒబేదుల్లాకోత్వాల్, రమేష్ ముదిరాజ్ పారిజాతరెడ్డి, సిద్వేశ్వర్, రామ్మూర్తినాయక్, ఇబ్రహిం,దీపక్‌జన్ ఈ కమిటీల్లో కన్వీర్‌లుగా వున్నారు. మహేశ్వరం టికెట్టు ఆశించి భంగపడిన పారిజాతరెడ్డికి చోటు లభించింది.

# సరిహద్దులు దాటుతున్న ఎన్నికల ప్రచారం

- త్రిముఖ, చతుర్ముఖ పోటీలో ప్రతి ఓటుకు పెరిగిన విలువ
- పొరుగు రాష్ట్రాల్లో నివసిస్తున్న ఓటర్లను రప్పించడానికి ఏర్పాట్లు
- ఓటర్ల ఉన్న చోటనే ఆత్మీయ సమావేశాలు, విందుల సందడి
- వలస ఓటర్ల రాకతో వచ్చేవారంలో సందడిగా మారనున్న గ్రామాలు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారం రాష్ట్ర సరిహద్దులను దాటి నిర్వహిస్తున్నారు. తెలంగాణ నుంచి పొట్టచేతపట్టుకొని ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్ళిన ఓటరును ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు ఎన్నికల బరిలో నిలిచిన నాయకులు. తెలంగాణ వలస జీవులు అధికంగా ఇతర రాష్ట్రాలలో గత వారం రోజులుగా ఆత్మీయ సమ్మేళనాలు ఊపందుకొన్నాయి. ఓటర్లు ఉన్న చోటనే విందుల సందడి నెలకొంది. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ పార్టీలు ఢీ అంటే ఢీ గా తలపడుతున్నాయి. అధికార బిఆర్ఎస్ పాలన పట్ల తెలంగాణ ప్రజలు పూర్తిగా అసంతృప్తి లేదు అట్లా అని పూర్తిగా సంతృప్తిలేదు. దీనితో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ చేతికి అధికారం అందిఅందనట్లు దోబుచులాడుతోంది. మరోపైపు బిజెపి నిన్నటి ఓటర్లపై ప్రభావం పెద్దగా చూపదని అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఉదాసీనంగా వున్నాయి. మాదిగ విశ్వరూపం సభతో సామాజిక ఇంజనీరింగ్ ఆ పార్టీ మొదలు పెట్టడంతో ఇక ప్రధాన పార్టీలు ప్రతి ఓటును ఒడిసి పట్టాలని గట్టి నిర్ణయంకు వచ్చాయి. బహుముఖ పోటీ తెలంగాణ శాసనసభ ఎన్నికలకు వేదికగా మారింది. దీనితో తెలంగాణ జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళిన ఓటరుపై దృష్టిని సారించడం అనివార్యమైంది. తెలంగాణలో చాలా చోట్ల త్రిముఖపోటీ, మరికొన్ని చోట్ల చతుర్ముఖ పోటీ వుంది.గెలుపోటములు వందల ఓట్లతోనే తారుమారు అయ్యే అవకాశాలు కూడావున్నాయి. దీనితో మహారాష్ట్రలోని ముంబాయి పూనే సోలాపూర్, బివాండి వలసవెళ్ళిన కార్మికులను ఓటింగ్ కోసం స్వస్థలాలకు తరించేందుకు సన్నాహాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మొదట అక్కడ కులాల వారిగా సంఘాల వారిగా ఆత్మీయసమ్మేళనాలు మొదలు పెట్టారు. ఆదివారం సెలవు రోజులు కావడంతో ప్రత్యేకంగా ఫంక్షన్‌హాల్ కమ్యూనిటీహాల్స్ అద్దెకు తీసుకొని ఎవరు స్వస్థలాలకు వస్తారో ఎవరికి ఓటు హక్కు వుందో వివరించి వారి సమ్మతి తీసుకొనే ప్రయత్నాలు అక్కడ చేపడుతున్నట్లు తెలిసింది. అదే విధంగా గుజరాత్‌లోని సురత్,కర్నాటకలోని రాయచూర్,బెంగూళూర్‌కు వలసవెళ్ళినవారిని కూడా గుర్తించి అక్కడ ఆత్మీయసమ్మేళనాల ఓటింగ్ కోసం తరలివచ్చేందుకు సన్నాహక కార్యాక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్,వరంగల్,నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల నుంచి మహారాష్ట్రా,గుజరాత్ రాష్ట్రాలకు వలసవెళ్ళిన కార్మికులను స్వస్థలాలకు తరలిస్తున్నారు. వలసవెళ్ళిన కార్మికులు రేషన్ కార్డు కోసమో లేదా ఇతర అవసరాల కోసమో వారి ఓటుహక్కును స్వస్థలాలలోనే ఉంచుకుంటారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నుంచి సూరత్ బివాండి వలస వెళ్ళి కార్మికులకు ఓ పార్టీ నాయకుడి అనుయాయులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన ఓ పార్టీకి చెందిన నాయకుడి అనుయాయులు పూనేలో ఆత్మీసమ్మేళనం ఏర్పాటు చేశారు. అక్కడ ఆయా అభ్యర్థులకు ఓటు వేసేందుకు ప్రచారం నిర్వహించి వారిని స్వస్థలాలకు తరలించడం ఆయా పనిదినాల్లో వేతనం భర్తీ చేయడం వంటి హామీలు కూడా ఇస్తున్నారు.

**రానుపోను ఉచిత ప్రయాణ వసతి**

సిరిసిల్ల,నారాయణపేట,గద్వాల, ఆర్మూర్, గంగాధర,వరంగల్ గిరిమాజ్‌పేట, జనగామా, పరకాల,జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి, సిరికొండ, బాల్కొండ, బాసర, ఊట్నూరు, తదితర పాంత్రాల్లోని వసలకార్మికులకు రాను పోను ఉచిత బస్సు వసతి కల్పిస్తున్నారు. స్థానికంగా వారి బంధువులతో ఓటువేసేందుకు రావాలని ఈ మిషాతో అందరం వారం పాటు కలిసి ఉండొచ్చని సెంటిమెంట్‌ను కూడా కలిపి వారిపై ఒత్తిడి పెంచుతున్నారు. కుటుంబం మొత్తం ఉచితంగా స్వస్థలాలకు వచ్చి పోయే వసతి వుండటంతో వారు కూడా ఓటేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హారీశ దూషణలపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు కాంగ్రెస్ పార్టీపై బహిరంగ సభలో చేస్తున్న దూషణలపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ తెలిపారు.

గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హరీష్‌రావు కాంగ్రెస్ మేనిఫెస్టోను 420 అని నిందించారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ పరకాలలో కాంగ్రెస్‌ను దోకేబాజీ పార్టీఅనినిందించారని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఒక పార్టీపై ఇలా అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన అన్నారు.

ఆపార్టీ నాయకులు ఇప్పటికైనా తమ మాటలకు సమాధానం చేప్పుకోవాలని ఇలాంటి మాటలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ఆయన కోరారు. సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడినారు. చిదంబరం మాటలను కూడా వక్రీకరించారు అని ఆయన ఆరోపించారు.

# భారత్ మిలటరీ మాల్దీవుల నుంచి విత్‌డ్రా చేసుకోవాలి

## కొత్త అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జూ



**మాలె, నవంబరు 18:** మాల్దీవులకు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జూ ప్రమాణ స్వీకారం చేసిన ఒకరోజు తర్వాత మాల్దీవుల్లో భారత మిలిటరీ ఉనికి ఉపసంహరించుకోవాలని కోరింది. అంతకు ముందు రోజు ప్రమాణ స్వీకారానికి భారత్ తరఫున మాల్దీవులు వెళ్లిన కేంద్రమంత్రి కిరణ్‌రిజిజును కలిసినప్పుడు, ముయిజ్జూ అధికారికంగా ఈ అభ్యర్థన చేసినట్లు తెలిసింది.

మాల్దీవుల నుంచి భారత్ మిలిటరీని వెళ్లగొడతామని, ఎన్నికల ముందు ముయిజ్జూ అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాన హామీల్లో ఒకటైన దీన్ని వెంటనే అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ప్రమాణస్వీకారానికి ముందు కొన్ని సందర్భాల్లో ఇదే విషయాన్ని ఆ దేశ అధ్యక్షుడు స్పష్టం చేశారు.

అయితే భారత మిలిటరీ స్థానాన్ని, చైనా కానీ ఇతర దేశాల మిలిటరీలతో భర్తీ చేయమని హామీ ఇచ్చారు.

తాము భారత్, చైనాతో పాటు అన్ని దేశాలతో సంబంధాలను కోరుకుంటు న్నామని, మాది చిన్న దేశమని ఎవరితో విద్వేషం పెంచుకోమని ఓ ఇంటర్వ్యూలో ముయిజ్జూ చెప్పారు. భారత్ పేరును ప్రస్తావించకుండా మాల్దీవుల్లో విదేశీ సైనిక సిబ్బంది ఉండదని, మా భద్రత విషయానికి వస్తే నేను రెడ్ లైన్ గీశాను, మాల్దీవులు కూడా ఇతర దేశాల పరిధిని గౌరవిస్తుందని చెప్పినట్లు పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

హిందూ మహాసముద్రంలో భౌగోళికంగా వ్యూహాత్మక ప్రాంతంలో ఉన్న మాల్దీవులు ఇండియాకు చాలా కీలకం. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా ఆధిక్యతను అడ్డుకోవాలంటే మాల్దీవులు చాలా అవసరం. అయితే గత మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ భారత్‌కి సన్నిహితంగా ఉండేవారు. అయితే ఇప్పుడు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు చైనాకు అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందని అంతర్జాతీయ సంబంధాల నిపుణులు చెబుతున్నారు.

# నాంపల్లి అగ్నిప్రమాదం..

## భవన యజమానికి 14 రోజుల రిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** నాంపల్లి బజార్ ఘాట్ అగ్ని ప్రమాద ఘటనలో భవన యజమానిని నాంపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. రమేశ్ జైస్వాల్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. నవంబర్ 13వ తేదీన నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. నాలుగు అంతస్తుల అపార్ట్‌మెంట్ లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండటంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయి. అదే సమయంలో అక్కడ డీజిల్,కెమెకల్ డ్రమ్ములు ఉండటం, వాటికి మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది.

ఈ ప్రమాదంలో దాదాపు 10 మంది చనిపోయారు. నాంపల్లి బజార్‌ఘాట్ అగ్ని ప్రమాద ఘటనపై నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదయ్యాయి. క్రైమ్ నెంబర్ 347/24 అండర్ సెక్షన్ 304 పార్ట్ ఐపిసి సెక్షన్లు 285,286(పేలుడు పదార్థాలతో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం) ప్రకారంతో పాటు ఇండియన్ ఎక్స్‌ప్లోజీవ్స్ యాక్ట్ సెక్షన్ 9 క్లాజ్ బి ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏరోనాటికల్ సొసైటీ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' ఏరోస్పేస్ అండ్ ఏవియేషన్ ఇన్ 2047' అంతర్జాతీయ సదస్సు న్యూఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ప్రారంభమైంది. నవంబర్ 18,19 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ దేశంలో ఏరోస్పేస్ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తూ 75 యేళ్లు పూర్తి చేసుకున్నందుకు ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాను ఎఐఎస్‌ఐని అభినందించారు. అనంతరం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, వివిధ పరిశ్రమల ఉత్పత్తులను సందర్శించి స్టార్టప్‌లతో స్టార్టప్‌లతో సంభాషించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకుపోతోందని, సైన్స్‌లో భారతీయ మహిళల పాత్ర పెరుగుతోందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్రసింగ్ పేర్కొన్నారు. రక్షణ, టూరిజం శాఖ సహాయ మంత్రి అజయ్‌భట్ మాట్లాడుతూ రక్షణ రంగంలో దేశం సాధించిన విజయాలు, భారత ప్రభుత్వం విధాన సంస్కరణలు, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత దిశగా డిఆర్‌డివో చేస్తున్న కృషిని అభినందించారు.

ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, డిఆర్‌డివో చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి అతిథులను స్వాగతిస్తూ అధునాతన సామర్థ్యాల సాధనతో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి అన్ని పరిశోధన, విద్యాసంస్థలు, పరిశ్రమల కృషిని సమన్వయం చేయడంలో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా పాత్ర గురించి వివరించారు. అలాగే ఇస్రో చైర్మన్ సోమనాథ్, సిఎస్ఐఆర్‌డిజి డాక్టర్ కలైసెల్వి, డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ డాక్టర్ కామత్, ఎయిర్ మార్షల్ ఎపి సింగ్, వైస్ చీఫ్ ఆఫ్‌ఎయిర్‌ఫోర్స్, హాల్ చైర్మన్ అనంతకృష్ణన్, పౌర విమానయాన శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు పీయూష్, టాటా సన్స్ ప్రెసిడెంట్ బన్మాలి అగర్వాల్, యుఎస్‌ఎ జనరల్ అటామిక్స్ సిఇవో డాక్టర్ వివేక్ లాల్ తదితరులు ప్రసంగించారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు, నీతి అయోగ్ సభ్యులు, భారత ప్రభుత్వ కార్యదర్శులు, వివిధ సంస్థల అధిపతులు, అంతర్జాతీయ నిపుణులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 1,500 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 200 పరిశ్రమలు, ఎస్ఎంఇలు, 75 పైగా స్టార్టప్‌లు ఎగ్జిబిషన్‌లో తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి.

# సీ విజిల్ యాప్ ద్వారా 5,183 ఫిర్యాదులు

## ఎన్నికల సంఘం వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రెండో రాండమైజేషన్ ప్రారంభమైంది. 78 నియోజకవర్గాల్లో బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. మిగిలిన 41 నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున అక్కడ అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరమయ్యాయి. అదనపు బ్యాలెట్ యూనిట్లు ఇప్పటికే జిల్లాలకు చేరాయి. వాటి ఫస్ట్ లెవెల్ చెక్ 22లోగా పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. సువిధ పోర్టల్ ద్వారా పార్టీలు,అభ్యర్థులకు ఇప్పటి వరకు 22,254 అనుమతులు ఇచ్చారు. సీవిజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 5,183 ఫిర్యాదులు,1950 హెల్ప్‌లైన్‌కు 1987 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నేషనల్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సర్వీస్‌కు 20,670 ఫిర్యాదులు వస్తే అందులో 20,302 పరిష్కరించారు. జిల్లాల కాల్ సెంటర్లకు 4673 ఫిర్యాదులు రాగా.... అందులో 4,543 పరిష్కరించారు. ఎన్నికల తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.603 కోట్ల విలువైన నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు రూ.214 కోట్లు కాగా... బంగారు ఆభరణాల విలువ రూ.179 కోట్లుగా ఉంది. రూ.96 కోట్ల విలువైన మద్యం, రూ.34 కోట్ల విలువైన డ్రగ్స్, రూ.78 కోట్ల విలువైన ఇతర వస్తువులు పట్టుబడ్డాయి.

# కెసిఆర్‌కు ఓటువేస్తే పాముకు పాలు పోసినట్లే

## గల్ఫ్ కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తాం

## కామారెడ్డి నియోజకవర్గ బహిరంగ సభల్లో రేవంత్



శనివారం కామారెడ్డిలోని రాజంపేటలో ఎన్నికల ర్యాలీలో ఆభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(రాజంపేట), నవంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానన్న కెసిఆర్ వీధికుక్కలా మారిండు ఆయన కొడుకు ఒక పిచ్చికుక్కగా అయిండు అని టిపిసిసి అధ్యక్షుడు కామారెడ్డి అభ్యర్థి రేవంత్‌రెడ్డి విమర్శించారు. శనివారం కామారెడ్డి నియోజక వర్గంలోని రాజంపేట, బిక్కనూర్, చిన్నమల్లారెడ్డిలో ఆయన బహిరంగ సభలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి భవిష్యత్‌నే కాదు తెలంగాణ భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి అని ఆయన అన్నారు. గల్ఫ్‌కార్మికులు, బీడి కార్మికుల సంక్షేమం కోసం కృషిచేస్తానని ఆయన హామి ఇచ్చారు. పదేళ్ళుగా గల్ఫ్‌కార్మికులను ఆదుకొనేందుకు ఈ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. గల్ఫ్‌కార్మికుల సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

ప్రభుత్వశాఖలో ఉన్న ఉద్యోగ ఖాళీలను కెసిఆర్ భర్తీచేయలేదు. నిరుద్యోగ సమస్య తీర్చలేదు. రైతుల భూములను మింగేందుకు కెసిఆర్ కామారెడ్డి వచ్చిండు. మనభూములు మనచేతిలో వుండాలంటే కెసిఆర్‌ను బండకేసి కొట్టాలి. కెసిఆర్ నాగుపాములాంటి వాడు ఆయనకు ఓటువేయడమంటే పాముకు పాలు పోసి పెంచడమే కెసిఆర్ కాలనాగుపాము అని గుర్తుపెట్టుకోండని ఆయన హెచ్చరించారు. రైతుల భూములు కాపాడేందుకు నేను కామారెడ్డిలో పోటీ చేస్తున్నాను. మీ కోసం కొట్లాడుతా గుంటభూమి గుంజుకోను కంచెవేసి కాపాడు తాను ఓటుకు పదివేలు ఇచ్చి కెసిఆర్ గెలు వాలని చూస్తుండు అని ఆయన అన్నారు. కామారెడ్డిలో 200కోట్లు పెట్టి 2000 కోట్లు గుంజుకోవాలని చూస్తుండు. తెలంగాణను దోచుకున్నదొంగ కెసిఆర్ అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం. ఇల్లుకట్టుకోవడానికి ఐదులక్షల రూపాయలు ఇస్తాం. కెసిఆర్ ఇచ్చే పెన్షన్ రెండువేలే కాని కెసిఆర్‌ను బొందపెడితే నాలుగువేలు ఇస్తాం అని ఆయన అన్నారు. రైతుకూలికి 12వేలు ఏటా ఇస్తాం. రైతులకు రైతుకూలీలకు ప్రతి ఏటా ఎకరాకు 15వేల రూపాయలు అందిస్తాం అని చెప్పారు.

# ఎఐసిసి ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి వేణుగోపాల్‌తో విజయశాంతి భేటీ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఎఐసిసి ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి కెసి వేణుగోపాల్‌తో శనివారం విజయశాంతి సమావేశమయ్యారు. ఆమెను తెలంగాణ ప్రచార ప్లానింగ్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా నియమిస్తున్నట్లు ఈ సందర్భంగా వేణుగోపాల్ తెలిపారు. విజయశాంతి కాంగ్రెస్‌లో చేరడాన్ని టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వాగతించారు. విజయశాంతి రాకతో బలం పెరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె ఉధృతంగా పాల్గొన్నారని ఉత్తమ్ కితాబు ఇచ్చారు. సమాజానికి ఉప యోగపడే ఎన్నో సినిమాల్లో నటించారని ఆయన అన్నారు.

# ఎన్టీఆర్ స్మారక నాణెం... రికార్డు స్థాయిలో అమ్మకాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రూ.100 నాణేన్ని విడుదల చేసిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లో తయారైన ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాలు రికార్డు సృష్టించాయి. మార్కెట్‌లోకి విడుదలైన రెండున్నర నెలల్లో 25వేల నాణేలు అమ్ముడయ్యాయి. దేశంలోనే ఇది సరికొత్త రికార్డు అని హైదరాబాద్‌లోని ప్రభుత్వ నాణేల ముద్రణ కేంద్రం(ఇండియా గవర్నమెంట్ మింట్) చీఫ్ జనరల్ మేనేజర్ వీఎన్ఆర్ నాయుడు వెల్లడించారు.

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలించడం ఆగడం లేదు. జంట నగరాలు, శివార్లలో పలు ప్రాంతాలలో కొందరు రేషన్ బియ్యం స్మగ్లర్లు స్థానికంగా ఏజెంట్లను నియమించుకుని స్థానికుల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొంటూ దానిని ఇతర రాష్ట్రాలకు తరలించి అక్కడ ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్‌కు ఇద్దరు స్మగ్లర్లు పట్టుబడగా వారి వద్ద నుంచి రెండు వేల కిలోల రేషన్ బియ్యాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి నికితా పంత్ మీడియాకు వెల్లడించారు.

ముషీరాబాద్‌కు చెందిన మహమ్మద్ సలావుద్దీన్ (27) ఓ చిరు వ్యాపారి. చాలా కాలంగా ఇతను రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఇతనికి ఆయా ప్రాంతాలలో నమ్మకమైన ఏజెంట్లు వున్నారు. వారు మురికివాడలతో పాటు బస్తీలలో తిరుగుతూ స్థానికుల నుంచి పది రూపాయలకు కిలో రేషన్ బియ్యాన్ని కొంటారు. అనంతరం ఈ బియ్యాన్ని రాజేంద్రనగర్‌లోని ఓ గోదాములో నిలువ వు ంచి, అక్కడ గోనే సంచుల్లో 50 కిలోల నుంచి వంద కిలోల వరకు నింపి మహారాష్ట్ర సహా ఇతర ప్రాంతాలకు 30 నుంచి 35 రూపాయలకు అమ్ముతుంటారు. ఈ రాకెట్‌లో సలావుద్దీన్‌కు తోడుగా మరికొందరున్నారు.

శుక్రవారం నాడు సలావుద్దీన్ తనకు నమ్మకంగా వున్న ముషీరాబాద్‌కు చెందిన డ్రైవర్ రుక్ముద్దీన్‌తో పాటు ఒక వా హనంలో రెండు వేల కిలోల రేషన్ బియ్యాన్ని ముషీరాబాద్ నుంచి రాజేంద్రనగర్‌కు తరలిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. పట్టుబడ్డ నిందితులను, రేషన్ బియ్యాని తదుపరి విచారణ నిమిత్తం చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు.

# ప్రణీత్ గ్రూప్ ఇక్సోరా గ్రాండ్ లాంచ్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రణీత్ గ్రూప్ ద్వారా హైదరాబాద్‌లోని జెఎన్‌టియు ప్రాంతంలో విలాసవంతమైన ఇక్సోరా ప్రాజెక్టు గ్రాండ్ లాంచ్ జరిగింది. రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా ఉన్న ప్రణీత్ గ్రూప్ నుండి హైటెక్స్ ఎగ్జిబిష్ సెంటర్‌లో ఈ ప్రాజెక్టు లాంచ్ జరిగినట్లు ఆ సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.




ఇందులో ప్రణీత్ గ్రూప్ ఎండి నరేంద్రకుమార్ కామరాజు, డైరక్టర్లు దినేష్‌రెడ్డి, ఆదిత్య కామరాజు, నర్సి రెడ్డి, సందీప్‌రావు వంటి ప్రముఖులు పాల్గొన్నారు. జెఎన్‌టియు నడిబొడ్డున 8.31 ఎకరాల విస్తీర్ణంలో విలాసవంతమైన రెసిడెన్షియల్ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు వెల్లడించింది. ఇక్సోరా 1305 నుండి 3130 చదరపు అడుగుల వరకూ ఎంపికతో 1504 అధునక నివాసాలను కలిగి ఉన్న ఎత్తైన టవర్‌లను చాలా సూక్ష్మంగా రూపొందించినట్లు పేర్కొంది. వాస్తుకు అనుగుణంగా కాలుష్య రహిత వాతావరణంలో ప్రాజెక్ట్‌లో 2, 2.5,3, 3.5 బెడ్‌రూమ్, హాల్, కిచెన్‌లు ఉన్నాయిన తెలిపింది. ఆట స్థలం, స్విమ్మింగ్ పూల్, యాంఫీథియోటర్, పెట్ పార్క్, ఇండోర్, అవుట్‌డోర్ సౌకర్యాలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయతకు మారుపేరుగా ప్రణీత్ రియల్ ఎస్టేట్ కొననసాగుతోందని వెల్లడించింది.

# రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల వరుస ఫ్లాగ్‌మార్చ్‌లు

## సమస్యాత్మక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పెరిగిన పహారా

## రౌడీషీటర్లు, నేరగాళ్లకు మొదలైన కౌన్సెలింగ్, బైండోవర్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో పోలీసు శాఖ వరుస ఫ్లాగ్ మార్చ్‌లతో ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేబట్టసాగింది. ఎన్నికల వేళ సున్నిత, అతి సున్నిత ప్రాంతాలతో పాటు సమస్యాత్మక ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు పోలీసులకు ప్రతీసారి సవాల్‌గా నిలుస్తున్న నేపథ్యంలో ఈసారి ఇటువంటి ప్రదేశాలలో ఇబ్బందులు లేకుండా వుండేందుకు పారా మిలటరీ బలగాలతో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడంతో పాటు అక్కడ పహారా పెంచి ప్రజల్లో ధైర్యం నింపసాగారు. మరోవైపు ఎన్నికల సమయంలో రౌడీలు, నేరగాళ్లు తోక జాడించ కుండా వుండేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బైండోవర్ చేయడం మొదలుపెట్టారు.

ఎన్నికల వేళ పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. స్థానిక పోలీసులతో పాటు బందోబస్తు కోసం వచ్చిన కేంద్ర బలగాలు ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొనడం ఆనవాయిగా వస్తోంది. ఈ ఆనవాయితీ ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రస్తుటంగా కనిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా మూడు వారాల సమయం మాత్రమే వుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు రాకుండా వుండేందుకు పోలీసులు ముందస్తుగా అనేక చర్యలు చేబట్టారు. ఇందు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులుగా కొనసాతుతున్న ఫ్లాగ్ మార్చ్‌లు. ప్రతీ జిల్లాలలో సున్నిత, అతి సున్నిత ప్రాంతాలతో పాటు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని పాతబస్తీతో పాటు పశ్చిమ మండలంలో ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఫ్లాగ్ మార్చ్‌ల వల్ల పోలీసులు ఆయా ప్రాంతాల ప్రజలతో మమేకం అవుతూ నేరగాళ్లు, రౌడీలు, అసాంఘీక చర్యలకు పాల్పడే వారి



హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న పోలీసులు

గురించి సమాచారం సేకరించసాగారు. ఎన్నికల వేళ గొడవలు జ రిగేందుకు ఆస్కారం వున్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం ఫ్లాగ్ మార్చ్ లక్ష్యం.

ఫ్లాగ్ మార్చ్‌లో పదుల సంఖ్యలో పోలీసులతో పాటు పై అధికారులు కూడా పాల్గొంటూ ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఫ్లాగ్ మార్చ్‌లు ఎక్కువగా ఫ్లాగ్ మార్చ్‌ల లో పాల్గొంటున్న పోలీసులు గల్లీలతో పాటు గొడవలకు ఆస్కారం వున్న ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో ఇక్కడ ఏర్పాటవుతున్న పోలింగ్ కేంద్రాలను సైతం పరిశీలించసాగారు. ట్రై కమిషనరేట్లలో నిత్యం కొన్ని బస్తీలలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం గమనార్హం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ ఇది కొనసాగుతోంది.

### రౌడీషీటర్లు, నేరగాళ్లకు మొదలైన కౌన్సెలింగ్, బైండోవర్

ఇదిలా వుండగా రాష్ట్రంలో ఎన్నికలవేళ శాంతిభద్రతలు సవ్యంగా వుండేం దుకు ఓవైపు ఫ్లాగ్ మార్చ్‌లు కొనసాగుతుండగా ఇంకోవైపు రౌడీషీటర్లు, నేరగాళ్లు, మాజీ నేరగాళ్లు తోక జాడించకుండా వుండేందుకు పోలీసులు కౌన్సిలింగ్, బైండోవర్లు మొదలు పెట్టారు. పోలీసు స్టేషన్ల వారిగా ఇప్ప టికే రౌడీషీటర్లతోపాటు నేరగాళ్లు, మాజీ నేరగాళ్లను స్టేషన్లకు పిలిపించి ఎన్నికల సమయంలో బుద్ధిగా మసలుకోవాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చ రించడం మొదలు పెట్టారు. ఇందులో కొందరు రౌడీలు, నేరగాళ్లు, మాజీ నేరగాళ్లను నిబంధనల మేరకు ఆయా ప్రాంతాలలోని తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయించి వారి బంధువుల హామీ మీదట విడుదల చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రౌడీలతో పాటు నేరగాళ్లు, మాజీ నేరగాళ్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం, బైండోవర్ చేయడం సాధారణ విషయమే అయినా ఈసారి జరిగే ఎన్నికలు హోరాహోరిగా సాగే వీలుం డడంతో వీరంతా ఏ పార్టీ తరపునా చట్ట వ్యతి రేకమైన చర్యలకు పాల్పడకుండా వుండేం దుకు పోలీసులు తమవంతు ప్రయత్నాలు చేయసాగారు. మరోవైపు ఆయా రాజకీయ పార్టీలలో చురుకుగా పనిచేస్తూ పోలీసు రికార్డుల్లో నేరచరిత్ర కలిగిన వారి పైనా పోలీసులు నిఘా వుంచారు. వీరంతా గతంలో భుకబ్జాలతోపాటు ప్రత్యర్థులపై దాడులకు దిగడం, ఎన్నికలవేళ నేరాలకు దిగిన ఉదంతాలున్నాయి.

# పిఎం మోడీ, సిఎం కెసిఆర్ ఒక్కటే

- అవినీతిపరుడైన కెసిఆర్‌పై చర్యలు ఎందుకు లేవు?
- అసైన్డ్ భూములు ఆక్రమించిన బిజెపి నేతపై కేసులు ఏమయ్యాయి?
- సంజయ్‌ను మార్చి పార్టీని భూస్థాపితం చేశారు
- ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇద్దరు ఒక్కటేనని కాంగ్రెస్ ప్రచారకమిటీ చీఫ్ కోఆర్డినేటర్ కన్వీనర్ విజయశాంతి ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాటాడుతూ అమిత్‌షా, జెపి నడ్డా, నరేంద్రమోడీ అందరూ కెసిఆర్ అవినీతిపరుడంటూ స్టేట్ మెంట్లు ఇస్తారు.. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని విజయశాంతి ప్రశ్నించారు. ఎటిఎం, కుటుంబపాలన, కెసిఆర్ దొంగ, అవినీతిని బయటికి తీసి లోపలేస్తామని చెబుతూ నెలలు గడిపారన్నారు. మోడీ అవినీతికి వ్యతిరేకమని బిజెపి హైకమాండ్ చెపుతోంది కానీ మోది వద్ద కెసిఆర్ కుటుంబం అవినీతి చిట్టా వున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. బిఆర్ఎస్ బిజెపి ఒక్కటే అని భావించడానికి ఈ ఉదాహరణ చాలదా అని ఆమె ప్రశ్నించారు. తెర ముందు ఒకటి తెరవెనుక ఒకటి మాట్లాడుతున్నారు. బిజెపి కార్య కర్తలు, నాయ కులను బిజెపి అధినాయకత్వం నమ్మించి మోసం చేస్తున్నది. కెసిఆర్ నాటిన విత్తనమే బిజెపిలో బండి సంజయ్‌ని అధ్యక్షపదవి నుంచి మార్చేసిందని విజయశాంతి ఆరో పించారు. ఎన్నికలకు నాలుగు నెల ముందు సంజయ్‌ని మార్చొద్దని చెబితే వినలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిలో ఉన్న నేత అసైన్డ్‌భూములు



శనివారం మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ కన్వీనర్ విజయశాంతి

ఏమయ్యాయి కేసు ఏమైంది ఆలోచించండి అంటూ పరోక్షంగా ఈటల రాజేందర్ అంశాన్ని ప్రస్తావించారు. బిజెపి లీడర్లు స్వయంగా పార్టీని నాశనం చేశారని ఆరోపించారు. మేడిగడ్డ పిల్లరు కూలిపోతుంటే బిజెపి ఏం చేస్తుందని ప్రశ్నించారు. కెసిఆర్ ఇచ్చే డబ్బుల కోసం పనిచేసే వ్యక్తిని తాను కాదని మీలాగా లొంగిపోనంటూ ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. తనకు అద్వాని గురువని ఆయన సంస్కారం నేర్పారని చెప్పారు. విలువైన రాజకీయాలు ఆయన చేసేవారు ఇప్పుడు అలాంటి విలువలు లేరు. నామీద ఫూటైన హెడ్డింగ్‌లు పెట్టించారు. నేను డబ్బుల కోసం పదవులు కోసం లొంగేదానిని కాదు నన్ను తిట్టే హక్కు బిజెపికి బిఆర్ఎస్‌కు లేదు. బిజెపి నన్నుమోసం చేసింది కానీ నేను ఎవరిని మోసం చేయలేదు. కొంత మంది లీడర్లు అసభ్యంగా మాట్లాడుతున్నారు వారు నోరు అదుపులో పెట్టుకోవాలి. నేను కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కారణం బిజెపి పెద్ద తప్పుచేసిందని ఆమె అన్నారు. ఉద్యమ నాయకు రాలుగా పార్లమెంటులో కొట్లాడిన తెలంగాణ నాయకురాలుగా వున్నాను. రాష్ట్రమే ముఖ్యమని 25 సంవత్సరాలు పనిచేశాను. కెసిఆర్‌ను లోపలేసి చర్యలు తీసుకుంటామని బిజెపి నాకు హామి ఇచ్చిందని కానీ ఆ హామి నెరవేర్చలేదు.

# కాంగ్రెస్‌లో తెలంగాణ సామాజిక కాంగ్రెస్ విలీనం

## మల్లికార్జునఖర్గే సమక్షంలో పార్టీలో చేరిన శివశంకర్ కుమారుడు వినయ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** మాజీ కేంద్రమంత్రి పి.శివశంకర్ కుమారుడు వినయ్‌కుమార్ శనివారం తాజ్‌కృష్ణా హోటల్‌లో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. డా.వినయ్ కుమార్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి అదే పార్టీలో మళ్లీ చేరారు. 2021లో తెలంగాణ సామాజిక కాంగ్రెస్ పార్టీని వినయ్ స్థాపిం చాడు. తెలంగాణ సామాజిక కాంగ్రెస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నట్లు డాక్టర్ వినయ్ తెలిపారు. అనంతరం తాజ్‌కృష్ణలో మల్లి కార్జున ఖర్గే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ ఎల్‌బినగర్ అభ్యర్థి మధుయాష్కీ కుసుమ కుమార్ కోదండరెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరో వైపు రేవంత్‌రెడ్డి సమక్షంలో కూడా చేరకలు జరిగాయి తుంగతుర్తి బిజెపి నాయకురాలు పాల్వాయి రజని చేరారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డికి బిగ్‌షాక్ తగిలింది. ఆయన మామ జగన్నాథరెడ్డి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

### కులగణన చేయనున్న కాంగ్రెస్‌కు మద్దతు : వినయ్‌కుమార్

రాహుల్‌గాంధీ కులగణనకు మద్దతు ఇవ్వడంతో తెలంగాణ సమాజిక కాంగ్రెస్‌ను విలీనం చేయాలని నిర్ణయించామని డా.వినయ్‌కుమార్ తెలి పారు. బలహీనవర్గాల సామాజిక అభ్యున్నతి కోసం పార్టీ స్థాపించాను కాని రాహుల్‌గాంధీ అదే దిశలో రాజకీయవిధానాలు ఆచరిస్తుండటంతో నా పార్టీ అవసరంలేదని భావించాను. బీహార్‌లో కులగణచేశారు. రాహుల్ మూలంగా ఎంతో మార్పు బలహీనవర్గాలలో రాబోతుంది. తెలంగాణలో గత పదేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని అన్నారు.

# తెలంగాణకు హరితహారం అద్భుతమైన కార్యక్రమం

- పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు ఫలితాలు బాగున్నాయి
- మహారాష్ట్రలోనూ పచ్చదనం పెంపును అమలు చేస్తాం
- తెలంగాణాకు హరితహారం ఫలితాల అధ్యయనంపై మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపు లక్ష్యంగా మొదలు పెట్టిన తెలంగాణాకు హరితహారం ద్వారా తెలంగాణ రాష్ట్ర అద్భుతమైన ఫలితాలు రాబట్టిందని మహారాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. హరితహారం ఫలితాలను అధ్యయనం చేసేందుకు మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం హైదరాబాద్‌కు వచ్చింది. అరణ్యభవన్‌లో తెలంగాణ అటవీశాఖ ఉన్నతాధికారులతో ఈ బృందం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ మహారాష్ట్ర అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు అందించారు. తొమ్మిది సంవత్సరాలుగా అమలు అవుతున్న హరితహారం ఫలితాలు, విజయాలపై వివరించారు. తెలంగాణలో పచ్చదనం పెంపు కార్యక్రమాలు బాగున్నాయని, రాజకీయ సంకల్పంతో పాటు అధికారుల కృషి కూడా తోడై అద్భుతమైన ఫలితాలు సాధించారని మహారాష్ట్ర అధికారులు ప్రశంసిచారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో పచ్చదనం పెంపు, అటవీ అర్బన్ పార్కులు ఏర్పాటు అన్ని రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్, గ్రామస్థాయిలో నర్సరీ ఏర్పాటుతో పాటు ఖచ్చితమైన ఫలితాలు సాధించేందుకు పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలను మార్చి కింది స్థాయి ప్రజాప్రతినిధులను, అధికారులను జవాబుదారి తనం చేయటం బాగుందని వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఎక్కడ హైవే వెంట ఏపుగా పెరిగిన చెట్లతో పచ్చదనం కనిపిస్తోందో అక్కడ తెలంగాణ సరిహద్దు మొదలైనట్లు అనే మాట తాము ఇన్నామన్నారు.

2015లో మొదలైన హరితహారం ద్వారా గత తొమ్మిది సంవత్సరాలుగా సాధించిన ఫలితాలపై పిసిసిఎఫ్ ఫోటోలు, వీడియోల సహాయంతో వివరించారు. ఇప్పటి వరకు 292 కోట్ల మొక్కలు నాటామన్నారు. 11.44లక్షల ఎకరాల్లో అటవీ పునరుద్ధరణ పూర్తిచేశామని, 12000 కిలోమీటర్ల పైగా రహదారుల వెంట మల్టీ లెవల్ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టామన్నారు. 12003 నర్సరీలతో పాటు 19,742 పల్లె ప్రకృతి వనాలు, 2077 బృహత్ ప్రకృతి వనాలు, 1022 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో దశాబ్ది సంపదను సాధించామని డోబ్రియాల్ వివరించారు. ప్రభుత్వ స్థాయిలో పట్టుదల, అన్ని శాఖల సమన్వయంతో ఈ విజయాలు సాధించామన్నారు రానున్న యేడాదిలో 2024 కూడా 20 కోట్ల మొక్కలు రాష్ట్ర వ్యాప్తంగా నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి స్థాయిలో ప్రజా ప్రతినిధులకు తోడు, చీఫ్ సెక్రటరీ నుంచి గ్రామ స్తాయిలో కార్యదర్శి వరకు హరితహారంలో భాగంగా అయ్యారని పిసిసిఎఫ్ తెలిపారు. అన్ని పట్టణ ప్రాంతాలకు సమీపాల్లో అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన 109 అర్బన్ ఫారెస్టు పార్కులు రానున్న తరాలకు ఆరోగ్యాన్ని అందించే అర్బన్ లంగ్ స్పేస్‌లుగా మారాయన్నారు.

త్వరలో క్షేత్రస్థాయిలో పర్యటించి హరితహారం విజయాలను అధ్యయనం చేసేందుకు ఒక అధికారుల బృందాన్ని పంపుతామని మహారాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణను ఉన్నతాధికారులు కూడా మహారాష్ట్రలో పర్యటించాలన్నారు. సమావేశంలో మహారాష్ట్ర అదనపు పిసిసిఎఫ్ కళ్యాణ్, అదనపు పిసిసిఎఫ్ వివేద్ కందేఖర్‌లతో పాటు తెలంగాణ పిసిసిఎఫ్‌లు ఏలుసింగ్ మేరు, సువర్ణ, ఎంసి పర్గేయిన్, అదనపు పిసిసిఎఫ్ సునీత భగవత్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి అఫిడవిట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్

## కొట్టేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** మంత్రి మల్లారెడ్డి ఎన్నికల అఫిడవిట్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. మల్లారెడ్డి అఫిడవిట్‌లో తప్పులు ఉన్నాయంటూ... సంబం ధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని హైకోర్టులో అంజిరెడ్డి అనే వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. మల్లారెడ్డి నామినేషన్‌ను తిరస్కరించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. అయితే, అఫిడవిట్‌లో అభ్యంతరాలపై ఫిర్యాదుదారుడికి రిటర్నింగ్ అధికారి ఇప్పటికే సమాధానమిచ్చినట్లు ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# మీ ఓటు మాకే వేయాలి

## సినిమాకు, ఎన్నికలకు లింక్ పెట్టిన హీరో నాని!

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** టాలీవుడ్ నేచురల్ స్టార్ హీరో నాని పొలిటికల్ లీడర్‌గా మారిపోయారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వేడి మీద నడుస్తున్న వేళ నాని తన సోషల్ మీడియాలో తాజాగా చేసిన పోస్టు అందరిలోనూ ఆసక్తి కలిగిస్తోంది. అయితే ఈ పోస్టు చూసిన వారు మొదట సినీహీరో నాని ఏదైనా రాజకీయ పార్టీలో చేరుతున్నాడా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తదుపరి ఈ పోస్టు కింద క్యాప్షన్ చూసిన తర్వాత ఊపిరి పీల్చుకుంటున్నారు.ఇంతకీ ఇది ఏమిటంటే తాజాగా నటించిన సినిమా హాయ్‌నాన్నకు సంబంధించిన నాని పెట్టిన పోస్టింగ్ ఇది. మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ హాయ్ నాన్న సినిమా డిసెంబరు 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ చిత్ర బృందం ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉంది. అయితే తాజాగా తెలంగాణలో ఎన్నికల జోష్ కనిపిస్తున్నవేళ నాని తన సినిమా ప్రమోషన్స్‌కు ఎలక్షన్ ప్రచారానికి లింకుపెడుతూ ఇంట్రెస్టింగ్ పోస్టు చేశారు. 'ఇది ఎన్నికల సీజన్. ఇందులో మనం ఎందుకు జాయిన్ కాకూడదు? డిసెంబరు7న మీ ప్రేమను మాకు ఇవ్వాలి. మీ ఓటు మాకే వేయాలి.. ఇట్లు 'మీ హాయ్ నాన్న' పార్టీ ప్రెసి డెంట్ విరాజ్‌' అని పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట వైరల్ అవుతోంది. నాని ఎన్నికల గెటప్‌కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.





# ఉప్పల్‌లో ముక్కోణపు పోటీ

**ఉప్పల్ - ప్రభాతవార్త**

ఉప్పల్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నాలుగో సారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య పోటాపోటీ నెలకొంది. గతంలో మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఉప్పల్‌ను మొదటి సారిగా 2009లో కొత్త నియోజకవర్గంగా ఏర్పడింది. ఉప్పల్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా 2009లో ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ నుంచి బండారి రాజిరెడ్డి గెలిచి మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. అనంతరం 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పోటీ చేసి గెలిచారు. 2018లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి బేతి సుభాష్‌రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆయన ప్రత్యర్థి మహాకూటమి నుంచి పోటీ చేసిన తూళ్ల వీరేందర్‌గౌడ్ ఓడిపోయారు. 2018లో ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 4,21,663 ఉండగా ఇందులో పురుషులు 2,28,635, మహిళలు 1,93,029 ఉన్నారు. ఈసారి ఉప్పల్ నియోజకవర్గంలో అధికారులు ప్రకటించిన జాబితా ప్రకారం మొత్తం 5,10,187 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 265493 పురుషులు, 244657 మంది మహిళలు, 37 మంది ఇతరులు ఉన్నారు. రాజకీయంగా ఎంతో చైతన్యం ఉన్న ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలతోపాటు, ఉత్తారాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం మినీ ఇండియాగా నేతలు అభివర్ణిస్తారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఖరారు కావడంతో ముగ్గురు అభ్యర్థులు ప్రచార రంగంలోకి దిగారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని తప్పించి పార్టీ అధిష్టానం మరో నేత బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయించింది. గతంలో తన అన్న బండారి రాజిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సౌమ్యుడిగా పేరున్న కుటుంబం నుంచి వచ్చిన నేపథ్యం ఉన్న బండారి లక్ష్మారెడ్డి ఇప్పటికే ఒక విడత ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారిగా ఉప్పల్ స్థానికుడైన మాజీ కార్పొరేటర్ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి టిక్కెట్ దక్కించుకున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు, ఇతర అంశాలను తీసుకుని ప్రచారంలోకి దిగారు. బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ టిక్కెట్ దక్కించుకున్నారు. ఉప్పల్‌లో గతంలో తాను చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని, తాను తిరిగి గెలుస్తానని ఎన్వీఎస్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ప్రచార హోరు !**

**ఉప్పల్ నియోజకవర్గంలో ఒక్కోసారి ఒక్క పార్టీకే అవకాశం**

ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు సార్లు ఎన్నికలు నిర్వహించగా మూడు ప్రధాన పార్టీలకు ఒక్కో సారి అవకాశం ఇచ్చారు. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బండారి రాజిరెడ్డి ఎన్నిక కాగా, రెండో సారి బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విజయం సాధించారు.



మూడోసారి టిఆర్ఎస్ నుంచి బేతి సుభాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. మూడు సార్లు ముగ్గురు వేర్వేరు నేతలను ఓటర్లు ఎమ్మెల్యేలుగా గెలిపించారు. అన్ని పార్టీలకు ఒకసారి అవకాశం ఇచ్చిన ఓటర్లు ఈ విడత ఎవరికి పట్టం కడతారు అనే విషయంపై భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

సిఎం కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతో బిఆర్ఎస్, ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్, కేంద్ర పథకాలతో బిజెపి ప్రచారంలో మునిగిపోయాయి. మరోవైపు ఉప్పల్‌నియోజకవర్గంలో ఒకసారి గెలిచినఎమ్మెల్యే తిరిగి మరోసారి గెలువలేదు. పోటీచేసిన ప్రతి సారి కొత్తవారిని గెలిపించడం ఇక్కడ అనవాయితీ అయింది.

**కీలకంగా మారనున్న సెటిలర్ల ఓట్లు**

ఉప్పల్ నియోజకవర్గంలో సెటిలర్ల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటమిలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చర్లపల్లి, కాప్రా, మల్లాపూర్, నాచారం డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సెటిలర్లు అధికంగా ఉన్నారు. పూర్తి గ్రామీణ వాతావరణంలో ఉండే ఉప్పల్‌లో చిలుకానగర్, రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్, నాచారం, ఇసిఐఎల్, ఎఎస్‌రావునగర్ తదితర ప్రాంతాల్లో సెటిలర్లు అధికంగా ఉన్నారు. వీరితో పాటు కొత్తగా ఏర్పాటు అయిన కాలనీలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు అధికంగా ఉన్నారు. స్థానికంగా ఉండే ఓట్లు 40 శాతం ఉండగా, సెటిలర్ల ఓట్లు 60 శాతం ఉంటున్నాయి. వీరిలో తెలంగాణతోపాటు, సీమాంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నారు. అయితే అభ్యర్థులపై సెటిలర్లు ఓట్లు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ధనవంతులు అధికంగా నివసించే హబ్సిగూడ వంటి ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అక్కడి ప్రజలు అసక్తి చూపడం లేదు. గత ఎన్నికల్లో ఓటింగ్‌శాతం తగ్గిపోవడమే దీనికి కారణం. హబ్సిగూడ, ఎఎస్‌రావునగర్, ఇసిఐఎల్, కల్యాణపురి తదితర ప్రాంతాల్లో గత అసెంబ్లీ, కార్పొరేషన్ ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నిరుపేదలు అధికంగా నివసించే చిలుకానగర్, పాత ఉప్పల్, వెంకట్‌రెడ్డినగర్, ఒయు బస్తీలు, కాప్రా, మల్లాపూర్, నాచారంలో పోలింగ్ శాతం 48 శాతం కంటే అధికంగా నమోదు అయ్యింది. గతంలో కొన్ని ప్రాంతాల్లో కేవలం 30 నుంచి 35 శాతం వరకే పోలింగ్ నమోదు కావడం గమన్వారం.


# నాంపల్లిలో మజ్లిస్ ఎదురీత

**ప్రభాతవార్త - అబిడ్స్ ప్రతినిధి**

ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాంపల్లి నియోజకవర్గంలో బరిలో కాంగ్రెస్, మజ్లీస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా రంగంలో ఉన్నారు. నియోజక వర్గంలో చతుర్ముఖ పోటీ నెల కొనడం ఖాయంగాకనిపిస్తుంది. ఈసారి పోటీ ఉత్కంఠ భరితంగా ఉండటంతో బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్‌ఖాన్, మజ్లీస్ అభ్యర్థి మహ్మద్ మాజీద్‌హుస్సేన్ తమ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. తమ ఎన్నికల టిక్కెట్ దక్కకుండా చేయడంతో పాటు 2009వ సంవత్సరంలో ప్రజారాజ్యం, 2014వ సంవత్సరంలో టిడిపినుంచి పోటీచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నుంచి నాంపల్లి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ రంగంలో ఉన్నారు. వ్యక్తిగతంగా గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థి కావడంతో మజ్లీస్ పార్టీ ఈ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. గతంలో ఉన్న జాఫర్ హుస్సేన్‌కు బదులుగా ఈసారి ఫిరోజ్‌ఖాన్‌ను పార్టీ రంగంలో దింపింది. మజ్లీస్ ఈ స్థానం నుంచి బోగస్ ఓట్లతో విజయం సాధిస్తోందని ఫిరోజ్‌ఖాన్ ఆరోపిస్తున్నారు, నాంపల్లి నియోజక వర్గంలో భారీ ఎత్తున బోగస్‌ఓట్లు ఉన్నట్లు ఆయన చెబుతున్నారు. ఈ సారి మజ్లీస్‌ను నాంపల్లి నియోజకవర్గంలో మట్టి కరిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాంపల్లి నియోజకవర్గంలో మజ్లీస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు కొంతమేర ఇబ్బందికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్, మజ్లీస్‌లు అభ్యర్థులు ప్రచారంలో దిగగా, కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్‌ఫిరోజ్‌ఖాన్ అంతర్గత ప్రచారాన్ని చేసుకుంటున్నారు. 2018 సంవత్సరంలో నాటి టిఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఎన్నికల బరిలో ఉండి 17వేలపై చిలుకు ఓట్లు సాధించారు. ఇప్పుడు రెండవ సారి 2023 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా సిహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ బరిలో ఉండి కుల సంఘాలు, మహిళ సంఘాలు, యువజన సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ తన ప్రచారాన్ని ప్రారంభించి విజయం సాధించేందుకుగాను ఆనంద్‌కుమార్‌గౌడ్ పావులను కదుపుతున్నాడు. ఈ నియోజకవర్గం మజ్లీస్ అభ్యర్థి మహమ్మద్ మాజీద్ హుస్సేన్ మజ్లీస్ అధినేత, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసి, మజ్లీస్ కార్పొరేటర్లు, మజ్లీస్ సీనియర్‌నాయకులు, కార్యకర్తలను కలుస్తూ ప్రచారం చేస్తున్నారు. మతపెద్దలతో నియోజకవర్గం నాయకులతో సమీక్షా సమావేశాలు అంతర్గత నిర్వహిస్తూ, వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. బిజెపి అభ్యర్థి రాహుల్‌చంద్ర ఎన్నికల ప్రచారం ఇంకా జోరందుకోలేదు. నాంపల్లి నియోజకవర్గం ఓటర్లు సంఖ్య 3లక్షల 9వేల321నాంపల్లి నియోజకవర్గం ఓటర్ల జాబితాను జిహెచ్ఎంసి అధికారులు విడుదలచేశారు. నాంపల్లి యోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3లక్షల 9వేల321ఓట్లు నమోదైయ్యాయి. అందులో పురుషులు 1 లక్ష 60 వేల272మంది, మహిళా ఓటర్లు 1లక్ష 49వేల40 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 9మందిఉన్నారు. నాంపల్లి నియోజకవర్గం ఓటర్లు మొత్తం 277 పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఏది ఏమైన్నప్పటికి ఈసారి చతుర్ముఖపోటీ నెలకొనడంఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన షాదీ ముబారక్, ఒంటరి మహిళ, రేషన్ బియ్యం పంపిణీ, వృద్ధాప్య ఫించన్ల ప్రభావం ఆ పార్టీ విజయానికి దోహదపడుతుందని పార్టీ వర్గాలు ధీమాతో ఉన్నాయి అయితే ఈసారి. మైనార్టీ ఓటర్లు బిఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతున్నట్లు ప్రచారంజరుగుతోంది. ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఈసారి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఎవరికి వారు తమ పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండటంతో ఇక్కడ పోటీ ఉత్కంఠభరితంగా ఉంది. నాంపల్లి నియోజకవర్గంలో మొత్తం మూడు లక్షల 9 వేల 321 మంది ఓటర్లు ఉండగా అందులో లక్షా 60 వేల 272 మంది పురుషులు లక్షా 49వేల 40 మంది మహిళలు, 9 మంది ఇతరులు ఉన్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు మొత్తం 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.







ప్రచారాన్ని ప్రారంభించి ఓటర్లను కలుస్తున్నారు. అయితే నాంపల్లి నియోజక వర్గం నుంచి మూడు సార్లు పోటి చేసిన మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ మజ్లీస్ పార్టీకి గట్టిపోటి ఇచ్చారు. 2009వ సంవత్సరంలో పిఆర్‌పి నుంచి పోటిచేసి ఏకంగా తన సమీప ప్రత్యర్ది మజ్లీస్ చేతిలో కేవలం 5వేల 500 ఓట్ల తేడా ఓటమి చెందారు. అదే విధంగా 2014 సంవత్సరంలో కూడా అదే మజ్లీస్‌పార్టీ అభ్యర్థి జాఫర్ హుస్సేన్ మీరాజ్ చేతిలో 10వేలకుపైగా ఓట్ల తేడాతో ఓటమి చెందారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నప్పటికి అప్పట్లో మజ్లీస్ పార్టీ ఒత్తిడి మేరకు మహ్మద్ ఫిరోజ్‌ఖాన్‌కు

# మధిరలో రసవత్తరంగా ఎన్నికలు

**మధిర - ప్రభాతవార్త**

| మధిర నియోజకవర్గం | | | | |
|---|---|---|---|---|
| ఏడాది | ఓటర్లు | గెలుపు | ఓటమి | మెజారిటీ |
| 2009 | 1,60,036 | భట్టివిక్రమార్క(కాంగ్రెస్) | లింగాలకమల్‌రాజ్(సిపిఎం) | 1417 |
| 2014 | 1,94,322 | భట్టివిక్రమార్క | లింగాలకమల్‌రాజ్(సిపిఎం) | 12,329 |
| 2018 | 2,03,243 | భట్టివిక్రమార్క | లింగాలకమల్‌రాజ్(బిఆర్ఎస్) | 3,567 |

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న మధిర శాసన సభా స్థానానికి జరగనున్న ఎన్నికల ప్రక్రియ రసవత్తరంగా మారింది. కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకునిగా ఉన్న సిఎల్‌పి నేత మల్లు భట్టివిక్రమార్క నాలుగవసారి తన అభ్యర్థిత్వాన్ని నిలుపుకునేందుకు బరిలో దిగడంతో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారిందని చెప్పవచ్చు. అలాగే ఆయన ప్రత్యర్థిగా ఉన్న లింగాల కమల్‌రాజ్ కూడా నాలుగవ సారి బరిలో నిలిచి ఈ సారైనా గెలుపు అవకాశాలను నిజం చేసు కోవాలన్న తలంపుతో ప్రజల్లోకి వెళ్తుండడం గెలుపు లక్ష్యంను ఎవరు అందుకోగలరోనన్న అంశం ఆసక్తిగా మారింది. మధిర నియోజకవర్గం భౌగోళికంగా ప్రధానంగా ఆంధ్రరాష్ట్ర సరిహద్దుగా ఉంది. ప్రధానంగా వ్యవసాయాధారితం, అంతరాష్ట్ర ప్రాంతాలను కలుపుతూ సాగే దక్షిణమధ్యరైల్వే కారిడార్ నియోజకవర్గ ఉనికికి గుర్తింపుగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఎస్సీకి రిజర్వ్ కాబడిన ఈస్థానానికి 2009లో సుధీర్ఘకాలం తరువాత కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నాటి సిఎం డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో బరిలోకి దిగిన మల్లుభట్టివిక్రమార్క స్వల్ప మెజారిటీ 1417 ఓట్లతో సిపిఎంపార్టీ అభ్యర్థి కమల్‌రాజ్‌పై విజయంసాధించారు. 2009 నుండి 2011వరకు ఛీఫ్‌విప్‌గా, ఆతరువాత 2014వరకు డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆతరువాత రాష్ట్రఏర్పాటు అనంతరం జరిగిన 2014ఎన్నికల్లో 12,329 ఓట్లతో అదే ప్రత్యర్థిపై, 2018లో 3,567 ఓట్లతో సమీప ప్రత్యర్థిగా సిపిఎం నుండి అధికార బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళిన లింగాలకమల్‌రాజ్(బిఆర్ఎస్)పై విజయం సాధించారు. 2018లో గెలిచిన భట్టివిక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ నాయకుని(సిఎల్‌పి)గా పనిచేస్తున్నారు. ఈయన ఆపార్టీ రాష్ట్రస్థాయి ముఖ్యనాయకునిగా, జాతీయస్థాయిలో తనకంటూ ఒగుర్తింపును పొంది ఈ ఎన్నికల్లో ఆపార్టీ నిర్ణయాత్మక అంశాల్లో కీలకపాత్రపోషిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మల్లుభట్టివిక్రమార్క, అధికారపార్టీ బిఆర్ఎస్ అభ్యర్థిగా జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా ఉన్న లింగాలకమల్‌రాజ్ నాలుగోసారి ప్రత్యర్థులుగా పోటీపడుతున్నారు. ఇరువురు కేబినెట్‌స్థాయి బాధ్యతలను నిర్వహించిన నాయకులుగా బరిలో నిలవడంతో పోటీ ప్రధానంగా ఈ ఎన్నికల్లో పోటీ ఇరువురి మధ్యనే కొనసాగనుంది. ఆసక్తిగా రసవత్తరంగా మారింది. ఈ ప్రాంతంలో ప్రాధాన్యత, ప్రాముఖ్యం కలిగిన తెలుగుదేశంపార్టీ ఈ విడత ఎన్నికల్లో పోటీ చేయకపోవడం, వామపక్షపార్టీలుగా ఉన్న సిపిఎం ఒంటరిగా బరిలో దిగడం, సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతునివ్వడంతో అధికార బిఆర్ఎస్,కాంగ్రెస్‌పార్టీల మధ్య ఓటింగ్ సరళి ఎటువైపు ప్రభావం చూపనున్నదన్న విషయమై ఆసక్తి నెలకొంది. అలాగే వామపక్షపార్టీ సిపిఎం అభ్యర్థిగా పాలడుగుభాస్కర్, భారతీయజనతాపార్టీ అభ్యర్థిగా పెరుమాళ్ళపల్లివిజయరాజు పోటీలో ఉన్నారు. నియోజకవర్గంలో 2,22,335మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 107111, మహిళలు 114206, ఇతరులు 18 నమోదయ్యారు. కాగా ఎన్నికల బరిలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, బిజెపి పార్టీలతో పాటు ఎన్నికల సంఘం పరిధిలో నమోదు చేసుకున్న పలు పార్టీలకు చెందిన వారు నలుగురు, 7గురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

**నాలుగోసారి ప్రత్యర్థులుగా 'భట్టి' 'లింగాల'**
**బరిలో సిపిఎం, బిజెపి పార్టీలు**




# వినూత్న తీర్పునిచ్చే పరకాల ఓటర్లు

**పరకాల-ప్రభాతవార్త**


పరకాల సిగ్మెంట్‌లో వినూత్న తీర్పునివ్వడం ఇక్కడి ఓటర్ల తీరు. పరకాలలో బిఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేశారు. కొందరు రైతులు ప్రభుత్వ విదానాలకు నిరసిస్తూ నామినేషన్ వేయడం గమనార్హం. కొందరు ఆయా పార్టీల తీరుపై ఆగ్రహంతో నామినేషన్ వేయడం కూడా జరిగింది. అయితే పరకాల సిగ్మెంట్‌లో ప్రధానంగా త్రిముఖ పోటీయే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా మూడు పార్టీలు ప్రకటించిన హామీలు సైతం ఆకర్షణీయంగా చోటు చేసుకుంటున్నాయి. అయినా ఆకర్షణ ఎంతో వికర్షణ కూడా అదే స్థాయిలో ఉండడం ప్రధాన అంశం. అదే ప్రధాన పార్టీల అభ్యర్థులను అయోమయానికి గురి చేస్తున్నట్లు ఆయా పార్టీల నాయకులు సైతం సందిగ్ధ పరిస్థితుల్లో ఉన్నారనేది స్పష్టమవుతున్నది. ఇదిలా ఉండగా పరకాల నియోజకవర్గంలో మొత్తం 2,17,205 ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 1,10,601 మంది, పురుషులు 1,06,541 మంది ఓటర్లు ఉన్నారు. వారితో పాటు ఇతరులు 153 మంది ఉన్నారు. మూడు ప్రధాన పార్టీలు ప్రకటించిన హామీలు ఇక్కడ చర్చనీయాంశంగా మారాయి. ఆ అంశాలు ఓటర్లలో ఉడుకుతున్నాయి. ఏ వంటకం రుచిగా ఉంటుందో తేల్చుకోలేని విపత్కర పరిస్థితుల్లో పర కాల సిగ్మెంట్ ఓటర్లు ఉన్నారు. ఏ పార్టీ ప్రచారానికైనా పిలిచినవారిని నిరుత్సాహ పరచకుండా జనం పాల్గొనడం విశేషం. ఏ పార్టీ వారు ఏం చెబుతున్నారో విందాం అనే అభిప్రాయంతో పాల్గొంటున్నట్టు వారి మనోగతం స్పష్టమవుతుంది. అవి మేడిపండు లాంటి హామీలనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు పంటల పండుగ కొనసాగుతున్న క్రమంలో ఎన్నికల పండుగ రావడం ప్రజలు బిజీబిజీగా ఉంటున్నారు. ఈ ఎన్నికల్లో రాజయోగం ఎవరికి ఇస్తారో ఏఏ పార్టీలకు సన్యాసమిస్తారో అనే సందిగ్ధ పరిస్థితులు పరకాల సిగ్మెంట్‌లో నెలకొన్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

**శాయంపేట అదృశ్యమై పరకాలగా అవతారం..**

నియోజవర్గాల పునర్విభజనలో శాయంపేట నియోజకవర్గం రద్దు అయి పరకాల నియోజకవర్గం ఏర్పడింది. 2009 శాయంపేట సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖ పరకాల నియోజక వర్గం నుండి మూడో సారి విజయం సాదించారు. డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినేట్‌లో మంత్రి అయ్యారు. కొంత కాలం రోశయ్య కాలంలో కొనసాగి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా ఓటు వేసి అనర్హత వేటుకు గురయ్యారు. ఆ తర్వాత 2012 ఉప ఎన్నికల్లో ఓడిపోయారు. 2014 సాధారణ ఎన్నికల్లో టీడీపి నుండి చల్లా ధర్మారెడ్డి గెలుపొందారు. అనంతరం ధర్మారెడ్డి కూడా టీడీపికి గుడ్‌బై చెప్పి టీఆర్ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా తిరిగి గెలుపొందారు. పరకాల నియోజక వర్గం 1952 నుండి 1972 వరకు జనరల్ గానూ, ఆ తర్వాత 2004 వరకు రిజర్వుడుగానూ, ఇపుడు మళ్లీ జనరల్‌గా మారింది. మొత్తం 15 సార్లు ఎన్నికలు జరిగితే పిడిఎఫ్ ఒకసారి, కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ)లు కలిసి ఆరు సార్లు, భారతీయ జనసంఘం, భారతీయ జనతా పార్టీలు కలిసి మూడు సార్లు, టిడిపి రెండు సార్లు, సీపిఐ ఒకసారి, టీఆర్ఎస్ రెండు సార్లు గెలుపొందాయి. శాయంపేట ఉన్నపుడు చందుపట్ల జంగారెడ్డి ఒకసారి అనంతరం హనుమకొండ లోక్‌సభ స్థానంలో మాజీ ప్రధాని పి.వీ నర్సింగరావును ఓడించి జంగారెడ్డి చరిత్ర సృష్టించారు. 1962లో శాయంపేట జనరల్ స్థానంగా ఉన్నపుడు ఆర్.సీతారామయ్య ఒకసారి, 1967, 1972 హసన్‌పర్తిలో రెండు సార్లు గెలిచారు. బొచ్చు సమ్మయ్య శాయంపేట నుండి రెండు సార్లు కాంగ్రెస్ నుండి గెలుపొందారు. బీజేపి అభ్యర్థి అయిన జయపాల్‌రెడ్డి శాయంపేట నుండి రెండు సార్లు, బొజ్జపల్లి రాజయ్య ఒక్కసారి స్టేషన్ ఘన్‌పూర్‌లో మరోసారి గెలిచారు. 2004లో టీఆర్ఎస్ పక్షాన గెలిచిన శారారాణి ఆ తర్వాత అసమ్మతిలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విప్‌కు విరుద్ధంగా కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు ఇచ్చినందుకు అనర్హతకు గురయిన వారిలో ఆమె ఒకరు. ఇక్కడి నుంచి గెలిచిన సమ్మయ్య గతంలో భవనం,రోడ్ల మంత్రి వర్గాల్లో మంత్రిగా పని చేశారు. పి ధర్మారెడ్డి అప్పట్లో జలగం కేబినేట్‌లో ఉన్నారు.

**బరిలో 28 మంది ఉన్నా త్రిముఖ పోటీయే**





# యువత ఓటు ఎవరికో ?

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

**పది లక్షల మంది కొత్త యువ ఓటర్లు**

ఈ సారి ఎన్నికల్లో సుమారు పది లక్షల మంది యువత కొత్తగా ఓటు హక్కు పొందారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 9 లక్షల 99 మంది నూతన యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లలో వీరి వాటా సుమారు 3.06 గా ఉంది. 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో నిబంధనల ప్రకారం వీరికి ఓటు హక్కు లభించింది. ఒక్కొక్క నియోజక వర్గంలో సుమారు 5 నుంచి 15 వేల మంది వరకు కొత్త ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా 5 వేలు, అత్యధికంగా 12 వేల మంది వరకు ఒక్కొక్క నియోజకవర్గంలో ఉన్నారు. 2018లో తొలి ఓటు హక్కు పొందిన వారు ఏడు లక్షల మంది మాత్రమే ఉన్నారు. అయితే ఈ సారి ఏకంగా పది లక్షల మంది కొత్త యువ ఓటర్లు. వీరిలో అత్యధికులు విద్యార్థులే ఉన్నారు. యువ ఓటర్ల తీర్పు ఎలా ఉంటుం దన్న అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. గతంతో పోలిస్తే ఈ సారి యువత రాష్ట్ర పరిస్థితులు, పార్టీల పనితీరు, అధికార పక్షం అమలుచేస్తున్న విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉంటున్నారు. ముఖ్యంగా కళాశాలల్లో వీరు ఎక్కువ కాలం గడపడంతో తోటి విద్యార్థులతో రాజకీయాలకు సంబంధించిన చర్చలలో పాల్గొంటూ ఉంటారు. అదే విధంగా ఈ వయస్సులో దాదాపు 98 శాతం మంది సెల్‌ఫోన్‌లు కలిగి ఉంటున్నారు. అరచేతిలో సమాచారం అందుబాటులో ఉండటంతో సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం జరిగినా అవి నిజమా కాదా అని పరిశీలించుకునే అవకాశం ఉంటోంది. అదేవిధంగా విద్యారంగంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ ఏవిధంగా వ్యవహారించింది అన్న అంశంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తారు. అదేవిధంగా తమ స్వగ్రామాలు, ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా అవగాహన కలిగి ఉంటారు గతంలో తమ ప్రాంతాలు ఎలా ఉండేవి. ప్రస్తుతం ఎలా ఉన్నాయన్న అంశాన్ని కూడా పరిశీలనలో తీసుకుంటారు. విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కారానికి, విద్యాభివృద్ధికి కృషి చేసే పార్టీలకు యువత ఎక్కువ శాతం మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రస్తుత యువత దృష్టి సారిస్తోంది. సెల్‌ఫోన్, సోషల్ మీడియా, ఇళ్లలో టివిలు, దినపత్రికలు వంటి వాటి ద్వారా యువత తగిన పరిజ్ఞానాన్ని పొందుతోంది. రెండు దశాబ్దాలక్రితం సమాచార వ్యవస్థ ఇంతగా అందుబాటులో ఉండేది కాదు. ఒక వయస్సు వచ్చిన తరువాత ఉద్యోగపరంగానో, వృత్తి, వ్యాపారాలపరంగానో కొన్ని ఒత్తిడిలు ఉంటాయి. ఇవి పోలింగ్‌లో ఓటింగ్‌పై కొంతైనా ప్రభావం చూపిస్తాయి. అయితే యువత అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. చదువుకునే వయస్సులో వారు స్వేచ్ఛా జీవులుగా ఉంటారు. తమకు తోచింది నిర్భయంగా చేయగల సత్తా ఉంటుంది. ప్రస్తుతం ఎన్నికల సమయంలో వారు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం కలుగుతుంది. దీనితో రాజకీయ పార్టీలు వీరి ఓటింగ్‌పై దృష్టి సారించి తమ విజయావకాశాలను బేరీజు వేసుకుంటున్నారు.



వార్త, హైదరాబాద్, ఆదివారం 19 నవంబరు 2023

# ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ ఎవరికో?

## ఇప్పటి వరకూ 8 మందికి దక్కిన అవార్డు




**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టోర్నీలో ఉత్తమ ఆటగాడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డుతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సత్కరిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ 2023 వరల్డ్ కప్ టోర్నీలో హీరో ఎవరనేది ఆసక్తికరంగా తయారయింది. ఈ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఏ ఆటగాడికి దక్కుతుందో అనేదానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే 711 పరుగులు బాదిటాప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పరుగులు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ 550 పరుగులు చేసి నిలకడగా జట్టుకు అదిరే ఆరంభాలు అందిస్తున్నాడు. వీరితో పాటు, పేస్ బౌలర్ షమీ ఇప్పటికే 23 వికెట్ల తీసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా స్పిన్నర్ 22 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అంతేకాకుండా భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా నిలకడగా రాణిస్తూ 18 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తొలిసారిగా 1975లో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. అయితే తొలి నాలుగు ఎడిషన్లకు భిన్నంగా 1992 ప్రపంచ కప్ స్టార్ట్ అయింది. ఈ ఎడిషన్ నుంచే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన ప్లేయర్‌ను క్రికెట్ కౌన్సిల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో సత్కరిస్తోంది. అప్పటి నుండి వరుసగా 8 ఎడిషన్లలో ఈ అవార్డును ఆయా ఆటగాళ్లకు ప్రదానం చేసింది. అయితే ఎనిమిదిలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల ప్లేయర్లు రెండేసి సార్లు ఈ అవార్డులు పొందగా, శ్రీలంక, దక్షిణాఫ్రికా ఆగటాళ్లు ఒక్కోసారి చొప్పన ఈ అవార్డును దక్కించుకున్నారు. 1992లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ ప్రపంచ కప్ హిస్టరీలో తొలి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఆ టోర్నీలో మార్టిన్ 9 మ్యాచ్‌ల్లో 456 పరుగులు చేశాడు. కానీ ఈ ఎడిషన్‌లో కివీస్ సెమీస్‌లోనే నిష్క్రమించింది. అలాగే 1992 మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఈ ఎడిషన్‌లో అతడు 221 పరుగుతో సహా 7 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో శ్రీలంక విజేతగా కూడా నిలిచింది. ఇక 1999లో జరిగిని వర్డ్ కప్ టోర్నీలో దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ లాన్స్ క్లూస్‌నర్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. బ్యాట్‌తో 281 పరుగులు చేఇన క్లూస్‌నర్ 17 వికెట్లు నేలకూల్చి ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. కాగా 2003 సంవత్సరంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ వరల్డ్ కప్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్న తొలి భారత్ జట్టు ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ ఏకంగా ఈ టోర్నీలో 673 పరుగులు బాది రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డును దాదాపు 20 ఏళ్ల తర్వాత ప్రస్తుత 2023 ప్రపంచ కప్ టోర్నీలో విరాట్ కోహ్లీ బద్దలుగొట్టాడు. 2007లో ఆస్ట్రేలియా బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఇతను టోర్నీలో 26 వికెట్లు పడగొట్టి ఈ అవార్డును అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. అప్పటి వరకూ ఈ అవార్డును బ్యాటర్ లేదా ఆల్ రౌండర్‌లు దక్కించుకున్నారు. అలాగే 2011లో భారత్ రెండో సారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకున్న వేళ భారత్ జట్టు ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. 2011లో భారత్ విశ్వ విజేతగా నిలవడంలో యువరాజ్ పాత్ర కీలకమైంది. ఈ టోర్నీలో యువరజ్ 362 పరుగులు, 15 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. 2015లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆ ఎడిషన్‌లో 22 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అయితే వరల్డ్ కప్ హిస్టరీలో ఈ అవార్డును అందుకున్న రెండో బౌలర్ స్టార్క్ అయితే రెండు సార్లు కూడా ఈ అవార్డు ఆసీస్ బౌలర్లకే దక్కింది. అలాగే 2019లో జరిగిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్స్‌ను ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు వరించింది. ఈ టోర్నీలో కేన్ 578 పరుగులు చేశాడు.

# వరల్డ్ కప్ హై ఓల్టేజ్ మ్యాచ్ అంపైర్లు ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి సమ్మిట్ క్లాస్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్ బరో (ఇంగ్లండ్)లను ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్‌కు ఇద్దరు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఇల్లింగ్ వర్త్ ఒకరు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ ఫైనల్‌లో కెటిల్ బరో అంపైర్గా వ్యవహరించారు. ఫైనల్‌కు జోయెల్ విల్సన్ (వెస్టిండీస్), క్రిస్టోఫర్ గఫానీ (న్యూజిలాండ్) థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా ఉంటారు. విల్సన్, గఫానీలు భారత్ వర్సెస్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా సెమీ ఫైనల్స్‌కు థర్డ్ అంపైర్లుగా ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

## లేజర్ లైట్ షో, బాలీవుడ్ సింగర్స్ పెర్ఫార్మెన్స్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్య భారత్ ఫైనల్‌ను అట్టహాసంగా, ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించాలని నిర్ణయించింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం, ముగింపు వేడుకలను గ్రాండ్‌గా చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం ఈ టైటిల్ మ్యాచ్‌లో జరగనుంది. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వీటికి సంబంధించిన వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడెప్పుడుఏయేకార్యక్రమాలు ఉంటాయో అనేది షెడ్యూల్‌ను విడుదల చేసింది. మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. వరల్డ్‌కప్‌తుది మ్యాచ్ ప్రారంభమయ్యే 2 గంటలకు ముందు మధ్యాహ్నం 1.35 గంటల నుండి 1.50 గంటల మధ్య వాయుసే విన్యా సాలు జరగనున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏవియేషన్ బృందం ఆధ్వర్యంలో ఈ వాయుసేన విన్యాసాలు నిర్వహిస్తుంది. అలాగే తొలుత డ్రింక్స్ బ్రేక్ ఏర్పాటు చేసింది. గుజరాత్‌కు చెందిన ప్లేబ్యాక్ సింగర్ ఆదిత్య గాధ్వీ పెర్ఫార్మెన్స్ ఉండనుంది. పలు గుజరాతీ సినిమాల్లో పనిచేసిన విశేష అనుభం ఆదిత్య గాధ్వీకి ఉంది. పలు భాషల్లో సైతం అవలీలగా పాటు పాడిన నైపుణ్యం ఉంది. అలాగే ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తొలి ఇన్నింగ్స్ తర్వాత బ్రేక్ సమయంలో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాపులర్ సింగర్స్ ప్రతీమ్ చక్రబోర్తి, జొనితా గాంధీ, నకాశ్ అజీజ్, అమిత్ మిశ్రా, అక్సా సింగ్, తుషార్ జోషి ప్రదర్శన ఏర్పాటు ఉంటుంది. ఇక సెకండ్ డ్రింక్స్ బ్రేక్ టైమ్‌కు సంబంధించి రెండో ఇన్నింగ్స్ విరామ సమయంలో లేజర్ లైట్ షో ఉండనుందని భారత్ క్రికెట్ బోర్డు పేర్కొంది. మరోపక్క ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ ఇప్పటికే భారీసంఖ్యలో అహ్మదాబాద్ చేరుకుంటున్నారు. ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, విఐపీలు వస్తుండటంతో అందుకు తగినట్లుగా రవాణా సౌకర్యాలకు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

# బిగ్ స్క్రీన్లపై టైటిల్ పోరు

## వరల్డ్ కప్‌తో ఓటర్లకు గాలం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతలు ఓటర్లను ఆకర్షించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌తో ఓటర్లకు గాలం వేసేందుకు వివిధ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా యువను ఊపేస్తున్న వరల్డ్ కప్ ఫీవర్‌నుసొమ్ము చేసకునేందుకు అన్నిపార్టీల నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇండియా ఫైనల్స్‌కు చేరడం, దీనికి ప్రత్యర్థి గట్టి పోటీ ఇచ్చే ఆస్ట్రేలియా కావడంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

2003లో భారత్‌ను ఓడంచిన ఆస్ట్రేలియాతో లెక్క సరిచేయడానికి బారత్‌కు 20 ఏళ్ల తర్వా త వచ్చిన అవకాశం కావడంతో ఈమ్యాచ్ ఉత్కంఠ కలిగిస్తోం ది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, తమ తమ నియోజకవర్గాల పరిధిలో క్రికెట్ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించే పనిలో పార్టీల నేతలు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఎల్‌ఈడీ తెరలను ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమయ్యే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే పనిలో పడ్డారు. ఇలా బిగ్ స్క్రీన్లను ఏర్పాటు చేసి మ్యాచ్‌ను లైవ్ ఇవ్వడం ద్వారా ముఖ్యంగా యువ ఓటర్లకు గాలం వేయవచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోపక్క మ్యాచ్ మధ్యలో ఓవర్ పూర్తయినప్పుడు సెకన్ల వ్యవధిలో పలు ప్రకటనలు వస్తుంటాయి. ఆ సమయంలో తమ పార్టీ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించే ప్రకటనలను ప్రసారం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేష్‌లో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. దాదాపు 2 లక్షల మందికి పైగా ఈ మ్యాచ్ చూసేలా పెద్ద పెద్ద స్క్రీన్లను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చును అసోసియేషన్ భరిస్తోంది. దేశంలోనే తొలిసారిగా వరల్డ్ కప్-2003 సెమీ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించే విధంగా విజయవాడ, విశాఖపట్నం, కడపలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో క్రికెట్ ప్రియులు వీక్షించే విధంగా అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

# సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సోహైల్ తన్వీర్

## పాక్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక నియామకాలు


**హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త:** ప్రపంచ కప్-2023 లో పేలవంగా ప్రదర్శించి ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్ క్రికెట్‌కు సంబంధించి కింది నుండి పై స్థాయి వరకూ ప్రక్షాళన చేస్తోంది. వరల్డ్ కప్‌లో ఆడిన తీరుకు బాధ్యత వహిస్తూ జట్టు కెప్టెన్‌తో సహా, సెలక్షన్ బోర్డ్‌లో పలు కీలక వ్యక్తులు తమ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. మరోపక్క పాకిస్థాన్ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నుండి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాపర్యటనకు ముందే పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు పలునియమకాలు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం టీ-20, టెస్ట్‌లకు కొత్త కెప్టెన్‌లను ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా మేనేజ్‌మెంట్‌లోని కీలక పదవుల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్ జూనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ క్రికెటర్ సోహైల్ తన్వీర్‌ను నియమించింది. ఈ సెలక్షన్ కమిటీ పాకిస్థాన్ అండర్ 19 జట్టు సభ్యులను ఎంపిక చేస్తుంది. కింది స్థాయి నుండే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేయనుంది. అలాగే చీఫ్ సెలెక్టర్‌కు సంబ్ధంధించి పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజామామ్ ఉల్ హక్ వరల్డ్ కప్ సెమీస్‌లో ఓటమి తర్వాత తాజాగా చీఫ్ సెల్కర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ బౌలర్ వహాబ్ రియాజ్‌కు చీఫ్ సెలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. కాగా 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రియాజ్ 27 టెస్ట్‌లు, 91 వన్డేలు, 36 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 237 వికెట్లు తీశాడు. అలాగే డైరక్టర్ అండ్ హెడ్ కోచ్‌కు సంబంధించి పాకిస్థాన్ పురుషుల జట్టు డైరక్టర్, జట్టు హెచ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. హాఫీజ్ ఇది వరకూ బీసీబీ టెక్నికల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. ఇక పాకిస్థాన్ తరఫున హాఫీజ్ 55 టెస్ట్‌లు, 218 వన్డేలు, 119 టీ-20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్లలలో కలిపి 12,780 పరుగులు చేసి 253 వికెట్లు పడగొట్టాడు. వీటితో పాటు టీ-20 కెప్టెన్‌గా పేస్ బౌలర్ షహీన్ షా ఆఫ్రిదీని, టెస్ట్ కెప్టెన్‌గా బ్యాటర్ షాన్ మసూద్‌ను నియమించింది.

# హిందూజా చేతికి రిలయన్స్ కేపిటల్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఒకప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన విషయం విదితమే. అయితే వాక్యపారాలు కుప్ప కూలడం తో ఆయన కంపెనీలు దివాలా తీశాయి. బిలియనీర్ కూడా పేదవాడిగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంకు ఆమోదించింది. రిజర్వ్ బ్యాంకరు తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్‌ఎల్) రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు మార్గం సుగమ మైంది. మరోవైపు రిలయన్స్ కేపిటల్ స్టాక్ బిఎస్ఇ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన విషయం విదితమే. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ స్టాక్ మార్కెట్‌కు అడ్మినిస్ట్రేటర్ నవంబరు 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసే అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్ కావడంతో పరిపాలనా సమస్యల దృష్ట్యా రిలయన్స్ కేపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నవంబరు 29, 2021న రద్దుచేసిన విషయం విదితమే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ (సిఐఆర్‌పి)కి సంబంధించి రిజర్వ్ బ్యాంకు నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది. ఫిబ్రవరి 2022లో రిలయన్స్ కేపిటల్ విక్రయానికి ఆర్‌బిఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది.

# సిఇఒను తొలగించిన ఓపెన్‌ఎఐ

**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాట్‌జిపిటి పెను సంచనలంగా మారిన విషయం విదితమే. ఇది ప్రపంచ దిగ్గజాలైన గూగుల్-మైక్రోసాఫ్ట్ మధ్య పెద్ద పోటీకి తెరదీసింది. తాజాగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలు వ్యాపార రంగంలోనే పెద్ద షాకింగ్ వార్తగా నిలిచింది. వాస్తవానికి ఓపెన్ ఎఐ సంస్థ చాట్‌జిపిటిని నిర్మించింది. ఈ కంపెనీకి సామ్ ఆల్ట్‌మన్ సిఇఒగా ఉండేవారు. అయితే అతని పనితీరుతో తృప్తిచెందని కంపెనీ బోర్డు శామ్‌ను బోర్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిరా మురాతీ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రకటనతో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్మెన్ కంపెనీని వీడుతున్నట్లు కొన్ని గంటల్లో ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫుల్‌టైమ్ సిఇఒ కోసం కంపెనీ అధికారిక శోధనను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. యాప్‌ను విడుదల చేయాలనే ఆల్ట్‌మాన్ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం అతను ఊహించని విధంగా ఫలించింది. నిష్క్రమణపై స్పందిస్తూ, ఓపెన్ ఏఐలో తాను గడపిన సమయాన్ని ప్రేమిస్తున్నట్లు మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టపడ్డారని పేర్కొన్నారు. అయితే రానున్న కాలంలో ఆయన ప్రత్యర్థి కంపెనీల్లో చేరతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే క్రమంలో నిష్క్రమించిన సహవ్యవస్థాపకుడు గ్రిగ్ కంపెనీ ప్రారంభం గురించి గుర్తుచేసుకున్నారు. 8యేళ్ల కిందట తన అపార్ట్‌మెంట్‌లో కంపెనీని ప్రారంభించినప్పటి నుంచి కలిసి నిర్మించడంపై తాను చాలా గర్వపడుతున్నానని చెప్పారు. బృందంగా కష్టమైన మరియు గొప్ప సమయాలను ఎదుర్కొన్నామని గుర్తుచేసుకున్నారు.




# నయా వ్యాపారంలోకి ముఖేష్ అంబానీ

**ముంబై, నవంబరు 18:** రిలయన్స్ జియో ఒక క్లౌడ్ ఆధారిత ల్యాప్‌టాప్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. దీనిని 'డంబ్ టెర్మినల్' అని పిలుస్తారు. దీని ధర సుమారు రూ.15వేలు ఉండనుంది. సాధారణంగా ఒక పర్సనల్ కంప్యూటర్ కొనడానికి ప్రస్తుతం రూ.50వేలు ఖర్చవుతుంది. అందుకే హార్డ్‌వేర్ అమ్మ కాలతో పాటుగా దేశంలో వినియోగదారులకు నెలవారీ క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్లను సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన అందించాలని జియో యోచిస్తోంది. క్లౌడ్ ల్యాప్‌టాప్ మెమరీని, ప్రాసెసింగ్‌ను జియో క్లౌడ్‌కి మారుస్తుంది. దీని కారనంగా వినియోగదారులు వేగవంతమైన సేవలను పొందేందుకు వీలు కల్పించబడుతుంది. కొత్త కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ కొనుగోలు చేయకూడదనుకునే వారు కంప్యూటింగ్ ఫీచర్‌లను యాక్సెస్ చేయడానికి క్లౌడ్ పిసి సాఫ్ట్‌వేర్‌ను ఏదైనా డెస్క్‌టాప్ లేదా స్మార్ట్‌టివిలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. కేవలం జియో ఓఎస్ మాత్రమే కాకుండా విండోస్ కూడా సపోర్ట్ చేస్తుందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఈ క్లౌడ్ ల్యాప్‌టాప్‌ను దేశీయ మార్కెట్లలో తీసుకొచ్చేందుకు జియో ఇప్పటికే ప్రముఖ పిసి తయారీ సంస్థలైన హెచ్‌పి, ఏసర్, లెనోవోలతో కలిసి పనిచేస్తోందని తెలిసింది. అలాగే హెచ్‌పి క్రోమోడబుక్స్‌తో ఇప్పటికే ట్రయల్స్ నిర్వహించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న హైబ్రిడ్ వర్క్ ట్రెండ్, రిమోట్ వర్క్ కోసం డేటా సురక్షితంగా నిర్వహించుకునేందుకు జియో తీసుకొస్తున్న కొత్త సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుందని కంపెనీ చెబుతోంది. డిజిటల్ సేవల రంగంలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి జియో విస్తృత లక్ష్యంతో భాగంగా తాజా వ్యూహాన్ని తీసుకొస్తోందని నిపుణులు చెబుతున్నారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.